ANDHRA BHOOMI SECUNDERABAD Phone No. 74003.

ఉదయం ★★ Regd. A-309.

THE POPULAR TELUGU DAILY PUBLISHED FROM THE CAPITAL

ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరా శాస్త్రి

అంధ్రభూమి ప్రకటనరేట్లు

క్యాజుయల్ 99 అం॥ వరకు		
కంట్రాక్టు	కాలం అం॥ 18	4–00
100 అం॥ 12 నెలలు	,,	8–00
కంపెనీలు పెండరుకోర్టు నోటీసులు	,,	6–00
కంపేనీ అధ్యక్షోపన్యాసాలు	,,	4–00

ప్రతిఒక్కరు కోరునది... గవర్నర్ బీడీ బీడీలు ముఖ్యమైన రైల్వే స్టేషన్ కోట్లలోను దొరుకును Manufacturers GOVERNOR BEEDI FACTORY. MADRAS-12 DISTRIBUTORS- S.K.బాక్షా. 234, సుభాషరోడు, సికందరాబాద్ (A.P.)

సంపుటి : 3 సంచిక 98 ★ సికిందరాబాద్ 9-1-1963 బుధవారం ★ 6 పేజీలు 7 నయా పైసలు

నింగినంటే పర్వత శిఖరాలపై నివాసానికి, ఎముకలుకొరికే చలికి అలవాటుపడటంతో లడఖ్ లోని భారత సైనికులు నేడా దుర్గమసీమలలో అపార ధైర్యస్థైర్యాలతో మెలగగలుగుతున్నారు. క్రీడా కలాపాలను ఉల్లాసోత్సాహాలతో తిలకిస్తున్న సైనికులను ఈ చిత్రంలో చూడవచ్చు

అమెరికా సహాయంలో రక్షణ సామగ్రుల ఉత్పత్తికి ప్రాధాన్యం

ప్రధాని ప్రభృతులతో డేవిడ్ బెల్ చర్చలు

న్యూఢిల్లీ, జనవరి 8 (యు ఎస్ ఐ)

రక్షణ సామగ్రుల ఉత్పత్తి ఇతోధిక ప్రాధాన్యం ఉండేరీతిలో నవరూపాన్ని ధరిస్తున్న భారత ఆర్థికాభివృద్ధి కార్యక్రమానికి తగి ఉండే పద్ధతిలో ఇక మీదట అమెరికా ఇండియాకు సైనిక ఆర్థిక సహాయాన్ని అభివృద్ధి చేస్తుంది.

అంతర్జాతీయాభివృద్ధి సాధక అమెరికన్ సంస్థ డైరెక్టర్ డేవిడ్ బెల్ నేడిక్కడ ఈ విషయాన్ని పేర్కొన్నారు

ప్రధాని నెహ్రూ, కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ మొరార్జీదేశాయ్ రక్షణ ఆర్థిక సమన్వయశాఖమంత్రి శ్రీ టి.టి. కృష్ణమాచారి ప్లానింగ్ కమిషన్ సభ్యులుతో బెల్ చర్చలు జరిపారు.

స్వయం సమృద్ధిసాధనా స్థాయిని త్వరితగతిలో చేరుకొనే అభివృద్ధిని సాధించేనిమిత్తం ప్రస్తుత అంతర్జాతీయ పరిస్థితిలో కూడా తృతీయ పంచవర్ష ప్రణాళిక యాథారీతిలో అమలు జరపాలని భారత ప్రభుత్వం దృఢసంకల్పంతో ఉండడంపట్ల ప్రధాని నెహ్రూ శ్రీదేశాయ్ ప్రభృతులకు తమ హర్షాన్ని వ్యక్తపరిచారు

రక్షణావసరాలను తీర్చేందుకు వీలుగా కొన్ని తక్షణావసర పరిశ్రమలలో పెట్టుబడి పెట్టరాదు కూడదుగా నిర్దిష్ట ప్రయోజనాలకై కేటాయించిన రుణాల నిబంధనలను సడలించే విషయం తమ ప్రభుత్వం సానుభూతితో పరిశీలించగలదని పేర్కొన్నారు

సైనికావసరాలను అంచనాలు వేసుకొని వచ్చే మార్చికి ప్రతి నెలలో భారత ప్రభుత్వ బడ్జెటును రూపొందించి నమిదట. అమెరికా నుంచి లభించే సహాయం పరిమితి స్థూలంగా నిర్ధారితం కాగలదని భావించడం జరుగుతున్నది.

భారత సైనికావసరాలపై అమెరికన్, బ్రిటిష్ సైనిక ప్రతినిధి వర్గాలవారు త్వరలో అంచనాలను రూపొందించ నున్నారు.

ఇండియ కు అమెరికా ఆయుధ సహాయం

సమీక్ష చదానికె త్వరలో ఢిల్లీకి కెన్నెడీ ప్రతినిధుల రాక

న్యూఢిల్లీ, జనవరి 8

అమెరికా సహాయ కార్యక్రమాలను సమీక్షించే నిమిత్తం ప్రెసిడెంట్ కెన్నెడీచే నియుక్తులైన కొందరు సభ్యులు త్వరలోనే ఇండియాకు రానున్నారు. ఈ కమిటీకి జనరల్ లే నాయకత్వం వహిస్తారు.

సోషలిస్టుపార్టీల విలీనీకరణ సమస్య

రాజ్‌నారాయణ్ సింగ్‌తో అశోకమెహతా సమావేశం ఏర్పాటు

న్యూఢిల్లీ, జనవరి 8

ప్రజాస్వామిక సోషలిస్టు విధానాన్ని అనుసరించే పీ.యస్.పీ సోషలిస్టుపార్టీల విలీనీకరణను గురించి చర్చించే నిమిత్తం జనవరి నెల 10 వ తేదీన శ్రీ అశోక్ మెహతా, శ్రీ రాజ్ నారాయణ్ సింగ్ సూచలనుకోసమన్నారు.

నెహ్రూ - సిరిమావో చర్చలకు ఘనా ప్రతినిధి వర్గం రేపే ఢిల్లీకిరాక

న్యూఢిల్లీ, జనవరి 8 పి. టి. ఐ

కొలంబో సమావేశం ప్రతిపాదనలపై సిలోన్ ప్రధాని శ్రీమతి సిరిమావో బండారనాయకే ప్రధాని నెహ్రూతో జరుపనున్న చర్చలలో పాల్గొనేనిమిత్తం ముగ్గురు సభ్యులతో కూడిన ఘనా ప్రతినిధి వర్గం యీనెల 10 వతేదీ ఢిల్లీకి రానున్నది.

ఘనా న్యాయశాఖ మంత్రి హోఫీ అసెంటి ఆఫోరియాట యీప్రతినిధి వర్గ నాయకుడు విదేశవ్యవహారాల డెప్యూటి మంత్రి ఎ. కె. పుల్లంపు, విదేశాంగశాఖ ప్రధాన కార్యదర్శి ఆర్. యం. ఆక్వీ యితర సభ్యులు.

శ్రీనెహ్రూ ఢిల్లీకి తిరిగి రాక

న్యూఢిల్లీ, జనవరి 8. (పి. టి. ఐ.)

ప్రధాని నెహ్రూ లండన్ అలహాబాదులలో పర్యటించిన అనంతరం నేడు న్యూఢిల్లీకి తిరిగివచ్చారు..

రేపే ఢిల్లీకి శ్రీమతి సిరిమావో రాక

శుక్రవారం నుండి నెహ్రూతో చర్చలు ప్రారంభం

న్యూఢిల్లీ, జనవరి 8

సరిహద్దు వివాదపరిష్కారానికి కొలంబో మహాసభ రూపొందించిన ప్రతిపాదనలను ప్రధాని నెహ్రూతో చర్చించే నిమిత్తం సింహళ ప్రధాని శ్రీమతి సిరిమావో బండారనాయకే గురువారం నాటి రాత్రి ఢిల్లీకి రానున్నారు ఆమె ఢిల్లీ చేరుకున్న మరునటి రోజునే ప్రధానితో చర్చలు ప్రారంభం చేస్తారు. ఐక్యఅరబ్ రిపబ్లిక్ అధ్యక్షుడు మండలి వైస్ చైర్మన్ శ్రీ అలీసాబ్రీ కూడా ఈ చర్చలలో పాల్గొనగలరని విదేశాంగశాఖ ప్రతినిధి ఒకరు తెలిపారు.

కొలంబో ప్రతిపాదనలను గురించి అధికార వర్గాలవారు పెదవి కదపకుండా ఉన్నప్పటికీ ఈ ప్రతిపాదనలలోనికొన్ని "అస్పష్టమైన" అంశాలను సింహళ ప్రధాని శాలతప్రధానికి విశదీకరించిన పిదప, ఈ ప్రతిపాదనల సారాంశం భారతదేశం పైకి ఖరికి సానుకూలమైనదిగానే ఉండవచ్చునని అభిజ్ఞవర్గాలవారు భావిస్తున్నారు.

సెప్టెంబర్ 8 నాటి ప్రతిపాదనలకు సేనల ఉపసంహరణ జరగాలన్న ఇండియా ప్రతిపాదనను అంగీకరించడం జరగవచ్చునని కూడా అభిప్రాయపడుతున్నారు.

పెకింగ్ లో భారతరాయబారి డాక్టర్ పి. కె. బెనర్జీ కూడా ఈ నెల 10 వ తేదీన ఢిల్లీకి చేరుకోగలరు.

సింహళ ప్రధాని శ్రీమతి సిరిమావో బండారనాయకే శ్రీ అలిసాబ్రీల గౌరవార్థం ఈ నెల 12 న ప్రధాని నెహ్రూ ఒక విందు ఏర్పాటుచేశారు కూడా.

సింహళ ప్రధాని భారతదేశంలో అయిదురోజులపాటు ఉంటారు అన్నప్పుడు ఆమె రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ ఉపరాష్ట్రపతి డాక్టర్ జాకీర్ హుసేన్‌ను కలుసుకుంటారు కూడా ఇంతేకాకుండా ఆమె భాక్రానంగల్ రాజఘాట్, తదితర ఐక్యసంస్థలను సందర్శిస్తారు.

మార్చి నెలాఖరుకుకాంగోలోని భారత సేనల తిరిగి రాక

కటాంగాచర్యలదృష్ట్యామనదళాలఉపసంహరణను వాయిదావేయడానికి ఢిల్లీ అంగీకారం

ఐక్యరాజ్యసమితి, జనవరి 8 (పి.టి ఐ)

కాంగోలో ఐక్యరాజ్య సమితి సేనలో పనిచేస్తూన్న సుమారు ఐదువేలమంది భారత సైనికులుతా వచ్చే మార్చి నెలాఖరు నాటికి భారత ప్రభుత్వ "అంగీకారంతో" స్వదేశానికి తిరిగి వెళ్లగలరని ఇక్కడ విశ్వసనీయంగా తెలిసినది.

మొదట్లో సుమారు ఐదవభాగాన్ని మాత్రం జనవరి నెలాఖరు నాటికి స్వదేశానికి పంపించడానికి భారత ప్రభుత్వానికి ఐక్యరాజ్యసమితికి మధ్యన అంగీకారం కుదిరినది కాని. కటాంగాలో సమితి గైకొంటున్న తాజా చర్యల కారణంగా అక్కడి కటాంగాలోని సమితి సైన్యాన్ని కట్టుదిట్టంగా ఉంచవలసిన అవసరం ఏర్పడినందున భారత ప్రభుత్వం తమసేనను ఈ నెలాఖరు నాటికి పంపవలసిన అగత్యత మేమీ లేదని అంగీకరించినదని తెలుస్తున్నది. భారత ప్రభుత్వం తన అభిప్రాయాన్ని గత వారాంతంలో సమితి ప్రధాన కార్యదర్శి ఉథాంట్‌కు తెలియ జేసినది

కటంగాకు సివిల్ అధికారులు

పంపాలని కోరుతూ సమితికి బంచ్ తంతి

కిప్టీ, కాంగో, జనవరి 8 (ఎ.పి.)

కటాంగాలో ఆహార సరఫరాకు, పరిపాలనను పరిశీలించటానికి సివిల్ అధికారుల బృందం ఒకటి అక్కడికి పంపవలసిందిగా తాను సమితికి సత్వరమే తంతి ఇవ్వనున్నట్లు ఐక్యరాజ్య సమితి ఉపకార్యదర్శి డాక్టర్ రాల్ఫ్ బంచ్ నిన్న ఇక్కడ తెలిపారు.

ఉత్తర రొడీషియా సరిహద్దు ప్రాంతంలోని సరిహద్దులను తనతో చేసిన అనంతరం డాక్టర్ బంచ్ పై విషయం వెల్లడించారు,

కాల్వేజ్ ఇతర ప్రధాన కేంద్రాలకు వైపు స్వేచ్ఛగా వెళ్ళటానికి తనకుగల హక్కును తగు అవకాశంవచ్చినప్పుడు వినియోగించటానికి ఐక్యరాజ్యసమితి సంకల్పించిందని ఆయన అన్నారు.

కటాంగా అధ్యక్షుడుగా పోంబే ఇంకా కొనసాగుతూడా అని అడుగగా కాంగో రాజకీయ వ్యవస్థలో సమితి తో క్యం కల్పించుకోదలచుకోలేదని బంచ్ సమాధాన మిచ్చారు.

కనియామా పట్టణం సమితి సేనల కైవశం

లియోపాల్డ్‌విల్, జనవరి 8 (ఎ ఎఫ్ పి)

సమితి దళాలకు చెందిన స్విడిష్ పటాలం కామినాకు వాయువ్యంగా ఉన్న కానియామా పట్టణాన్ని వశపర్చుకొన్నట్లు నిన్న ఇక్కడ ప్రకటించారు.

కానియామాకు వాయువ్యంగా 25 మైళ్ళ దూరంలో ఉన్న లూనిలాష్ నదిపై వంతెన, ప్రాంతీయ రైల్వే లైనుల మరమ్మతుల విషయంపట్ల సమితి దళాలు ఎక్కువ ఆతురత చూపుతున్నందున, ఇదివా స్తవంగా సైనిక చర్యగా భావించడానికి వీలులేదు

మలయేషియాలో చేరడానికి ఇండొనీషియా విముఖత

జకార్తా, జనవరి 8 (పి. పి.)

మలయేషియాలో చేరాలని తమను ఆహ్వానించడం జరిగినా ఇండొనీషియా దానిలో పాల్గొనడానికి నిరాకరించగలదని నిన్న అధ్యక్షుడు సుకర్నో అన్నారని అంతర జాతీయ సంస్థ తెలిపింది:

ఆరుగురు జపానీస్ ప్రతినిధులు అధ్యక్షునితో జరిపిన సమావేశంలో పై విధంగా ప్రకటించడం జరిగిందని ఆవార్తా సంస్థ తెలిపింది.

ఈ ఆగస్టులో మలయా, సింగపూర్ బ్రూనై, సారవాక్ ఉత్తర బోర్నియోలతో గూడుకొన్న ఒక సమాఖ్య ఏర్పాటుకు కార్యక్రమం ఏర్పాటైంది ఈ మలయేషియా పథకాన్ని గూర్చి డాక్టరు సుకర్నో మరేవివరాలూ తెలువలేదు.

ఈపథకాన్ని గూర్చి ప్రభుత్వం ఉల్లాహ మేమీ కనబరచడం లేదు. ఇండొనీషియా వామపక్ష పక్షికలు ఈ పథకాన్ని తీవ్రంగా విమర్శించాయి.

విదేశ విద్యార్థులతో శ్రీ నెహ్రూ సమావేశం

అలహాబాద్ జనవరి 8 (పి.టి ఐ)

అలహాబాద్ విశ్వవిద్యాలయంలో చదువుకొంటున్న విదేశ విద్యార్థుల ఒక బృందం తమదర్శనార్థం ఆనందభవన్‌కు రాగా ప్రధాని నెహ్రూ వారిని కలుసుకొన్నారు

ప్రస్తుత నివత్కర పరిస్థితిని గూర్చి ఈ దేశపు సాంస్కృతిక, చారిత్రిక ఘట్టాలను గూర్చి ఆ విద్యార్థులు శ్రీ నెహ్రూను ప్రశ్నించారు.

తాము ప్రస్తుత క్లిష్ట పరిస్థితిలో భారత దేశానికి ఏ విధంగా తోడ్పడగలుగుతామని ఓ మలయా విద్యార్థి ప్రశ్నించాడు.

ఇది వారు స్వయంగానే నిర్ణయించుకొనాలనీ, ఏమైనా చేయాలనే కాంక్ష వారిలో ఉన్నట్లైతే వారు చేయవచ్చునని శ్రీ నెహ్రూ సమాధాన మిచ్చారు.

మరో ప్రశ్నకు జవాబిస్తూ భారత దేశంలో జీవిత విధానం మారుతున్నది. ఇది సారిశాస్త్రీయ సమాజంగా రూపొందుతున్నది. విద్య వ్యాపిస్తున్నది. దేశంలోని ప్రతి భాగంలోనూ అధికాధికంగా పాఠశాలలను స్థాపించుతున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో విప్లవాత్మకమైన మార్పులవస్తూ ఉన్నాయని శ్రీ నెహ్రూ అన్నారు.

భారతీయులు ఆవేశపరులైన ప్రజలా అనే ప్రశ్నకు ఈ దేశంలోని కొన్ని భాగాల్లో నివసించే ప్రజలు తక్కిన భాగాలలోని వారికంటే ఆవేశ పూరితులు. అదే విధంగా కొన్ని ప్రాంతాలలోని వారు మేధావులు మరికొన్ని ప్రాంతాలలోనివారు శారీరక బల సంపన్నులూ చక్కని సైనికులూనూ మరి కొందరు వాణిజ్య ప్రవృత్తి కలిగిన వారున్నారని శ్రీ నెహ్రూ తెలిపారు.

ఆం ధ్రభూమి, దక్కన్ క్రానికిల్ జాతీయ రక్షణనిధి వసూలైన విరాళాల మొత్తం రు 1,92,996-38

ఎలిజబెత్‌విల్‌కు షోంబే తిరిగి రాక

ఎలిజబెత్‌విల్, జనవరి 8 (ఎ. పి.)

కటాంగా ప్రభుత్వ నాయకుడు షోంబే బెల్జియం దౌత్యాధికారి సమేతుడై నేడిక్కడికి తిరిగి వచ్చారు.

కటాంగా పోలీసుకమిషనర్ నివాసానికి ఆయన తిరిగివచ్చారు కోల్వేజీలోని తన కంచుకోటను డి ఉత్తర రొడీషియా పరిహద్దు లోఎలి వైపుగా ఉన్న కివుషి విమానాశ్రయానికి వెళ్ళి అక్కడ నుంచి కారులో నేరుగాఇక్కడికి షోంబే చేరుకున్నారు.

షోంబే వచ్చిన వెను వెంటనే కటాంగా పోలీసుబలం సాయుధులైన అయింటని పరి వేష్టించారు,

బ్రిటిష్ బెల్జియన్ దౌత్యాధికారులని రిచ్చారామ రాయబారాల ఫలితమే షోంబే పునరాగమనం. షోంబేరానున్న విషయం తమ కేమాత్రం తెలియదని అమెరికా దౌత్యశాఖాలయం విల్బంది ప్రకటించారు.

కటాంగాలో సమితి చర్యకు వ్యతిరేకంగా ఆందోళన సాగించనంతవరకు షోంబేయె యథేచ్ఛగా రాకపోకలు సాగించ వచ్చునని, కాంగోలోయు అందరివలెనే ఆయన ఫదర్శితకు సమితి రక్షణ ఇవ్వగలదని ప్రకటించడం జరిగింది.

షోంబే రాకవిషయం సమితి వర్గాలేమి పట్టించుకోలేదు. ఆయనను వెంటబెట్టుకొని సమితి అధికారు లెవరూ ఇక్కడికి తీసుకురాలేదు.

కటాంగాలో పరిపాలనను పరిశీలించడానికి సమితి సేనలో పనిచేస్తున్న ఆఫ్రికన్ సిబ్బందిని ఆ ప్రాంతానికి పంపడం జరిగినదని ఆయన అన్నారు.

కటాంగా అధ్యక్షుడు షోంబే తమ ఆధీనంలోని ఆయుధాలను సమితి సేనలకు అప్పగించడానికి అంగీకరించినట్లు ఆయన అన్నారు.

కటాంగా సమితి సేనలకు ఎదురుతిరిగి పోరాడుతున్నదని ఆరోపించిన ఆయన ఆ సేనలు ఆ ప్రాంతంలో ఉండడం వల్ల ఆ ప్రాంతం ప్రశాంతతకు భంగం కలుగుతుందని అన్నారు.

ప్రయోజనకరంగా పెకింగ్ చర్చల పరిసమాప్తి

ఢిల్లీ సంప్రదింపులు కూడా సఫలంకాగలవని శ్రీమతి సిరిమావో ఆశాభావం

పెకింగ్, జనవరి 8

ఆశాభావంతో విశ్వాసంతో, తను ఢిల్లీకి పయనమై వెళ్ళనున్నానని, తన దౌత్యయాత్రలో రెండవ ఘట్టం ప్రారంభం కానున్నదని సింహళ ప్రధాని శ్రీమతి సిరిమావో బండారనాయకే నేటి రాత్రి ఇక్కడ అన్నారు,

చైనా పర్యటన పరిసమాప్తం చేసుకొని ఢిల్లీకి పయన మవ్వనున్నహంలోఉన్న సందర్భంలో కాంటన్‌లో ఏర్పాటు చేసిన ఒక విడ్కోలు విందులో ప్రసంగిస్తూ సింహళ ప్రధాని పై విధంగా ఆశాభావాన్ని వ్యక్తంచేశారు.

చైనా నాయకులతో తన చర్చలు ఎంతో స్నేహపూర్వకంగాను, ప్రయోజనకరంగాను జరిగినవని ఆమెఅన్నారు.

చైనా ప్రభుత్వం కొలంబో సమావేశ ప్రతిపాదనల ప్రభావోద్దేశ్యాలను హర్షించి సానుకూలత ప్రదర్శించి కూడా సింహళ ప్రధాని అన్నారు.

బంచ్ లియోపాల్డ్‌విల్ పయనం

న్యూయార్క్, జనవరి 8

కాంగోలోని ఐక్యరాజ్యసమితి ప్రత్యేక ప్రతినిధి డాక్టర్ రాల్ఫ్ బంచ్ కటాంగా కార్యకలాపాలను పరిశీలించిన తర్వాత నేడు లియోపాల్‌విల్‌కు తిరిగి వెళ్లనున్నారు

జాడట్‌విల్‌లోని భారత దళాలను కిప్పూవద్దవున్న సరిహద్దు దళాలను, డాక్టర్ బంచ్ సందర్శించారు. తిరిగి వచ్చే ముందు ఎలిజబెత్‌విల్ ప్రాంతంలోని సమితి యూనిట్లను కూడా ఆయన సందర్శించ నున్నారు.

క్వోలేజ్ పాకానియా వెళ్లటానికి సమితి దళాలు పన్నిడి చేయనున్నాయా అని విలేఖరులు ఆయన్ని ప్రశ్నించగా అవసరాలమున్నప్పుడే సమితి దళాలు క్వోలేజ్‌కు వెళ్తాయని సమాధాన మిచ్చారు.

పాంజిం రేవులో నౌక నేలబట్టిన సంఘటన

పాంజిం, జనవరి 8 (పి. టి. ఐ)

బొంబాయి స్టీమ్ నేవిగేషన్ కంపెనికి చెందిన యస్ యస్, చంపావతి, నేటి ఉదయం 600 మంది ప్రయాణీకులతో పాంజింలోని మాండవి నది నుండి నిన్న ఉదయం బొంబాయికి బయలు దేరుతూ కొద్ది గజాలు పాగిన పిదప నేలపట్టింది.

నది నీటిలోకు తక్కువగా ఉన్నదున. ఆటుగా ఉన్నందున నేల పట్టిన ఈ స్టీమర్ ను లేవ నెత్తటానికై మార్మగోవా రేవునుండి, డ్రెడ్జర్లను రేవదానికి వీలు లేకపోయింది.

రాత్రిపూట నదికి పోటువచ్చిన తరువాత ఈ పడవను మాండవి నది నుండి యివతలకు తీసుకొని వచ్చారు.

రాత్రి 10 గంటలకు ముందుగా ఈ స్టీమరు తిరిగి పాంజింనుండి బొంబాయికి బయలు దేరి వెళ్లింది.

ఉస్మానియా సెనేటుకు శ్రీసీలం సిద్ధారెడ్డి, రాఘవాచారి ఎన్నిక

హైదరాబాదు, జనవరి 8 (పి.టి.ఐ)

ఆంధ్రప్రదేశ్ లెజిస్లేటివ్ కౌన్సిల్ సభ్యులు శ్రీసీలం సిద్ధారెడ్డి, శ్రీ వి.సి. రాఘవాచారి ఉస్మానియా విశ్వవిద్యాలయం సెనేటుకు ఎన్నికైనట్లు నేడు ప్రకటించారు. లెజిస్లేటివ్ కౌన్సిల్ నియోజక వర్గంనుండి వీరి ఎన్నిక జరిగింది.

చైనా, ఇండొనీషియాలమధ్య నూతన వాణిజ్య ఒప్పందం

టోకియో, జనవరి 8 (ఎ. పి.)

కమ్యూనిస్టు చైనా, ఇండొనీషియాలు ఒక నూతన వాణిజ్య ఒప్పందం కుదుర్చు కోవటానికి అంగీకరించినట్టు నవచైనా వార్త సంస్థ నేడు పేర్కొన్నది.

సైన్యంలో పని చేసినవారికి కేంద్ర సర్వీసులలో కొన్ని స్థానాల రిజర్వేషన్

ప్రతిపాదనపై హోం మంత్రిత్వశాఖ పరిశీలన

న్యూఢిల్లీ, జనవరి 8 (పి.టి.ఐ)

ప్రస్తుత అత్యవసర పరిస్థితిలో యుద్ధంలో పనిచేసేవారిని ప్రోత్సహించే ఉద్దేశంతో, కేంద్ర సర్వీసులలోను అఖిల భారత సర్వీసులలోను కొన్ని స్థానాలను అట్టి వారి కొరకు రిజర్వు చేసే ప్రతిపాదనను కేంద్ర హోం మంత్రిత్వశాఖ పరిశీలిస్తున్నది.

ఈ ప్రతిపాదనపై తమ అభిప్రాయాలను తెలుప వలసిందిగా రాష్ట్ర ప్రభుత్వాలను త్వరలో కోరడం జరుగుతుంది రాష్ట్ర సర్వీసులలో ఏర్పడే ఖాళీలను యుద్ధంలో పనిచేసిన వారి కొరకు రిజర్వు చేయవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేస్తారు

ఇంజనీరింగ్ కాలేజీలు, పాలిటెక్నిక్ సంస్థల విస్తరణ పథకం

11590 అదనపు సీట్లకు అవకాశం

న్యూఢిల్లీ, జనవరి 8 పి. టి. ఐ.

తృతీయ ప్రణాళిక అమల్యాన్ని చేరుకొనేందుకై యిప్పుడున్న ఇంజనీరింగ్ కాలేజీలు పాలిటెక్నిక్ సంస్థలను విస్తృత పరిచి, 12590 అదనపు సీట్లకు అవకాశం కల్పించడానికి పథకం నేడు పట్టు తెలుస్తున్నది.

అధిక వ్యయ భారంతోకొత్త సంస్థల నిర్మాణాన్ని ప్రస్తుత అత్యవసర పరిస్థితి దృష్ట్యా నిషేధించిన కారణంగా యీచర్యకై కొనడం జరిగింది.

సంక్రాంతికి మీరు ఖరీదు చేసుకోడానికి మా షాపును సందర్శించండి

మద్రాసులో సుప్రసిద్ధ రెడిమేడ్ క్లాదియర్స్

ELSONS



16 సం త్సరాల నుంచి నాణ్యమైన దుస్తులను తయారు చేస్తున్నవారు

ELSONS

పురుషుల, స్త్రీల, మగ పిల్లల దుస్తులు

2538 రాష్ట్రపతి రోడ్, సికిందరాబాద్

ఒకే పర్యాయం మద్రాసులో సికిందరాబాద్‌లలో ప్రవేశ పెట్టబడు తున్నాయి.

సరికొత్త నమూనాలలో "లిబర్టీ" పురుషుల దుస్తులు

మెయిడెన్ ఫోరమ్ ప్రేసియర్స్

మీ కుటుంబానికి, తకు

ఇతర ఫ్యాన్సీ కాటన్, సిల్కు, టెరిలీన్ దుస్తులు

పంచాంగం

బుధవారం
9-1-1963

శ్రీశుభకృత్ సంవత్సరం పుష్య శుద్ధ పౌర్ణమి తెలవారు జామున 4-38వరకు ఆరుద్ర రాత్రి 1-36 వరకు వర్జ్యం తెల్ల వారు జామున 6-32 మొదలు

ఆరుద్ర దర్శనం

వ్యాపారస్థులకు:- వెండి బంగారాలు మార్పులుండవు. ప్రతి సూలు తేడి నూనె దినుసులు మంది పనుపు పొగాకు తేడి

రైతులకు:- ధాన్యములు నిలువ చేయుటకు మంచిది మిగతా పనులకు మంచిది కాదు

ముందిచెడ్డలు:- ప్రయాణాలకు, గృహ మార్పులకు బంధుమిత్రులతో వ్యవహరించుటకు. అధికారులను చూచుటకు డబ్బు ఇచ్చిపుచ్చుకోడానికు గవర్నమెంటు ఆఫీసు పనులకు మంచిది కాదు. భాగస్తులతో అభిప్రాయ భేదములు కలుగవచ్చు.

అదృష్ట సంఖ్యలు:- 8-9-5

ఆంధ్రభూమి

బుధవారం 9 జనవరి, 1963

ఎగుమతుల తగ్గుదల

ఆఫ్రికా - ఆసియా రాజ్యాల సమైక్యత, సౌభ్రాతృత్వం, ఆ లక్ష్యాల కోసం ఇండియా చేయవలసిన కృషి- వీటిపై గంభీరోపన్యాసాలిచ్చి గాలి మేడలు కట్టేవాళ్లు దివినుండి భువికి దిగి కొన్ని వాస్తవిక పరిస్థితులను లెక్కలోకి తీసుకోవడం మంచిది. మొన్న హుబ్లీలో శ్రీ మొరార్జీ వైద్యా చేసిన హెచ్చరిక గమనించ దగినది. ఎగుమతి వాణిజ్యపు కౌన్సిల్ కు ఆయన ప్రెసిడెంటు. ఆ సంస్థ త్రైమాసిక సమావేశంలో మొన్న హుబ్లీలో ప్రసంగిస్తూ, కడచిన పదేండ్ల నుండి ఇండియా నుండి ఎగుమతులు క్రమంగా తగ్గిపోతున్నాయని అంకెలతో సహా వివరించారు. జాతీయాదాయం కొద్దిగా పెరిగింది. కాని ఎగుమతులు తగ్గిపోతున్నాయి. ఎందువల్ల? ఎగుమతులు లేకపోతే విదేశీ ద్రవ్యమారకం కొరవడుతుంది. అది కొరవడితే, అత్యవసరమైన దిగుమతుల మీద నైతం ఆంక్షలు విధించబడి దేశంలో ఉత్పత్తి తగ్గిపోతుంది. అంతా కలిపి ఒక పెద్ద విషమచక్రం. నేడు అందులోనే యిరుక్కున్నాము.

ఆఫ్రికా-ఆసియా రాజ్యాలకు ఎగుమతులు బాగా తగ్గిపోయాయని శ్రీ వైద్యా అంటున్నారు. పశ్చిమజర్మనీకి, అమెరికాకూడా కొంచెం తగ్గినా, "రూపాయి ఎకానమీ" క్రింద తూర్పు యూరపు దేశాలకు ఎగుమతులు ఎక్కువైనాయట. అదే తిరిగి పశ్చిమ యూరపు మార్కెట్లకు తరలించబడుతున్నాయని ఆయనఅంచనా ఆ రకంగా మనం పశ్చిమ యూరప్ మార్కెట్లను కోల్పోతున్నాము. విదేశ మారక ద్రవ్యం కొరవడుతున్నది.

కేంద్రంలో వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖ ఉంది. ఆర్థిక వ్యవహారాల సమన్వయ శాఖ ఉంది; శ్రీ మనూభాయ్ షా ఆధ్వర్యాన అంతర్జాతీయ వాణిజ్యశాఖ అంటూ ప్రత్యేక శాఖ ఉంది ఇందరు ఘనాపాటీలున్నా ఆపటికాయేడు ఎగుమతులు క్షీణిస్తున్న వేమి? లోపం ఎక్కడుంది? ముఖ్యంగా ఆఫ్రికా-ఆసియా దేశాలు మన ఎగుమతులను ఎందుకు తగ్గించి వేస్తున్నాయి? సరుకు నాణ్యత లేకనా? ఖరీదు ఎక్కువకావడం వల్లనా? లేక రాజకీయ కారణాలేమైనా ఉన్నాయా? జపాన్ వంటి దేశాన్ని మినహాయించి, తక్కిన ఆసియా రాజ్యాలతో పోలిస్తే పారిశ్రామికంగా మనం వాటికన్న కొంచెం మెరుగేగాని మరీ వెనుకబడిలేము. ఐనా ఆసియా-ఆఫ్రికా వాణిజ్యాన్ని ఆకర్షించలేక పోతున్నాము. ఈ దుస్థితికి కేవలం కేంద్ర ప్రభుత్వ విధానాలను నిందించి లాభం లేదు. కేంద్ర ప్రభుత్వ లోపం చాలా ఉంది లేకపోలేదు. కాని మన పారిశ్రామిక యజమానులు, ఉత్పత్తిదారులు సమాన బాధ్యత వహించవలసి ఉంటుంది.

మన పారిశ్రామిక యజమానులకు సరుకు నాణ్యతతో ఉన్నత ప్రమాణాలతో సంబంధం లేదు. అతి తక్కువ వ్యవధిలో అతిఎక్కువ లాభార్జించడమే వారి ధ్యేయం. నాణ్యతను పట్టించుకోక పోవడంవల్ల అంతర్జాతీయ మార్కెటులో ప్రతిష్ఠ నిలబెట్టుకో లేక పోతున్నాడు. ప్రభుత్వం కళ్లు గప్పి మారక ద్రవ్యాన్ని విదేశాలలో దాచుకునేందుకుగాను "అండర్ ఇన్వాయిసింగ్" మొదలైన అవినీతికర పద్ధతులు అవలంబిస్తున్నారు. తత్ఫలితంగా ప్రభుత్వం కఠోరనియమాలను విధిస్తున్నది. చివరకు జరుగుతున్నది ఎగుమతులు తగ్గిపోయి దేశం నష్టపడుతున్నది.

ఇప్పుడే యిలా ఉంటే యూరప్ ఉమ్మడి మార్కెటు అమలులోకి వచ్చాక మన పరిస్థితి మరీ యిరుకుగా తయారవుతుంది. యూరప్ దేశాల పోటీకి కష్టముసుంకాల హెచ్చు విధింపులకు, మనం తట్టుకోలేము. అతి త్వరగా కేంద్ర ప్రభుత్వం మేల్కొని పారిశ్రామిక వర్గాలతో సంప్రదించి సమగ్ర పథకాన్ని తయారుచేస్తేగాని. రాను రాను పరిస్థితి యింకా విషమిస్తుంది.

దేశంలో అత్యవసర పరిస్థితి ప్రకటించారు రక్షణావసరాల కోసం ప్రణాళికల కేటాయింపులు కొంచెం తారుమారు కాకతప్పదు. అందువల్ల అభివృద్ధి ప్రణాళికలు కుంటుపడడం అటుంచి, ఉక్కు ఉత్పత్తి, విద్యుచ్ఛక్తి ఉత్పత్తి, పరిశ్రమలకు కావలసినంతగా లభ్యం కావు. అదీకాక, ఉన్న యంత్రాలు కూడా సంపూర్ణమైన ఉత్పత్తికి వినియోగం కాకండా, పడి ఉన్నాయి. ఈ మధ్య "ఇంజనీరింగ్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా" సంస్థ నిపుణులు "సమూనా దర్యాప్తు" జరిపి, నిరుత్సాహకరమైన అంకెలను బైటపెట్టారు. డెబ్బైయారు పరిశ్రమలలోని యంత్రోత్పత్తిని సర్వే చేస్తే. వాటిలోని యంత్రాలు ఉత్పత్తి కోసం పూర్తిగా వినియోగంకావడం లేదని తేలింది. సగటున నెలకు మూడున్నరలక్షల "యంత్రపు గంటలు" వృథా అవుతున్నాయట. కారణాలు అనేకం ఉండవచ్చు: ముడిపదార్థాల కొరత, విద్యుచ్ఛక్తి కొరత, మొదలైనవి అడ్డు వస్తూండవచ్చు. ఏమైనా అది విషాదకరమైన పరిస్థితి. దేశవ్యాప్తంగా అలాంటి సర్వే చేస్తే, ఆ విధంగా వృథా పోయే ఉత్పాదకశక్తి యింకెంత ఉంటుందో! రాజకీయ వివాదాల సుడిగుండాలలో పడి ఎన్నో ప్రాజెక్టులు, విద్యుచ్ఛక్తి ఉత్పత్తి అపకాశాలు కాగితాలలో పడి నలిగిపోతున్నాయి. సిద్ధాంతాల చర్చకన్న ఆర్థిక పురోభివృద్ధి ఎక్కువవసరం. ఎగుమతులు క్షీణిస్తే మన ఆర్థిక వ్యవస్థ యింకా దెబ్బతింటుంది. కేంద్ర ప్రభుత్వం సత్వరం మేల్కొని పరిస్థితులను సరిదిద్దాలి.

రాజకీయ పర్యావలోకనం

కమ్యూనిస్టులు-అసలు ఉద్దేశాలు

కమ్యూనిస్టు చైనా మనమీద యుద్ధం చేసి వేలాది సైనికుల్ని పొట్టన పెట్టుకుంది వేలాది మైళ్ళ మన భూభాగాన్ని ఆక్రమించుకుంది దీనికారణంగా ఆ దేశం చెప్పేదేమిటంటే మనది కమ్యూనిస్టు దేశంకాదు మన ప్రభుత్వం సామ్రాజ్య వాదుల ఏజంటుగా పని చేస్తోంది అనగా కమ్యూనిస్టు చైనా దృష్టిలో మనదేశం, కమ్యూనిస్టేతర దేశంగా ఉండరాదు తటస్థం గిటస్థం అంటూ నీతులు వల్లించరాదు కమ్యూనిస్టు కూటమి ఉపగ్రహ రాజ్యంగా తయారై తీరవలసిందే లేకపోతే చైనా ఊరుకోదు, చైనాచేసే ఈ వాదనతో మన ప్రభుత్వం కొంతవరకు ఏకీభవిస్తోంది. అందుచేతనే ఆ దేశం చెబుతున్న రాజకీయ కారణాల్ని నిరాకరించి కేవలం సమస్యని సరిహద్దు సంఘర్షణల మేరకే కుదించడానికి మన ప్రభుత్వం ముఖ్యంగా మన ప్రధాని ప్రయత్నిస్తున్నారు. దాని పర్యవసానమే మన ప్రధాని కొన్ని కమ్యూనిస్టుదేశాల సానుభూతిని సంపాదించడానికి ప్రయత్నించడం భారత కమ్యూనిస్టుపార్టీ అధ్యక్షుడు ఇతర కమ్యూనిస్టు దేశాలని సందర్శించడం మన ప్రధాని చేస్తున్న పై ప్రయత్నంలో అంతర్భాగం మాత్రమే.

పశ్చిమ రాజ్యాల కూటమిలో చేరకుండా స్వతంత్రంగా ఉంటూ కమ్యూనిస్టు కూటమికి అనుకూలంగా ఉండే మన దేశంవంటి "కమ్యూనిస్టు కూటమి మిత్రదేశం" పై కమ్యూనిస్టు చైనా సాయుధ దాడి రాజకీయకారణంగా జరపడం తగునా? అని తదితర కమ్యూనిస్టు దేశాలని మన ప్రధాని పరోక్షంగా ప్రశ్నిస్తున్నారు అనగా "నేనూ మీ వాడినే కనుక, ఒక్క చైనా మాత్రమే మీ కూటమికి చెందిన దేశంగా భావించి వెనకేసుకు రావద్దని" పరోక్షపు విజ్ఞప్తి, వేడికోలునన్న మాట

దీనిని బట్టి తెలుస్తున్నదేమిటంటే మన కమ్యూనిస్టు అనుకూల విధానాన్ని అర్థం చేసుకునే సామరస్య పూర్వకంగా సరిహద్దు తగాయిదాను పరిష్కరించుకు నేలాతదితర కమ్యూనిస్టు రాజ్యాలు చైనాపై పతిడి తీసుకువచ్చేలా చేయడమే నేటి మన ప్రధాన మంత్రి ధ్యేయమై ఉంది. అయితే కేంద్ర ప్రభుత్వధ్యేయంకూడా అదేనా అని ఆలోచిస్తే సదరు ప్రభుత్వ సభ్యులుగావించే ప్రకటనలవల్ల మరో విధంగా అర్థం చేసుకోవలసివస్తోంది. ఆర్థిక మంత్రి మొరార్జీగానీ, ఆహార మంత్రి పాటిల్ గాని, లేక రక్షణమంత్రి చవాన్‌గాని వెలిబుచ్చే భావాలు కమ్యూనిస్ట్ చైనా చెబుతున్న రాజకీయ కారణాల సవాల్‌ను స్వీకరించే కమ్యూనిస్టేతరులుగా మనం గట్టిబుద్ధి చెప్పాలన్న అర్థాన్నే స్ఫురింప చేస్తున్నాయి. అయితే ఈ వివాదానికి సంబంధించిన వివరాలలోకి వెళ్ళడం అప్రస్తుతంకాని మన కేంద్రప్రభుత్వంలో తలెత్తిన ఈ భిన్నాభిప్రాయాల్ని అంతర్యుద్ధనివారణ ప్రాతిపదికగా కమ్యూనిస్టుపార్టీ ఎలా వినియోగించుకుంటున్నదో అనే దేప్రస్తుతం పరిశీలించవలసిన విషయం

సాధారణంగా ఒక కమ్యూనిస్టుదేశానికి కమ్యూనిస్టేతర దేశానికి మధ్య సాయుధపోరాటం ప్రారంభమైనప్పుడు కమ్యూనిస్టేతర దేశంలోని కమ్యూనిస్టుల పాత్రఏమిటో చరిత్ర స్పష్టంచేసి ఉంచింది. అందుకు భిన్నంగా ఏ కమ్యూనిస్టుచైనా వ్యవహరిస్తారని మన కేంద్ర ప్రభుత్వం భ్రాంతిలోపడితే మరొక్కసారి తమని తాము వంచించుకోవడం ఈ దేశాన్ని వంచించడం మినహా వేరొకటికాదు

కమ్యూనిస్టు చరిత్ర నిర్దేశించిన ప్రకారం ఈ నాడు దేశంలో అంతర్యుద్ధాన్నే లేవదీయ వలసిన "పవిత్ర బాధ్యత భారత కమ్యూనిస్టు పార్టీపై ఉంది. అంతర్యుద్ధ మనగానే చైనావల ఆయుధ సరఫరా అవిహింది "జాతీయ బూర్జువా (?) ప్రభుత్వాన్ని కూలదోయడం" అన్న పరాకాష్ఠ స్థితిని ఊహించుకునే, అట్టి సాహసానికి మన కామ్రేడ్లు తలపడలేరు లెమ్మని నిర్లిప్తతను అలవర్చుకున్న ప్రజలుగాని, కమ్యూనిస్టేతర నాయకులుగానీ ఊరుకుంటే ఎంతయినా ప్రమాదం ముంచుకొస్తుంది ఆచరణలో పై పరాకాష్ఠస్థితిని అందుకోడానికి ముందు అసలు ఈ అంతర్యుద్ధనివారణానికి తగిన ప్రాతిపదికలు వేసుకో గలగాలి మధ్యపెట్టి ప్రజాభిప్రాయాన్నే తమ ప్లానుకి సముఖంగా మలచ గలగాలి, అంతర్యుద్ధానికి కావలసిన ఈపూర్వరంగాన్ని సృష్టించుకోవడమే నేడు మనకమ్యూనిస్టునాయకులు చేస్తున్నపని.

జాతీయ సమితి తీర్మానాన్నే వివరించే నెపంతోనూ, చైనా దురాక్రమణనే ఖండించే పంకతోనూ ఈ అత్యవసర పరిస్థితి కాలంలో కమ్యూనిస్టు నాయకులు, వాళ్ళ పత్రికలు ప్రజలకి ఉద్బోధిస్తున్న దేమిటి? ఈ విషయాన్ని చాలా జాగ్రత్తగా పరిశీలించ వలసి ఉంది.

చైనా మనపై వచ్చి దురాక్రమణ జరపగా మనకి సాయపడిఆదుకొంటున్న పశ్చిమ రాజ్యాల్ని నోటికొచ్చినట్లు దుమ్మెత్తి పోయడం పశ్చిమ రాజ్యాలే సరిహద్దుల్లో యుద్ధాన్ని సృష్టిస్తున్నట్లు చిత్రించడం— చైనా స్వతహాగా శాంతి ప్రియదేశం కనుక శాంతియుత పరిష్కారానికి తహ తహ లాడుతున్నట్లు, అందుకు ఈ పశ్చిమ రాజ్యాలే అవరోధంగా ఉన్నట్లు వక్రభాష్యం చెయ్యడం.... ఇదీ నేడు మన భారత కమ్యూనిస్టు నాయకులు గానీ. వాళ్ళ పత్రికలుగాని చేస్తున్న పని. దీనికి మన ప్రభుత్వం ఏ మాత్రం అభ్యంతర పెట్టడంలేదు. నేడు మనకి దాపరించిన మరింత శోచనీయమైన పరిస్థితి అది. ఇది ప్రచారంలో ఒక భాగం మాత్రమే. ఇక రెండో భాగాన్ని చూచినట్లయితే ఈ కమ్యూనిస్టు కుట్ర తేట తెల్లమౌతుంది. అదేమిటంటే చైనా దురాక్రమణ నుండి, మన భూభాగాన్ని తిరిగి సంపాదించుకోడానికి మనం తీసుకోవాలని కోరుతున్న ఏ పటిష్ఠమైన చర్యనైనా, అభివృద్ధి నిరోధకమైనదీ. బూర్జువాపంథాలు యుద్ధోన్మాదులు చెప్పేవిగా చిత్రిస్తున్నారు చైనా దురాక్రమణని యుద్ధోన్మాద చర్యగా నోరారాఅనని తపంచమాంగ దళం, తిరిగి మనం సాధించుకోవాలనే చర్యని యుద్ధోన్మాద చర్యగా చిత్రిస్తున్నారంటే వీరిదేశభక్తి, ఒకనెత్రహూజీకి మీనన్ మహాశయునకు మాత్రం బోధపడుతుందేమోగాని మిగిలిన వాళ్ళకి బోధ పడటం కష్టం వీరు చేస్తున్న ప్రచారం దృష్ట్యా చైనా కబళించిన మేరకి మనం చూసీ చూడనట్టు ఊరుకుని, మళ్ళీ ఒకసారి "హిందీచీనీ భాయీయా" అనుకోవడం అభ్యుదయ కాముకత్వం అనగా చైనా దురాక్రమణని పటిష్ఠంగా ఎదుర్కొనడమంటే అభివృద్ధి నిరోధకులైన పెట్టుబడిదారుల విజయంగానూ. కొంత భూభాగాన్ని చైనాకి కట్టబెట్టి శాంతియుతంగా పరిష్కరించుకొనడమంటే కార్మిక వర్గాల విజయంగాను, విచిత్రంగా మలచి ప్రచారంచేస్తూ తగిన బలాన్ని పుంజుకోడానికి ప్రయత్నిస్తున్నారు. మరింత స్పష్టంగా చెప్పుకోవాలంటే "చైనా మనం దెబ్బతీస్తే మన దేశంలో పెట్టుబడి దారుల విజయం చైనాకు మనం లొంగిపోతే, మనదేశంలో కార్మిక వర్గాల విజయం" అన్న మాట. పరిహద్దుపోరాటాన్ని మన అంతరంగిక పరిస్థితులకి ఈ విధంగా అన్వయించి వారు చేస్తున్న ఈ ప్రచారమే. అంతర్యుద్ధ నివారానికి వారేర్పరచుకొంటున్న ప్రాతిపదికని ఇంతకంటే స్పష్టంగా చెప్పాలా? అయితే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మాత్రం కమ్యూనిష్టులుచేసే పై ప్రచారం వంటివాటిని ప్రజలే అరికడతారు లెమ్మని ఉదాసీనత నటించిఊరుకుంటున్నాయి నిజానికిప్రభుత్వమిలాటి ప్రచారాన్ని నిషేధించి అరికట్టాల్సిఉంది కారణ మేమిటంటే "ఈ పంచమాంగదళం" "మీరు దేశద్రోహులై మాతో సహకరించండి" అంటూ ప్రచారం చెయ్యదు మన ప్రభుత్వమంత అవివేకంగా కమ్యూనిస్టు పార్టీకూడా వ్యవహరిస్తుందను కోవడం పొరబాటు.

ఇప్పటికే కమ్యూనిస్టు నాయకులు దేశవ్యాప్తంగా "అభివృద్ధి నిరోధకుల ప్రచారాన్ని, యుద్ధోన్మాదాన్ని ఎక్కడికక్కడ ఎదుర్కొని నిరోధించండి" అంటూ కమ్యూనిస్టు సభ్యులకుసానుభూతిపరులకు పిలుపులు చేస్తున్నారు. అంటే చైనాను దెబ్బకొట్టాలి అనేవారి వాదనను ఎక్కడికక్కడ ఎదుర్కొనమనేగదా ఆ ఉద్బోధలు? పండిట్ జీని అడ్డం పెట్టుకుని, దేశవ్యాపితంగా తమ

(మిగతా 8వ కాలంలో)

వడ్లపట్ల దయానందం

యునైటెడ్ లూథరన్ మిషన్ హైస్కూలు విద్యార్థుల సమ్మె

రాజమండ్రి, జనవరి 8
(ఆంధ్రభూమి విలేఖరి)

నిన్న ఉదయం రాజమండ్రిలోని యు యల్. సి. ఎం. హైస్కూలు విద్యార్థులు అర్ధ సంవత్సరం పరీక్షలకు హాజరవకుండా సమ్మె చేసి. జిల్లా విద్యా శాఖాధికారిణి వద్దకు రాయబారం ఎళ్ళారు.

విద్యార్థులు మా పరితినిధికి చెప్పిన కారణం. 3 నెలల క్రిందట రాజమండ్రిలోని ఊటలంక హరిజనపేట కావు రస్తుడు శ్రీ గొల్లపల్లి వెంకన్న కుమారుడు వెంకటాపు (యీ స్కూలులో 5వ ఫారం విద్యార్థి) ను, అదే పాఠశాలలో చదువుతూవున్న విద్యార్థిని ప్రేమించి, అతని యింటికి రిజాలో వెళ్ళినదట. అతడి తండ్రి చీవాట్లు పెట్టి ఆ పిల్లను పంపించి వేశాడట. ఆ పిల్ల జాతగారింటికి పారిపోతే తల్లిదండ్రులు తిరిగి తెచ్చుకున్నారట.

ఇప్పుడు అర్ధ సంవత్సర పరీక్షలు జరుగుతున్నాయి. విద్యార్థి వెంకటాపు 4, 5 తేదీలలో పరీక్షకు హాజరయాడు. 5వ తేదీ మధ్యాహ్నం హెడ్మాస్టరు అతనిని బయటకు పంపివేసి. ట్రాన్సఫరు సర్టిఫికెట్టు యిచ్చేశారట. విద్యార్థులు యిదిచాల అన్యాయమని విజ్ఞప్తి చేశారట

ఆవిద్యార్థి వెంకట్రావు స్కూలులో అనేక విషయాలలో పోటీలలో బహుమతులందుకొన్నవాడు. విద్యార్థి నాయకుడుగా ఎన్నుకోబడ్డవాడూనట.

ఈవిషయం కూడా స్కూలు క్రమశిక్షణకు సంబంధించినది గాదనీ, అతనిది తప్పుగాదనీ, పరీక్షల్లో అట్లు శిక్షించడం అన్యాయమనీ, సమ్మెచేసిన విద్యార్థులు ఆందోళన చేస్తున్నారు.

ఆజంజాహి మిల్లులో ఎలక్ట్రికల్ మోటార్ల అదృశ్యం

వరంగల్, జనవరి 8 (స్వ. వి.)

ఆజంజాహి మిల్లుకు చెందిన కొన్ని ఎలక్ట్రికల్ మోటార్లు చాలాకాలం నుండి కనబడటం లేదని అధికారికంగా తెలియవచ్చింది. ఇంతవరకు ఎట్టి ఆచేజిక్కలేదు. దర్యాప్తు కొనసాగుతున్నది.

క్యూబా సమస్యను ఎజెండా నుండి తొలగించాలి

ఉథాంట్‌కు అమెరికా, రష్యాల సంయుక్త విజ్ఞప్తి

ఐక్యరాజ్య సమితి, జనవరి 8 (ఎ. ఎఫ్. పి)

క్యూబా పరిస్థితిపై భద్రతా మండలి తన పరిశీలనను విరమించాలని అమెరికా, రష్యాలు నేడు సమితి కార్యదర్శి ఉథాంట్‌కు సంయుక్తంగా వ్రాసిన లేఖలో కోరినవి.

క్యూబా సమస్యపై తమ ఒప్పందం ఒక స్థాయికి వచ్చినందున, ఆ విషయాన్ని సమితి ఎజెండా నుండి తొలగించ వచ్చని ఉభయ దేశాలు తెలియ జేసినవి.

జాతీయ రక్షణ నిధికి ఇతోధిక విరాళాలు

హైదరాబాదు, జనవరి 8

జనవరి 4 వ తేదీతో ముగిసిన వారంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాదుకు ఈడిగున విరాళాలు అందాయి: శ్రీ కె. డి. వర్మ పనక్ నగర్ కాలనీ, ఒక ఉంగరం, శ్రీమతి ఎ.అన్నపూర్ణమ్మ హైదరాబాదు జత గాజులు; ఆర్య వైశ్య సమాజం, సికింద్రాబాదు, ఒక ఉంగరం; 2 గాజు తునకలు హైదరాబాదు, మేయరు రాణికుముదినీదేవి, ద్వారా:-ఒక గాజు, రెండు ఉంగరాలు; శ్రీరామ్‌మహాలయ సేట్ బాలాయన్ ఒక పెద్ద ఒకచిన్న బంగారుతునకలు.

రాజమండ్రిలోని ఆంధ్ర కాగితం మిల్లుల అధికార్లు, సిబ్బంది, పని వారులు కలసి రూ 1,450 రొకాన్ని 200ఉన్ని బ్లాంకెట్లను ఒక బంగారు వుంగరాన్ని విరాళంగా ఇచ్చారు.

అదిలాబాదుజిల్లా, నిర్మల్ తాలూకా సోన్‌లోని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలాసిబ్బంది అత్యయిక పరిస్థితికొనసాగే వరకూ తమజీతంలో ఒకరోజు మొత్తాన్ని జాతీయరక్షణనిధికి విరాళంగా సమర్పించడానికి నిశ్చయించారు. అదే విధంగా పాఠశాల కూడా తమ జేబుఖర్చులలో ఒక రోజుమొత్తాని విరాళంగా ఇవ్వటానికి నిర్ణయించారు, ఈ పాఠశాల వారు రక్షణనిధికి రు.123.36 న.పైసలు అందచేశారు.

జనవరి 1, 2, 3 వ తేదీలలో ముఖ్యమంత్రికి "గ్రీన్ ల్యాండ్స్"లో దిగువ విరాళాలు అందాయి- మెసర్స్ హీరానంద్ రామనుజ్ అండ్ కంపెనీ, హైదరాబాదు రూ 1,500 శ్రీ వి. టి. ఎం. ప్రసాద్ హైదరాబాదు రు20 శ్రీ వి.జి.ఎం. ప్రసాద్ రు 20. శ్రీ వి. ఎం. ప్రసాద్ కుమారి వి. ఎం స్వర్ణవతి, హైదరాబాదు, రూ 1275, హైదరాబాదు శాంతినగర్ పిల్లలు, రు 35 ఆంధ్రప్రభ మేనేజరు విజయవాడ, రు. 42-36. 12-11-62 వారం చేలంలో వచ్చిన పాట నవయుగ ఫిలిమ్స్ జనరల్ మేనేజర్, విజయవాడ రూ. 1,000 గురుదేవ్ టాగూరు సంగీత కళాశాలే తనం బంగల్బంది కార్యక్రమం ప్రకాశ్ టాకీస్ హైదరాబాదు. బంగల్బంది కార్యక్రమానికి టికట్లు అమ్మకం ద్వారా సేకరించినది, రు. 1,950 రూ.2,050. భద్రగిరి పంచాయితీ సమితి సిబ్బంది వ్రజలు రూ. 227-07 మోమారుగ్రామ పంచాయతీ సమితి ఎలిమెంటరీ పాఠశాలా సిబ్బంది, విద్యార్థులు రు. 10-28 శ్రీ. కె. సాంబమూర్తి, ఉపాధ్యాయుడు వడ్లపాలెపల్లి రు, 1 శ్రీ కన్నయ్య-కళా విలాసం, రాజమండ్రి రూ. 100 కొత్తలజ్మారెడ్డి పేరంగిపురం, రూ. 101 శ్రీ డి. ఆశన్న అంటర్లోన్ రూ 6, రెడ్డి రేపాకగూడెం ప్రాథమిక పాఠశాల కేంద్ర ఉపాధ్యాయులు రూ. 48-79.

వ్రదర్శన సంఘం హైదరాబాదు. రూ. 500, స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైద్రాబాదు మేనేజరు, రూ. 251, లఘుపరిశ్రమలవారు పరిశ్రమలశాఖ డైరక్టర్ ద్వారా, రూ. 13.963-22. యం. ఎస్ డాలర్ బిల్లులు రెండు.

కావలి పంచాయతీ సమితి ప్రత్యేక ఎలిమెంటరీ పాఠశాలలో జరిగిన హుండీల సేకరణ రూ. 5-05, వల్లెపాలెం ప్రత్యేక పంచాయతీ సమితిపాఠశాల ప్రధానోపాధ్యాయుడు 4-25, జాతీయ రక్షణ సమితి గోకవరం. రూ, 15-70 శ్రీవి.వి. హన్మంతరెడ్డి, ఇప్పేరు గ్రామం రూ. 10 శ్రీ పి. రఘురాములు పంచాయతీ అధ్యక్షుడు. శ్రీ కే. దుబ్బలగుపడగ్రామం రూ. 29-70. శ్రీ కొల్లి కృష్ణరెడ్డి, గ్రామమున్సబు, తూములూరు రూ. 18, చేముడుగూడ గ్రామ ప్రజలు రూ. 12-56. శ్రీమనూర్ ఆలి, పోతరెడ్డిపేట రూ. 10.

తిప్పర్తి సర్వారం రోడ్డు

నల్లగొండ, జనవరి 8

తిప్పర్తి నుండి సర్వారంవరకు రోడ్డు నిర్మాణానికి నీటి పారుదల విద్యుచ్ఛక్తి మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి ప్రారంభోత్సవం జరిపారు. రు. 27 వేల వ్యయంతో జిల్లా పరిషత్తు ఈ రోడ్డు నిర్మాణాన్ని చేపట్టింది. ప్రజలు రూ 1 వేలవరకు దీనికి విరాళ మివ్వవలసి వుంటుంది. తర్వాత మంత్రి తిప్పర్తి ఉన్నత పాఠశాలకైన్సు లాబరేటరీకి ప్రారంభోత్సవం చేసారు. కీర్తిశేషులైన శ్రీ జి. పాపిరెడ్డి జ్ఞాపకార్థకం ఆయన కుమారుడు శ్రీ జి. కోటిరెడ్డి ఈ లాబరేటరీ భవనాన్ని నిర్మించారు.

నిజామాబాద్ ఆదర్శ హిందీ విద్యాలయం

అవాంఛనీయమైన ఘటనవీమీ జరుగలేదని అధ్యక్షుని ప్రకటన

హైదరాబాదు, జనవరి 8 (ఏ.ఎ.ఎస్)

నిజామాబాదుఆదర్శ హిందీ విద్యాలయ అధ్యక్షులు శ్రీ వి. కిషన్‌లాల్ ఒక ప్రకటనలో ఇట్లా తెలుపుతున్నారు.

ఎం. ఎల్. సి. శ్రీ రాఘవాచారి చేసిన ప్రకటనలో ఆదర్శ హిందీ విద్యాలయంపై కొన్ని నిరాధారమైన ఆరోపణలు చేశారు. తగు విచారణ జరుపకుండా శాసన సభ్యుల వంటి బాధ్యత గల వ్యక్తులు ప్రజా సంస్థలను అపకీర్తికి పాల్పడ చేసే ప్రవృత్తికి పాల్పడి నందుకు సంస్థ అధ్యక్షుడుగా నేను విచార పడుతున్నాను. ఈ విద్యాలయపు ఉపాధ్యాయులు సమ్మె చేయక పోవడమే కాక ఏ ఉపాధ్యాయుడూ నిరశన ప్రదర్శనానికి పూనుకోలేదు. అవాంఛనీయమైన సంఘటన ఏదీ జరగనప్పుడు ఎవ్వరిపైనా కక్షసాధించే ప్రశ్న కలుగదు. సంస్థ నిర్వహణను సహించని కొన్నివర్గాలు ఉపాధ్యాయులనుసమ్మె చేయమని పోత్సహించి విఫలమైన విషయం మాత్రం సత్యమే. పాఠశాల యథా ప్రకారం నడుస్తున్నది. ఉపాధ్యాయులు ఎప్పటి వలెనే తరగతులకు హాజరౌతున్నారు. ఉపాధ్యాయ సంఘాధ్యక్షునిపై అతన్ని ఉద్యోగం నుండి తీసి వేస్తూ నోటీసు జారీ చేశారనడం పూర్తిగా సత్యదూరం.

'చివరివరకు పోరాటం' డాక్యు మెంటరీ చిత్రం

హైదరాబాదు, జనవరి 8 (పి.టి.ఐ)

జాతీయ రక్షణ విషయంపై ఆంధ్ర వ్రదేశ వ్రభుత్వ సమాచార పౌరసంబంధాల శాఖ "అస్ట్రు అపర్‌లాసీ" అనుపేరుతో ఇంగ్లీషు భాషలో ఒక డాక్యుమెంటరీచిత్రాన్ని నిర్మించింది. ఆచిత్రాన్ని ఇవాళ విడుదల చేశారు. ముఖ్యమంత్రి శ్రీ యస్. సంజీవరెడ్డి చిత్రం తొలి వ్రదర్శనానికి ముఖ్య అతిథిగా వచ్చారు.

మాతృదేశ రక్షణకు విరాళాలివ్వడంలో కొద్ది, గొప్ప అనే తారతమ్యానికి తావులేదన్న భావాన్ని ఈ చిత్రం ముఖ్యంగా నొక్కి చెబుతుంది.

భారతదేశంలో ఇలాంటి డాక్యుమెంటరీ చిత్రాలలో మొట్ట మొదటిదైన ఈ చిత్రాన్ని వ్రదర్శన కోసం విడుదల చేస్తూ ఈ ఇంగ్లీషు డాక్యుమెంటరీని తెలుగులోకి డబ్ చేయడం కూడా జరిగిందని సమాచార శాఖ డైరెక్టరు శ్రీ నరేంద్రబూథర్ తెలిపారు. చిత్రాన్ని చూసిన తరువాత విజయవంతంగా చిత్రాన్ని నిర్మించినందుకు ముఖ్యమంత్రి సమాచారశాఖను అభినందించారు. పౌన్లలో ఈ చిత్ర వ్రదర్శనం జరిగినట్లయితే వ్రజలు రక్షణ కృషికి ఉదారంగా అధిక మొత్తాలను విరాళంగా ఇవ్వగలరని తమ ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

సిలిగురిలో రక్షణ మంత్రి పర్యటన

సైనిక పటాలాలు, ఆస్పత్రుల తనిఖీ

సిలిగురి, జనవరి 8 (పి.టి.ఐ.)

రక్షణ మంత్రి శ్రీ వై. బి. చవాన్ నిన్న సాయుధ దళాల అధిపతి జనరల్ జె. యన్. చౌధురి, తూర్పుమండలి సేనాధిపతి లెఫ్టినెంట్ జనరల్ యల్. పి. సేన్, కోర్ కమాండర్ లెఫ్టినెంట్ జనరల్ హరిబక్ష్ సింగులు వెంటరాగా, ఈ ప్రాంతంలో ఉన్న భారత సైనిక దళాలను సందర్శించారు.

సైనికాధికారులు జవాన్లనుద్దేశించి ప్రసంగిస్తూ ఆయన వ్రజలవద్ద నుండి నూతనసంవత్సర శుభాకాంక్షలను వారికి అందించేందుకై తామక్కడికి వచ్చామని, సైనికులకు అండగా నిలవాలన్న భావం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, వ్రజలలోను బాగా వ్యాపించిందని అన్నారు.

సమర్థులైన తమ సైనికాధికారులు నాయకత్వం క్రింద జవానులు, అధికారులు తమ శౌర్య ప్రతాపాలను చూపించి, తమ సామర్థ్యాన్ని నిలబెట్టుకోగలరని తామాశిస్తున్నామని రక్షణ మంత్రి అన్నారు

మధ్యాహ్నం రక్షణమంత్రి శ్రీ చవాన్ సైనికుల ఆస్పత్రినిసందర్శించి వివిధ వార్డులలో చికిత్స పొందుతున్న సైనికులను పరామర్శించారు.

ఏలూరు జయాఆర్టు థియేటర్సు వారిచే సన్మానసభ

(ఆంధ్రభూమి విలేఖరి)

ఏలూరు, జనవరి 8

ఏలూరు బ్యాన్డుడియోలో ప్రముఖ నాటక డైరెక్టర్ శ్రీ వై. రాంప్రసాద్ జయా ఆర్టు థియేటర్సు ఆధ్వర్య

రక్షణ అవసరాలకు గరిష్ఠ ఉత్పత్తిసాధన

వర్తకుల, పారిశ్రామికుల హామీ

న్యూఢిల్లీ, జనవరి 8

రక్షణకృషికి హృదయ పూర్వకంగా తోడ్పడగలమని దేశంలోని వ్యాపార సంఘాలు హామీ యిచ్చాయి ఈ విషమ ఘట్టంలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని వాణిజ్య సంస్థలను ఉద్బోధిస్తూ ప్రచారం కొనసాగించడానికి భారత వాణిజ్య పారిశ్రామిక మండలుల సమాఖ్య నిర్ణయించింది.

వరుకులను వుత్పత్తి సేసే వివిధ సంస్థలూ రక్షణ అవసరాల దృష్ట్యా తమ ఫ్యాక్టరీలలో వుత్పత్తులను పెంపొందించడానికి నిర్ణయించుకున్నాయి. దేశంలోని 22 ఉన్ని దుస్తుల వుత్పత్తి మిల్లులూ, సాయుధ దళాల కవసర మైన ఉన్ని దుస్తులను తయారు సేయడానికి కంకణం కట్టుకున్నాయి.

జవుళి పరిశ్రమ శాలూకు ఫ్యాక్టరీలలో యిందు నిమిత్తం అదనపు మగ్గాలను నెలకొల్పుతున్నారు. మోటారు కార్ల పరిశ్రమవారు తమ ఉత్పత్తి సామర్థ్యంలో కొంత భాగాన్ని రక్షణావసరాల శాలూకు ఉత్పత్తులకు కేటాయించడానికి అంగీకరించారు.

ఉత్పత్తుల పెంపుదలకృషి

యుద్ధ శాలవు ఆర్థిక వ్యవస్థకుగాను వాణిజ్య సంస్థలన్నీ ఉత్పత్తి కార్యక్రమాలను పెంపొందిస్తున్నాయి. ఆంధ్ర ప్రదేశ్ ఉత్పత్తులు ఈ అత్యవసర పరిస్థితిలో బాగా పెంపొందాయి. పింప్రీలోని పెన్సిలిన్ ఫ్యాక్టరీ 1962 నవంబర్ లో 6.51 మిలియన్ల మెగా యూనిట్ల పెన్సిలిన్‌ను వుత్పత్తి చేసి కొత్త రికార్డును సాధించింది. 1961 జనవరిలో ఈ ఫ్యాక్టరీ స్థాపించిన రికార్డు మొత్తంకంటే యిది పదిరెట్లు ఎక్కువ. గరిష్ఠ ఉత్పత్తులను సాధించడానికి కార్మికులు కలవు రోజులలో కూడా సంతోషంగా పనిచేస్తున్నారు ప్రాణ రక్షణకు వుపయోగించే యితర మందుల వుత్పత్తిని కూడ పెంపొందించారు. ఉత్పత్తి కార్యక్రమాన్ని విస్తరింపచేయడానికి ఒక రేడియో కంపెనీ కూడ నిర్ణయం చేసుకున్నది.

అత్యవసర వస్తువుల వుత్పత్తిని పెంపొందించాలని అనేక పారిశ్రామిక సంస్థలు నిర్ణయించాయి. ఇనుము ఉక్కు పరిశ్రమవారు కూడ ప్రత్యేక రకం ఉక్కు వుత్పత్తిని పెంపొందిస్తున్నారు. అనేక వ్యాపారసంస్థలు తమ ఉత్పత్తి ఫ్యాక్టరీలను ప్రభుత్వ వరం చేయడానికి ముందుకు వస్తున్నారు. భారత రసాయనిక వరుకుల వుత్పత్తిదార్ల సంఘం అధ్యక్షుడు మార్గదర్శకత్వం వహించి తన ఫ్యాక్టరీని ప్రభుత్వానికి అప్పగించడమే గాక సభ్యులందరూ తనమార్గాన్ని అనుసరించాలని కోరారు.

ప్రభుత్వ సహాయం

చిన్నతరహా ఉత్పత్తిదార్లు కూడ జాతీయ రక్షణకృషి విషయంలో వెనకపడడం లేదు. చిన్నతరహా పరిశ్రమలలో ఉత్పత్తులను పెంపొందించి ప్రభుత్వానికి సహాయపడగలమని నాగపూర్‌లోని చిన్న తరహా పారిశ్రామికులు తమనిర్ణయాన్ని వెల్లడించారు. అవాంతర పరిస్థితి అవసరాలను తీర్చడానికి ప్రభుత్వం, వ్యాపారులు చేదోడు వాదోడుగా పనిచేస్తున్నారు,

ధరల స్థిరీకరణ

ధరలను పెంచబోమని దేశంలోని వ్యాపారసంస్థలన్నీ హామీ యిచ్చాయి. ఈ అత్యవసర పరిస్థితిలో కొన్ని వస్తువుల ధరలు తగ్గి పోయాయి. ధరలను పెంచక పోవడమేగాక, అత్యవసర పరిస్థితి కాలంలో లాభాలు కూడతీసుకోమని తెలుపుతూ కేంద్ర ఆహార వ్యవసాయ మంత్రి శ్రీ పాటిల్ కు దేశంలోని అనేక చోట్లనుంచి, వర్తకుల వద్దనుంచి తంతి వార్తలు వస్తున్నాయి.

రక్షణ నిధికి విరాళాలు

పారిశ్రామికులు జాతీయ రక్షణనిధికి విరివిగా విరాళాలు కూడా యిస్తున్నారు, బిర్లా వర్గం 50 లక్షల రూపాయలు, టాటా వర్గం 30 లక్షలూ, లక్ష్మీషెల్ చమురు కంపెనీ 20లక్షలు, శరభాయ్ వర్గం 19 లక్షలు ఏస్కోట్ 10 లక్షల రూపాయల విరాళాలను ప్రకటించాయి.

పారిశ్రామిక శాంతి

అత్యవసర పరిస్థితిలో పారిశ్రామిక శాంతిని పాటిస్తామనిన్యూఢిల్లీలోజరిగిన త్రైపాక్షిక సమావేశం హామీ యిచ్చింది. భారత వాణిజ్యపారిశ్రామిక మండలుల సమాఖ్య అఖిలభారత యజమానుల సమాఖ్య, పారిశ్రామిక యజమానుల అఖిలభారతసంస్థ, అఖిలభారత ఉద్యోగార్థుల సంస్థ, భారత జాతీయట్రేడు యూనియను కాంగ్రెసు, హిందుస్తాన్ మజ్దూర్ సభ, సంయుక్త ట్రేడు యూనియను కాంగ్రెసు, ప్రతినిధులు, ఈ సమావేశంలో పాల్గొన్నారు. వరు ఉత్పత్తి పరిస్థితుల నిర్వహణలో జాప్యంగాని, వాటిని నిలిపివేయడంగాని జరగదని యజమానులూ, కార్మికులు నిర్ణయించుకున్నారు.

మార్మగోవాలోని రేవు కార్మికులు రైల్వే కార్మికులూ సుమారు 7,000 మంది కర్నాటకలో అల్లరులో సమ్మె ప్రారంభిస్తామన్నారు. కాని ప్రధానమంత్రి విజ్ఞప్తిపై వారు ఆ ప్రయత్నం విరమించుకున్నారు.

ఈఅత్యవసర సమయంలో వర్తకులు, పారిశ్రామికులు రక్షణకృషికి విశేషంగా తోడ్పడుతున్నారు.

రాజమండ్రి యువజన కాంగ్రెస్ కృషి

రాజమండ్రి, జనవరి 8

నాగదేవి సినీమా హాలులో జిల్లా పట్టణ యువజన కాంగ్రెసువారి అధ్యక్షుడు శ్రీ రుద్రరాజు రామలింగరాజు అధ్యక్షతన 8వ తేదీన సభ జరిగింది.

అధ్యక్షులు తమప్రసంగంలో చైనా యుద్ధం చిన్నదికాదు. ఆదేశం నీతిన్యాయాలు లేక సామ్రాజ్యవిస్తరణ దాహంతో తన ప్రజల కడుపుమాడ్చి యుద్ధసన్నాహాలు చేస్తోంది. నెహ్రూ వంటి నాయకుడు యావత్ప్రపంచంలో లేడు. సామ్రాజ్యకాంక్షకూడిన హిట్లర్ ఎట్లా నాశనమైనాడో అదేవిధంగా చైనా నాశనమై తీరుతుందన్నారు.

కర్నల్ రాజు ప్రసంగిస్తూ మనం దేశ రక్షణకు ఇతరులమీద ఆధారపడరాదు. 44 కోట్ల భారతీయులు ఏకమై ప్రభుత్వానికి అండగా ఉంటే ఏశక్తికూడ భారతదేశాన్ని జయించలేదని ఉద్ఘాటించారు.

యువజన కాంగ్రెసువారు ఇటివలి "లైటింగ్" చిత్రప్రదర్శన ద్వారా వచ్చిన సొమ్ము రు. 374-75 లు నాగదేవి టాకీస్ యజమానులు రు. 600-00 గాక సిగరెట్ బీడీ ప్యాకట్లు కొన్ని మంత్రికి ఇచ్చారు.

శ్రీయుతులు పాలాట అప్పారావు రాయపూడి రామకృష్ణ ప్రభృతులు ప్రసంగించారు.

శ్రీ పొన్నాడ వెంకట చలపతిరావు వందన సమర్పణ చేశారు.

బందరు సినీ ఉద్యోగుల సంఘం నమోదు

హైదరాబాద్, జనవరి 8

మచిలీపట్నం సినీ ఉద్యోగుల సంఘాన్ని 1926వ సం. పు భారత కార్మిక సంఘాల చట్టం క్రిందనమోదు చేశారు. దీని అధ్యక్ష. కార్యదర్శులుగా శ్రీయుతులు టి. వి. వి. సుబ్బరాయశాస్త్రి, ఎస్. వి. ఏ. ప్రసాదరావులు వ్యవహరిస్తున్నారు.

తేజోవంతమైన లైట్ హౌస్ ద్వారక వద్ద ఏర్పాటు

కేంద్రమంత్రి రాజబహదూర్ ప్రారంభోత్సవం

జామ్‌నగర్, జనవరి 8 (పి. టి. ఐ)

భారతదేశ పశ్చిమతీరంలో కెల్లా అత్యంత తేజోవంతమైన లైట్ హౌస్‌కు కేంద్ర పౌరవాణిజ్యమంత్రి శ్రీ రాజ్ బహదూర్ నేడు ప్రారంభోత్సవం జరిపారు.

సుప్రసిద్ధమైన ద్వారకాధీశుని దేవాలయానికి మైలు దూరంలో 120 అడుగుల ఎత్తయిన గోపురంపై అమర్చిన, 35 కిలోవాట్ల దీపం 20 లక్షల కేండిల్ లైట్, 49 కిలోమీటర్ల దూరంవరకు కాంతి పుంజాలను ప్రసరిస్తూతీరానికి చేరుకొనే నౌకలకు మార్గం సూచిస్తూ ఉంటుంది.

తృతీయ పరిశ్రమశాఖాలంలో సుమారు 8 కోట్ల రూపాయల ఖర్చుతో 48 లైట్ హౌస్‌లను అత్యంత ఆధునిక సౌకర్యాలతో నిర్మించనున్నట్టు శ్రీ రాజ్‌బహదూర్ ప్రకటించారు.

మద్రాసులో వర్తకమండలి సమావేశం

న్యూఢిల్లీ, జనవరి 8

వర్తకమండలి వచ్చేనెలమార్చి సమావేశం యీ నెల 19 వ తేదీన మద్రాసులో జరుగుతుంది. అంతర్జాతీయ వర్తకమంత్రి మనూభాయిషా యీ సమావేశానికి అధ్యక్షత వహిస్తారు.

1962 ఏప్రిల్ నుంచి నవంబరు వరకూ భారతదేశపు ఎగుమతులు సమీక్షించబడుతాయి. తోళ్లూ, చర్మాలూ, తోలువస్తువులూ, పొగాకు, చేనేత వస్త్రాలూ రసాయనికాలూ, ఇంజనీరింగు సామగ్రి-యీమొదలైన సరుకుల ఎగుమతులనుగురించి కూడా ఆ సమావేశం పరిశీలిస్తుంది.

మద్రాసు, కొచ్చిన్, విశాఖపట్టణం మంగళూరు, రేవుల నిర్వహణ తదితర చిన్నరకం మధ్యరకం రేవుల నిర్వహణను కూడాయీసమావేశంపరిశీలిస్తుంది

సమితి శిశు సంక్షేమ నిధి నుండి ఇండియాకు 16లక్షల డాలర్లు లభ్యం

ఐక్యరాజ్య సమితి, న్యూయార్క్, జనవరి 7 (రాయిటర్)

ఐక్యరాజ్యసమితి అంతర్జాతీయ శిశు సంక్షేమనిధి మంచి భారతదేశం గత సంవత్సర కాలంలో 16 లక్ష డాలర్లు పొందినట్టు నేడిక్కడ వెలువడిన సమీక్షవల్ల తెలుస్తున్నది.

ఆసియా అంతటినీ జయించాలనే చైనా ఎత్తుగడ

వాషింగ్టన్ పోస్టు వ్యాసం

న్యూఢిల్లీ, జనవరి 8

"వాషింగ్టన్ పోస్ట్" అనే పత్రిక చైనా సామ్రాజ్యతత్వం అనే శీర్షికక్రింద ఒక వ్యాసంలో చైనా భారతదేశం జయించాలని. భారతదేశంపై దురాక్రమణ జరిపి, తన పరిపాలన క్రిందలేని ప్రతి ఇతర రాజ్యాంగ చట్టబద్ధమైన ప్రభుత్వాన్నీ కూలద్రోయాలనీ సంకల్పించిందని వ్రాసింది. ఈ వ్యాసంలో పెకింగ్‌కు చెందిన పీపుల్సు డైలీ పత్రిక డిసెంబరు 31 వ తేదీనాటి సంపాదకీయం చదివితే భారత ఉత్తర సరిహద్దు ప్రాంతంలో సంప్రదింపుల ద్వారా శాంతి సాధించ వచ్చునేమో అన్న కించిదాశాభావం కూడా యథాతథమవుతుందనీ, భారత ప్రభుత్వాన్ని కూలద్రోయడానికి, ఈ ఉపఖండాన్ని లొంగదీసుకోడానికి చైనా పూనుకొందని వ్రాసింది.

యుద్ధ విరమణ తాత్కాలికం

"దిపోస్టు" అనే మరో పత్రిక చైనా సామ్రాజ్య విస్తరణ తత్వాన్ని మరచిపోలేదు. అది ప్రకటించిన యుద్ధ విరమణను భారతదేశం నిజంగా విషాదకరమైన పరిస్థితిపై ఎదుర్కొనవలసి వస్తుందనీ. చైనా సామ్రాజ్యతత్వంమూలంగా కమ్యూనిస్టుచైనా పొరుగుదేశాలన్నింటికీ ప్రమాదం ఏర్పడిందనీ, కమ్యూనిస్టేతర ప్రాంతాలన్నింటినీ కూడా సంఘవ్యతిరేక తత్వం ప్రబలిన ప్రాంతాలుగా చైనా పరిగణిస్తుందనీ, అటువంటి ప్రాంతాల ప్రభుత్వాలపై యుద్ధం ప్రకటించడం హానికరమే కాకుండా తప్పనిసరి అనికూడా చైనా భావిస్తుందనీ, తన సరిహద్దునగల ప్రతి దేశానికీ చైనా "విముక్తి" కల్పించడానికి పూనుకొంటుందనీ వివరించింది.

పెకింగ్ యుద్ధోన్మాదం

మార్స్‌ఫీల్డ్‌మన్ "పెకింగ్ సంపాదకీయం" అన్న శీర్షికక్రింద వ్రాసిన ఒక వ్యాసాన్ని కూడా ఈ పత్రిక ప్రముఖంగా ప్రచురించింది. విస్పష్టంగా చెప్పవేదేం అన్నట్లుగా చైనా నాయకులు చెప్పిందే పరిణతి చెందిన కమ్యూనిస్టు సిద్ధాంతం అనివారు అనుకొంటున్నారనీ, కమ్యూనిజం సూత్రాలకు పెకింగ్ పెద్దలుచేప్పే భాష్యంముందు 1917 నుంచీ సోవియెట్ యూనియన్ సాధించినవిజయాలన్నీ చిత్తుఅన్నట్లు వారిధోరణి ఉందనీ అ వ్యాసకర్త పేర్కొన్నారు.

చైనా సిద్ధాంతాలు నాగర కతమ నిర్మాణించే ఉత్తమ సాధనాలని కూడా ఆయన అభివర్ణించారు.

గ్రామీణ నీటి సరఫరా పథకాలు

హైదరాబాదు, జనవరి 8

ఇప్పటివరకు ఆరోగ్య గృహనిర్మాణ మునిసిపల్ పరిపాలనా శాఖచూస్తున్న "గ్రామీణ నీటిసరఫరా" విషయాలను రక్షణమే ప్రధానాశిక. స్థానిక పరిపాలనా శాఖకు మార్చబడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిశ్చయించింది. పై పథకం క్రింద చేపట్టిన కార్యక్రమాలపై స్థానిక పరిపాలనాశాఖ చీఫ్ ఇంజనీరు అధ్యక్షత వహిస్తారు,

జాతీయ గ్రామీణ నీటి సరఫరా. పారిశుద్ధ్య పథకాలకు సంబంధించిన అసంపూర్ణ (స్పిల్ ఓవర్) పథకాల వాటి ముగింపుదశలో శాఖలో మార్పుడం వాంఛనీయంకాదు కాబట్టి ఇక మీదట కూడా ప్రజారోగ్యశాఖ చీఫ్ ఇంజనీరు అధీనంలోనే నిర్వహించబడతాయి.

సత్యాన్వేషణ చరిత్ర పరిశోధనకు ప్రాణంవంటిది

అఖిల భారత తెలుగు రచయితల మహాసభలో ప్రముఖుల ఉద్బోధ

(ఆంధ్రభూమి విలేకరి)

రాజమండ్రి, జనవరి 8

అఖిల భారత తెలుగు రచయిత మహాసభయొక్క సాంస్కృతిక, చారిత్రిక వైజ్ఞానిక సభ ఆదివారం శ్రీ ఓరుగంటి రామచంద్రయ్య అధ్యక్షతను జరిగింది. శాలికలు, దేశమును ప్రేమించుమన్నా, అనే గేయమును వీణ సహవాద్యంతో గానం చేశారు.

అధ్యక్షులు తమ ప్రసంగంలో చరిత్ర పరిశోధనలో శ్రీ కొమరాజు లక్ష్మణరావు-శ్రీ చిలుకూరి వీరభద్రరావు-మల్లంపల్లి సోమశేఖరశర్మ గారలు చిరస్మరణీయు లన్నారు. రచనలు చేయువారు తాము చేసిన రచనలలోని ఆదర్శంతో జీవించితే అది శాశ్వతంగా సమాజానికి అనుసరణీయము ఈ మహాపురుషుల ముగురి జీవితాలూ అట్టి ఘనతకు చెందిన వన్నారు. చరిత్రకారుడు చాల శీలవంతుడై యుండాలి లేకపోతే చరిత్ర వ్రాయలేడన్నారు.

జీవితానికి రసము సంపాదించిపెట్టేవి సంస్కృతములు ఎన్నో రచనలు శాస్త్రీయమైనవి వచ్చాయి. శ్రీయుతులు కాళీపట్నం రాందయ్య, వసంతరావు వెంకటరావుగారలు ఇట్టి రచనలు గావించారు. దేశీవాఙ్మయాలూ జానపద గేయాలూ అయా మాండలిక పదాలతో సమకూర్చబడినవి. భాషా సౌలభ్యంగా వుండాలి.సామాన్యునికిఅర్థమయేలాగున వుండాలన్నారు.

విద్యకు సంబంధించి నంతవరకు ముఖ్యంగా వచనం సులోధకంగా వుండాలి. మనపూర్వులు లెక్కలుకూడ పద్యములలో చెప్పారు. కావ్యం-గేయం మొదలైనవన్నీ యీనాడు ప్రజలందరికీ సన్నిహితంగా వుండేందుకు వీలుగా చాలమంది రచిస్తున్నారన్నారు.

శ్రీ శాళ్ళబండి సుబ్బారావు ప్రసంగిస్తూ దరిద్రపరిశోధనకుస్వీకరించిన తాళ పత్రములూ - శాసనములూ యితర సామాగ్రి హైదరాబాదు సభలో ప్రదర్శన రూపకంగా ఏర్పాటు చేసి వున్నారు. ఆంధ్రి ఇతిహాస పరిశోధన మండలి స్థాపవాది చరిత్రి వివరించారు. తమ సంఘానికి ఉదారంగా కాటి ఆకు గ్రంథములూ — శ్రీ మత్రి శాసనములూ యిచ్చిన వారి వివరములు తెల్పారు. 85 శామ్రిశాసనములు గుత్తులూ, 3000 వాణెములూ వున్నాయన్నారు. ఆర్థికంగా పటిష్ఠంగా లేనందువల్ల ఎక్కువ పని చేయ లేకపోయామన్నారు. పట్టభద్రులు పరిశోధనయందాసక్తి గల వారు తమ సంస్థలో అవసి చేయవచ్చు విజ్ఞప్తి చేశారు.

శ్రీ వి. వి. నరసింహారావు బాల గేయాల రచన ఫక్కీలో ప్రసంగించారు బాలల సాహిత్యంలోని గేయాలుపాడి. ఆ సాహిత్యంపై సంస్కృతిపై ప్రసంగించారు. ఎవడే పాడు చైనా వాడు మనమీద దండెత్తాడు" అనే గేయాన్ని గానం చేశారు.

సభానిర్వాహకులు మంత్రి గోపాల రెడ్డి ద్వారా వేదిక ప్రత్యేకాలంకరణ చేసిన శ్రీ ఆళవు నాగరాజుకు రజత ఫలకం బహుకరించారు.

శ్రీ కె యస్ సుబ్రహ్మణ్యం పువన్న పిన్తూ తెలుగు పత్రికారచయితల చరిత్ర నలకూ ప్రచురించే పత్రికలకూ వుండే యిబ్బందులు వివరించారు తెలుగులో పత్రికలు19వ శతాబ్దంలో ప్రారంభింపబడాయనిపత్రికాచరిత్ర సమీక్షించారు. పత్రికా ప్రచురణలో వుండే సాధక బాధకాలు వివరించారు.

శ్రీ కె. సుబ్బరామప్ప (మైసూరు విశ్వ విద్యాలయ ఆంధ్రభాషాప్రధానాచార్యులు ప్రసంగిస్తూ కన్నడ ఆది కవి (పంపకవి) భారతము- నన్నయ భారతం నమీక్షించి వక్తవ్యాం చదివారు. తెలుగుభాష తెలిసి సన్నిహిత్వం కల్గియున్న వాడు "పంపకవి" అన్నారు. తెలుగు కన్నడుల ఆచారములో విపిలో సన్నిహితత్వం సామాజికంగా పోల్చి వివులికరించారు.

శ్రీ గోవరాజు లవణం ప్రసంగిస్తూ బాల సాహిత్యం అంటే బాలలు వ్రాసేది 2 బాలల గురించి బాల్యం గురించి 3 పిల్లల కొరకు వ్రాసేదన్నారు. చిక్కులు యీ మూడ వరకంలో నేవస్తున్నవన్నారు. పిల్లలకు ఎక్కువ భావాలు చెప్పకూడదనేవారు కాని కొందరున్నారు. కాని కొందరి పిల్లలకు ఇప్పటి రాజకీయ జ్ఞానం విశేషంగా వుంటున్నది. కనుక వారికి భావాలు చెప్పటంలో లోపంలేదు, మనం ప్రశ్నలు వేసి వారి చేత సమాధానం చేప్పేవిధంగా విజ్ఞాన పాఠాలు చెప్పాలన్నారు.

శ్రీ సామవేదం జానకీరామశర్మ ప్రసంగిస్తూ పూర్వంవలెనాక ఇప్పుడూ వ్రాయడం చదవడం నేర్చిన వారు ఎక్కువ వున్నారు కనుక అట్టి వారికి అర్థమయే వాడుక భాషలో గ్రంథ రచన అన్నివిషయాలపైన - మన సంస్కృతి చరిత్రలపైన సాగిస్తే ఎంతో ప్రజోపకారంగా వుంటుందన్నారు. వాడుకభాషను గ్రామ్యంగా అపార్థం చేసుకోవద్దన్నారు.

శ్రీ నేదునూరి గంగాధరం ప్రసంగిస్తూ మన జానపద గేయాలలో ఎంతో చరిత్ర ఆరోజులలో నెలకొని వున్న సంగతి చెల్లడించే విజ్ఞానమెంతో వున్నదని వివరించారు,

సభల నిర్వహణ సంఘ కార్యదర్శి శ్రీ పోతుకూచి సూర్యనారాయణ సభలు జయప్రదం కావాలని కోరుతూ వచ్చిన సందేశాలు చదివారు.

డాక్టరు ఓరుగంటి రామచంద్రయ్య ఉపన్యాసకుల ప్రసంగాలన్నీ సమీక్షించి తమ తుది వక్కులు చెప్పారు.

శ్రీమతి హీరాధర జగన్మోహనరావు సభల నిర్వహణ గూర్చి వివరించినపిదప శ్రీ పోతుకూచి సూర్యనారాయణ మూర్తి వందన సమర్పణ చేశారు.

శ్రీ భమిడిపాటి రాధాకృష్ణ రచించిన కీర్తి శేషులు నాటక ప్రజాసు రంజకముగా ప్రదర్శింపబడింది.

మూడు రోజుల అఖిల భారత తెలుగు రచయితల ద్వితీయమహాసభలు నేటితో ముగిసాయి.

కలకత్తాకు (శ్రీ) చవాన్ రాక

కలకత్తా, జనవరి 8

రక్షణమంత్రి శ్రీ వై. బి. చవాన్, యుద్ధ తంత్ర కార్యాలయాధ్యక్షుడు జనరల్ చౌదరి నేటి మధ్యాహ్నం ఏరిగురిమండి ఇక్కడికి విమానంలో వచ్చారు.

గ్రామీణ వలంటీర్ పథకంపై చర్చలు

నిజామాబాదు, జనవరి 8

నిజామాబాదు జిల్లా పరిషత్తు నేడిక్కడ సమావేశమై గ్రామీణ వలంటీర్ దళాల నిర్మాణంలోని వివిధ అంశాలను గురించి చర్చించారు.

గ్రామీణబాలంటీరుదళం నిర్వహణ డిఫెన్స్‌లేబర్ బ్యాంకుల స్థాపనకు సంబంధించిన వివరాలను కలెక్టర్ పభ్యులకు అంద జేశారు. ఉత్పత్తి,ప్రచారంగ్రామ రక్షణకు సంబంధించినయేపనులపై నా చేయడానికి ఈ దళ సభ్యులు సిద్ధంగా ఉండాలి ప్రారంభంలో వీరికి కొద్ది వారాల పాటు వ్యాయామ శిక్షణను ఇస్తారు. తరువాత వారానికి ఒకసారి ఈ శిక్షణను ఆయా దళాలకు చెందిన దళాధిపతులు ఇస్తారు. ఈ కార్యక్రమాన్ని అమలుజరిపేటందుకుజిల్లాస్థాయిలో సమావేశం జరిగింది. దీని తరువాత పంచాయితీ సమితులు పౌర రక్షణ కమిటీల ప్రత్యేక సమావేశాలు ఈ నెల 11వ తేదీన జరుగుతవి. పర్‌వంచల ప్రత్యేక సమావేశాలను ఈ నెల 16వ తేదీన యేర్పాటు చేయుటకు నిర్ణయించారు. దళాధిపతుల యెన్నిక ఈ నెల 17వ తేదీన జరుగుతుంది గ్రామ సేవకుల సర్కిల్ స్థాయిలో ఒక అత్యవసర కమిటీని యేర్పాటు చేసేందుకై అదేరోజున పంచాయితీ సమితులు సమావేశమౌతాయి ఎన్నికైన దళాధిపతులకు ఈ నెల 19వ తేదీ నుండి 24 వరకు శిక్షణ ఇస్తారని, గ్రామవాలంటీర్ దళం డిఫెన్స్ లేబర్ బ్యాంకుల స్థాపన కార్యక్రమాలకు రిపబ్లిక్ దినోత్సవం నాడు జిల్లా అంతా గ్రామసభ సమావేశాలలో ప్రారంభోత్సవం జరిపించుటకు నిర్ణయం తీసుకోనైనది. గ్రామ వాలంటేర్ దళాలకు ఈ నెల 27వ తేదీ నుండి శిక్షణ ఇవ్వటం ప్రారంభం కాగలదని కలెక్టరు తెలిపారు.

జిల్లాలో ఈ నెలలో రాష్ట్ర గవర్నరు పర్యటనను పురస్కరించుకొని కనీసం 2 లక్షల రూపాయలను రక్షణ నిధికిగాను సేకరించాలని కలెక్టరు కోరగా పంచాయితీ సమితుల అధ్యక్షులందరు ప్రతి సమితి నుండి కనీసం 20 వేల రొక్కాన్ని గవర్నరుకు సమర్పించడం అమితోత్సాహంతో అంగీకరించారు. గవర్నరు పర్యటనను పురస్కరించుకొని ఈ నెల 16 వ తేదీన నిజామాబాదు పట్టణంలోని నిర్మలిపల్లి గదిలో ఒక పృత్యర్థిదర్శనం ఏర్పాటు చేయబడునుందని, ప్రఖ్యాతి సినిమా నర్తకి కుమారి కమలాలక్ష్మణ్ అట్టి ప్రదర్శనానికి ఇవ్వబోతుందని ఈ ప్రదర్శనాని వచ్చిన డబ్బు రక్షణనిధికి సమర్పించబడుతుందని కావున సహృదయంతో ఆ ప్రదర్శనాన్ని విజయవంతం చేయాలని సమావేశమైన సభ్యులను కలక్టరుకోరారు.

ప్రొఫెసర్ జార్జిహాట్లిన్ ఇండియా సందర్శన

న్యూఢిల్లీ, జనవరి 8

ప్రొఫెసర్ జార్జి ఇ. జి. హాట్లిన్ ఆయన సతిమణి వేరాప్రొఫెసర్ మూడు వారాలపాటు భారత దేశంలో పర్యటించేనిమిత్తం జనవరి 11 వ తేదీన బొంబాయికిరానున్నారు. వీరు జనవరి మాసాంతంవరకు భారత దేశంలో ఉంటారు. ఈ పర్యటన కార్యక్రమంవైజ్ఞానిక పరిశోధన, సాంస్కృతిక వ్యవహారాల మంత్రిత్వశాఖ శాలూకు సాంస్కృతిక కార్యకలాపాల కార్యక్రమం క్రింద ఏర్పాటు చేయబడింది.

రాజకీయ చరిత్రపండితుడుగా ప్రొఫెసర్ హాట్లిన్ అంతర్జాతీయఖ్యాతి వార్జించారు. ఆయన విస్కాన్సిన్.అమెరికా సేనడాలోని అనేక విశ్వ విద్యాలయాలలో రాజకీయ శాస్త్రంలో ప్రొఫెసరుగా ఉన్నారు. రాజకీయ శాస్త్రం వాణిజ్యం. సాంఘికశాస్త్రాలపై ఆయన గ్రంథాలు రచించారు, ఆయన సతిమణి శ్రీమతి వేరా బ్రిట్టెయిన్ కూడాకవుప్రసిద్ధ రచయిత, రాజకీయవేత్త. ఆవిడ కూడా అనేక సాహిత్య, రాజకీయ గ్రంథాలు రచించింది, వీరు ఇద్దరూ కూడా భారతీయ వ్యవహారాల పట్ల అత్యంత ఆసక్తి కనబరుస్తూ వచ్చారు.

ఆచార్య జార్జి హాట్లిన్‌కో బొంబాయి, కలకత్తా, ఢిల్లీ నగరాలలో ప్రసంగిస్తారు, జనవరి 28 వ తేదీన ఢిల్లీలో ఆజాద్ భవనంలో ఆయన "స్వదేశీ పరిపాలన-స్వాతంత్ర్యం" అనే విషయంపై ప్రసంగిస్తారు, జనవరి 22వ తేదీన అఖిల భారత మహిళా మహాసభ అధ్యక్షురాలు జరిగే సమావేశంలో శ్రీమతి వేరా బ్రిటెయిన్ ప్రసంగిస్తారు.

ముఖ్య మంత్రి పర్యటన

హైదరాబాద, జనవరి 8

ముఖ్యమంత్రి శ్రీ నీలంసంజీవరెడ్డి జనవరి 17 వ తేదీ ఉదయం 9 గం.లకు హైదరాబాదు నుంచి బయలుదేరి ఆదిలాబాదు వెళ్తారు. అచ్చటబహిరంగసభలో ఉపన్యసిస్తారు. కల్వకుర్తి, ఆమనగల్ రక్షణ సంఘాల సభ్యులను కలుసు కుంటారు, అచ్చటినుంచి మధ్యాహ్నం పాలెం వెళ్లి జిల్లాకులరక్షణ సంఘాల సభ్యులనుకలుసుకుంటారు. అచ్చట నుంచి వనపర్తి వెళ్లి వనపర్తి, అడ్డకల్, వనపూర్ జిల్లాకుల రక్షణసంఘాల సభ్యుల సమావేశంలో ప్రసంగిస్తారు. ఆ సాయంకాలానికి మహబూబ్ నగరంచేరుకొని బహిరంగ సభలో ఉపన్యసిస్తారు. జిల్లా రక్షణ సంఘం సభ్యులను కలుసుకుంటారు. అదే రోజు రాత్రి 11-30 గంటలకు రాజధానికి తిరిగివస్తారు.

ఎకైనాక్ శాఖ మంత్రి

రాష్ట్రఎకైనాక్. మద్యనిషేధ శాఖల మంత్రి శ్రీ ఎ. ఆర్. అప్పారావు జనవరి 9 వ తేదీ ఉదయం 9 గంటలకు హైదరాబాదు నుంచి బయలుదేరి సాహితీసమితి ఉత్సవానికి హాజరయ్యే నిమిత్తం విజయవుర్రి వెళ్తారు. మర్నాడు రాత్రి హైదరాబాదుకు తిరిగివస్తారు.

సహేతుక పద్ధతిలో వివాదాల పరిష్కారం

ప్రాక్ పశ్చిమ రాజ్యాలకు సమితిలో రష్యా నూతన ప్రతినిధి విజ్ఞప్తి

ఐక్యరాజ్యసమితి, న్యూయార్క్, జనవరి 8

ప్రాక్, పశ్చిమ రాజ్యాల మధ్య వివాదాలను సహేతుకంగా పరిష్కరించుకోవాలని, సమితిలో రష్యా నూతన ప్రతినిధి నికొలాయ్ ఫెడొరెంకో నేడు విజ్ఞప్తి చేసారు. ఇటీవలి క్యూబా విషమ ఘట్టాన్ని పరిష్కరించడంలో తమ అనుభవాన్నిదృష్టిలో ఉంచుకుని సమరసపరిష్కార సాధనలో పాక్ పశ్చిమకూటాలు రెండూ ముందంజ వేయాలని ఆయన సూచించారు.

సమితి సెక్రటరీ జనరల్ ఉథాంట్‌కు తన పరిచయ వాక్యాలు సమర్పించిన పిదప, పత్రికా విలేకరుల గోష్ఠిలో మాట్లాడుతూ ఆయన పై విధంగా అన్నారు.

1962 లో 320 ఫిల్ములకు ఆమోదం

న్యూఢిల్లీ, జనవరి 8

1961 లో కంటె 1962 వ సంవత్సరంలో ఎక్కువ కథాత్మక ఫిల్ములు తీశారు. 1962 లో భారత దేశంలో ఇంగ్లీషులో తీసిన వాటుగు కథాత్మక ఫిల్ములతో సహా మొత్తం 320 కథాత్మక ఫిల్ములు తీయబడినాయి, ఈ ఫిల్ములు ప్రజలలో ప్రదర్శించడానికి కేంద్ర సెన్సార్ బోర్డు వీటిని సర్టిఫై చేసింది. 1961 లో 301 ఫీచరు ఫిల్ములు మాత్రమే తీశారు.వీటిలో 189ఫిల్ములు హిందీ ఉర్దూ, రాజస్థానీ భాషలలో తీయబడినాయి 1962 లో తీసిన 320 ఫిల్ములలో 99 ఫిల్ములు హిందీ, ఉర్దూ రాజస్థానీలో తీసినవి. మిగతావి ఇతర భాషలలో తీసినవి. తెలుగులో 48 ఫిల్ములు తీశారు,

1962 లో బొంబాయిలోని ఫిల్ము సెన్సార్ బోర్డు కార్యాలయం 125 భారతీయ ఫిల్ములు 284 దిగుమతి చేసుకొన్న ఫిల్ములను సర్టిఫై చేసింది. కలకత్తాలోని కార్యాలయం 47 భారతీయ ఫిల్ములను మద్రాసులోని కార్యాలయం 148 భారతీయ ఫిల్ములను సర్టిఫై చేశారు.

ఢిల్లీకి రాష్ట్రపతి పునరాగమనం

న్యూఢిల్లీ, జనవరి 8 (పి. టి. ఐ)

భువనేశ్వర్, విశాఖపట్టణం,మద్రాసులలో పర్యటన జరిపి రాష్ట్రపతిడాక్టర్ యస్. రాధాకృష్ణన్ నేడిక్కడకు తిరిగి వచ్చారు.

భూపాల పట్నంలో ఆశ్రమ విశ్వవిద్యాపరిషత్తు

(స్వకీయ విలేఖరి)

రాజమండ్రి, జనవరి 8

ఈ జిల్లాలో ఏర్పడ్డ శ్రీ వేంకటేశ్వర భారతీయ విద్యాసీమకు వర్ష సభ్య సమావేశం. విన్న సాయంత్రం, యిక్కడకు 31 మైళ్ళదూరంలోవున్న-పెద్దాపురం శాలూకా "రాజపూడి" గ్రామంలో - కేంద్రప్రభుత్వ ఆరోగ్య శాఖ ఉప మంత్రి కర్నల్ డి యస్. రాజు అధ్యక్షతన జరిగింది.

జిల్లా కలెక్టరు డాక్టర్ రామకృష్ణ వేపా రాజమండ్రి పురపాలకాధ్యక్షులు శ్ర

ఆదర్శ హిందీ విద్యాలయ యాజమాన్యం, ఉపాధ్యాయుల మధ్య రాజీ

(ఆంధ్రభూమి విలేఖరి)
నిజామాబాద్ జనవరి 8

కొత్త జీతాల స్కేళ్ళ ప్రకారం వేతనాలను చెల్లించ నందుకు నిరసనగా నిజామాబాదు ఆదర్శ హిందీ విద్యాలయం మేనేజిమెంటువారు ఉపాధ్యాయులను తొలగిస్తున్నారాయిక్కడకు నిరసనగా ఉపాధ్యాయులు రేయి నిర్వహించిన సమ్మె మరియు నిరసన ప్రదర్శనము మేనేజిమెంటు ప్రతినిధులు శ్రీయుతులు బి. కిషన్‌లాల్ మదన్‌లాల్ గుప్తా ఉపాధ్యాయ ప్రతినిధులు శ్రీయుతులు రామచందర్ సింగ్, దీక్షితాచారి మధ్యజరిగిన ఒప్పందము వల్ల ప్రస్తుతానికి నిలిపివేయ బడ్డది.

ఉన్నత వర్గీయులైన విద్యావంతులు సైన్యంలో చేరాలి

పార్లమెంటు సభ్యుడు ముత్యాలరావు ఉద్బోధ

మహబూబ్‌నగర్, జనవరి. 8 (వి. ఎన్. ఎస్)

పార్లమెంటు సభ్యుడు శ్రీ జె. వి. ముత్యాలరావు ఈ నెల 8 నుండి 9వ తేదీలలో తమ నియోజకవర్గమైన మహబూబునగరులో పర్యటన సలిపి విద్యావంతులు, ముఖ్యంగా సమాజంలోని ఉన్నత వర్గాల వారు సైనిక దళాల్లో ప్రవేశించి రక్షణ కార్యాలలో తోడ్పడాలని వారు విజ్ఞప్తి చేశారు.

స్వాతంత్ర్య సమరంలో కొన్ని వర్గాలవారు మాత్రమే పాల్గొని త్యాగాలు చేశారు. కాని మనదేశంపై చైనా ఆరవిన దండయాత్ర వల్ల అందరికీ ప్రధాని నెహ్రూకు బలపరచి దేశాన్ని రక్షించుకొనే అవకాశం చిక్కిందని శ్రీ ముత్యాలరావు అన్నారు.

శ్రీ ముత్యాలరావు తమ పార్లమెంటు సభ్యత్వానికి రాజీనామా ఇచ్చి దేశపు సాయుధ బలాల్లో చేరదలచారు, వారి రాజీనామా ప్రతిపత్తువు ఆలోచనలో ఉన్నది. "విద్యావంతులు కేవలం నోటి మాటలతోగాక తాము బోధించుచున్న సిద్ధాంతాలకు కార్య రూపంలో ప్రదర్శించాలని" వారు తెలిపారు.

శ్రీ ముత్యాలరావు ధన్‌బాద్, కోల్గి, మర్కాలీ, హుస్నాబాద, మహబూబునగరు. పాడ్‌నగర్లలో అనేక మీటింగ్‌లు పాల్గొన్న బహిరంగ సభల్లో ఉపన్యసించారు,

మహబూబ్ నగరికు 7 మైళ్ళ దూరాన ఉన్న హుస్నాబాద అనేగ్రామంలో హరిజనులు శ్రీ ముత్యాలరావుకు మనంగా స్వాగతమిచ్చి వారు చేస్తున్న త్యాగంవల్ల చాల ఉత్సాహాన్ని కనబరచారు అచ్చటి వందయతి సభ్యుడొకడు వారికి "వీరతిలకాన్ని" అలంకరించాడు.

పాడ్ నగర్ సభలో మాట్లాడుతూ రైతులూ కూలీలూ దేశరక్షణకై త్యాగాలు చేయడానికి ముందుకు వస్తున్నారు. కాని ధనిక వర్గాలకు చెందినవారు కూడా తమ శక్తి కొలది దానం చేయాలసిన అవసర మున్నదని శ్రీ ముత్యాలరావు అన్నారు, పంజాబు వంటి చిన్న రాష్ట్రం ఎంతో ఎక్కువగా రక్షణనిధిని, పోగుచేస్తుధనమూ మనుష్య బలమూ వస్తువులూ దేశరక్షణ కొరకు ఇవ్వ గల్గినది ఇదే అంధ్ర ప్రదేశ్ కూడా భారతదేశంలో అన్నిటికన్నా పెద్దదై యుండినందున ఏ రాష్ట్రం కంటె చెవుక బడదనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు ఈ సమావేశానికి శ్రీ రామోదర రెడ్డి ఎం, ఎల్, ఏ అధ్యక్షత వహించారు.

అల్లాబాదు మహిళా కాంగ్రెస్ విరాళం

ప్రధాని శ్రీ నెహ్రూకు 1812 గ్రాముల బంగారం సమర్పణ

అలహాబాదు జనవరి 8 (పి. టి. ఐ)

జాతీయ రక్షణ నిధికి, అల్లాబాదు నగర మహిళా కాంగ్రెస్ కమిటీవారు నిన్న ఇక్కడ జరిగిన ఒక మహిళా సమావేశంలో 1812 గ్రాముల బంగారాన్ని ప్రధాని శ్రీ నెహ్రూకు సమర్పించారు.

మహిళా సహాయక్ సమితివారు 150 ఉన్ని స్వెట్లర్లు, 61 జతల మేజోళ్లు 62 జతల చేతితొడుగులు, 12 మఫ్లర్లు 81 దూది బంగీలు సైనికుల సహాయార్థం సమర్పించారు

కలరావల్ల ఆచనపల్లిలో మరణం

(స్వకీయ విలేఖరి)
నిజామాబాదు, జనవరి 8

బోధన్ తాలూకా ఆచన్‌పల్లి గ్రామంలో రాజయ్య అనే ఒక హరిజనుడు ఈ నెల 8వ తేదిన కలరా వ్యాధి వల్ల మరణించి నాడని పైవారం దిన తరువాత ప్రభుత్వ ఆరోగ్య శాఖవారు వచ్చి ఆ గ్రామ మంతటికి టీకాలు యిచ్చారని, బోధన్ వందయితీ సమితి ఉపాధ్యక్షులు శ్రీ పి. పాపారావు తెలిపారు.

"చైనా దురాక్రమణ"పై చిన్న పుస్తకం ప్రచురణ

అమ్మకం ద్వారా వచ్చిన డబ్బు రక్షణనిధికి విరాళం

హైదరాబాదు, జనవరి 8 (వి ఎన్ ఎస్.)

"చైనా దురాక్రమణ" అనే పేరుతో జేగంబజారులోని "హంస" వల్లి కేమన్సు వారు ఒక చిన్న పుస్తకాన్ని ప్రకటించారు శాసన సభ్యుడు శ్రీ వందేమాతరం రామచంద్రరావు, శ్రీ వీరభద్రరావు ఈ పుస్తకాన్ని రచించారు. ఐతిహాసిక దృక్పథంతో భారత దేశపు ఉత్తర సరిహద్దుల యథార్థమైన వర్ణన ఈ పుస్తకంలో ఉన్నది దీనిలో చైనావారి దురాశను స్పష్టం గావించారు. దిని వెల 60 నయాపైసలు.

"మన ముందు మనకింకా ప్రబలము విపరీతమైన ప్రమాదం సంభవించనున్నది. మనం శక్తి వంతులమై వారిని వెళ్ళనంపే వరకూ చైనావాడి మనకు ప్రమాదభయం ఉండనే ఉంటుంది. ఈ లక్ష్యాన్ని సాధించుటకు అనువుగా మన జాతీయ విధానాన్ని రూపొందించుకోవలసియున్నది మనకు 4వ కోట్ల ప్రజాబలం ఉన్నది 16 నుండి 50 ఏండ్ల వయఃపరిమితిలోని పురుషులు మన దేశంలో 8 కోటి మంది ఉన్నారు. వీరిలో మూడు కోట్ల మందిదాకా అవివాహితులు. అత్యవసర పరిస్థితిలో గూడా మనం రెండునుండిమూడు కోట్ల సైన్యాన్ని సిద్ధ పరచ గల్గుతాము. యుద్ధ నైపుణ్యంలో మన సైన్యాలు ఎవ్వరికీ తీసి పోయినట్టివి కావని ధృవపడింది మనకు మరి కొందరు అధికారులు మాత్రమే కావలసి యున్నారు ఈ విషయంలో జాప్యం పనికిరాదు. సాధ్యమయినంత త్వరలో ఇది జరగాల్సి ఉన్నది" అని ఆ పుస్తకంలో తెలిపారు,

ఈ పుస్తకాన్ని అమ్మినందువల్ల ప్రోగైన పైకాన్ని రక్షణ నిధికి సమర్పిస్తారు

బాలికల దేశభక్తి

అల్లాహాబాద్, జనవరి 8 (పి. టి ఐ)

ఇక్కడ ఆనందభవన్‌లో జరిగిన విద్యార్థుల సమావేశంలో ఒక బాలిక జాతీయ రక్షణ నిధికి విరాళంగా బంగారు చెవిపోగును ప్రధాన మంత్రి నెహ్రూకు అందజేసింది,

నల్లగొండలో గ్రామీణ వలంటీర్ దళ పథకం

నల్లగొండ, జనవరి 8

శ్రీ జి ఎస్ రెడ్డి అధ్యక్షతన నల్లగొండజిల్లా పరిషత్తు ఇటీవల ఇక్కడ సమావేశమైంది జనవరి 26 వ తేదీన గ్రామీణ వలంటీర్ దళ పథకాన్ని ప్రారంభించటానికి నిర్ణయించబడింది. ఆహారోత్పత్తిని గ్రామీణ రక్షణశక్తిని పెంచటమే ఈ పథకం ముఖ్యోద్దేశమని అధ్యక్షుడు శ్రీ జి ఎస్. రెడ్డి అన్నారు.

చైనా దురాక్రమణ తర్వాత ప్రజానీకంలో పెల్లుబికిన చైతన్యాన్ని సద్వినియోగ పరచటానికి గ్రామీణ వాలంటీర్ దళపథకం దోహదపరుస్తుందని శాసన పరిషత్తు సభ్యుడు శ్రీ ఎ లక్ష్మీ నరసింహారెడ్డి అన్నారు. జిల్లా పరిషత్తు గైకొన్న తీర్మానంలో మాతృదేశ రక్షణకై తమజీవితాలను త్యాగంచేసిన సైనికులకు శ్రద్ధాంజలి ఘటించారు. చైనా దురాక్రమణను ఖండించారు.

ఈ సమావేశంలో శ్రీయుతులు కె. రామకృష్ణారెడ్డి, ఆర్. రాజేశ్వరరావు ఎ.రామదేవరావు టి. కృష్ణారెడ్డి ప్రభృతులు ప్రసంగించారు.

కరీంనగరంలో రచయితల సమావేశం

కరీంనగరం, జనవరి 8 (వి.ఎన్.ఎస్)

కరీంనగరం పరిషత్తు శాఖా ఉపాధ్యాయ సంఘం సభాన ఏర్పాటైన ఉపాధ్యాయ సంఘ కార్యకర్తల శిబిరమూ, రెండు దినాలుగా జరుగుతున్న రచయితల సమావేశమూ నిన్నటితో సమాప్తమైనవి

శాసన మండలి సభ్యులు శ్రీ వి.పి. రామచారి రచయితల సమావేశానికి ప్రారంభోత్సవం కావించారు. శాసన సభ్యులు శ్రీ రామగోపాలరెడ్డి శ్రీ వి జగన్నాథాచార్యులు, శ్రీ జి సత్యనారాయణ. శ్రీ జ నార్దన రెడ్డి ప్రభృతి ప్రముఖ రచయితలు దీనిలో పాల్గొన్నారు,

దేశ రక్షణ కార్య క్రమాలను ప్రజాజాగరూకత చేసేందుకు పాటలూ, నాటకాలూ, బుర్రకథలూ మున్నగు వానిని ప్రకటించాలని మహాసభ తీర్మానించింది.

రక్షణ కార్యాలను సమీకరించుటలో ఉపాధ్యాయుల పాత్రను గూర్చి ఒక కార్యక్రమాన్నీ, జిల్లాలోని ఉపాధ్యాయుల కొరకు ముఖ్యంగా దేశంలోని అత్యవసర పరిస్థితి దృష్ట్యా ఒక ప్రవర్తనా నియమావళినీ కార్యకర్తల శిబిరం రూపొందించింది.

నిజామాబాదు జిల్లా స్టూడెంట్స్ యూనియన్ సమావేశం

(ఆంధ్రభూమి విలేఖరి)
నిజామాబాదు, జనవరి 8

నిజామాబాదు జిల్లా స్టూడెంట్సు యూనియన్ సర్వసభ్యసమావేశం యీ నెల 10వ తేదీన ఉదయం 11 గంటలకు స్థానిక మట్టిపర్వస్ హైస్కూలు (బ్రాంచి) భవనములో జరుగునని, అధ్యక్షుడు శ్రీ పి. సత్యనారాయణ ప్రకటిస్తున్నారు.

చిన్న తరహా పరిశ్రమల విస్తరణలో శిక్షణ

తరగతులకు శ్రీ ఎమ్. పి. పాయ్ ప్రారంభోత్సవం

హైదరాబాదు జనవరి 8

ఇక్కడ లఘు పారిశ్రామిక విస్తరణ శిక్షణ సంస్థ నిర్వహిస్తున్న రెండవ శిక్షణ తరగతులు నిన్న ప్రారంభమయ్యాయి. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వప్రధాన కార్యదర్శి శ్రీ ఎమ్. పి. పాయ్ యీ తరగతులకు ప్రారంభోత్సవం జరిపారు.

ఈ తరగతులలో తొలిసారిగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఉద్యోగులూ సింహళ ప్రభుత్వ ప్రతినిధి ఒకరు జేరారని యీ సంస్థ ప్రధాన డైరెక్టరు శ్రీ పి. నరసయ్య తెలియ జేశారు.

ఈ సంస్థగత ఒక సంవత్సరంలోనూ సాధించిన ప్రగతిపట్ల ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎమ్ పి, పాయ్ సంతృప్తి వ్యక్తపరిచారు. చిన్న తరహా పరిశ్రమలను అభివృద్ధి చేయడానికి చాలా అవకాశం వుందని ఆయన అభిప్రాయ పడారు

ఈ సంస్థలో ఫోర్డ్ ఫౌండేషన్ సలహాదారుగా వున్న డాక్టర్ జె ఇ. స్టెఫానెల్ యీ సంస్థలో రూపొందించబడిన కొత్త పద్ధతులను గురించి ప్రస్తావించారు. శ్రీ ఎన్. సంజీవన్ ధన్యవాదాలు సమర్పించారు.

మనిషికొక్క రూపాయి వసూలు చేయడానికి ఏలూరు కమిటీ నిర్ణయం

ఏలూరు జనవరి 8 (స్వ. వి)

ఏలూరు మ్యునిసిపాలిటీ స్థాయిలో నియమింపబడ్డ దేశరక్షణకు కమిటీ ఐదవ తేదీన మునిసిపాలిటీ అధ్యక్షులు శ్రీ నరహరిశెట్టి సూర్యనారాయణ అధ్యక్షతను సమావేశమై ఈ నెల 9 నుంచి సంక్రాంతి పండుగలు వెళ్లే వరకూ దేశరక్షణ నిధికి ఏలూరులో ప్రతి ఇంటికి వెళ్లి మనిషి ఒక్కింటికి ఒక రూపాయిచొప్పున వసూలు చేయడానికి నిర్ణయించుకున్నారు కమిటీ అంచనా ప్రకారం అధమం 50 వేలు వసూలు చేయగలమని ఆశాభావం వ్యక్తపరచారు. కమిటీ మెంబర్లు శ్రీయుతులు(1) ఎస్ వి కృష్ణాచారి డాక్టరు రాజశేఖరరావు. మాలే వెంకట నారాయణ (జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి). బొల్లుశ్రీ మేశ్వరరావు (పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు) మాధవరావు (తహసీల్ దారు). (డి సి టి. ఒ), ప్రేమచంద్ (మునిసిపల్ కమిషనర్) సమావేశములో పాల్గొన్నారు.

ఇండియాలో నార్మన్ కిపింగ్ పర్యటన

న్యూఢిల్లీ జనవరి 8

బ్రిటిష్ పరిశ్రమల సమాఖ్య డైరెక్టరు జనరల్ సర్ నార్మన్ కిపింగ్ జనవరి 6వ తేదీన ఢిల్లీకి వచ్చారు భారతదేశంలో తమసంస్థ సభ్యుల కార్యకలాపాలకు సంబంధించిన సమస్యలపై అధికారులతో మంతనాలు జరుపుతారు ప్రభుత్వ అధికారులతోనూ, పారిశ్రామికులతోనూ, వ్యాపారస్థులతోనూ చర్చలు జరిపి బ్రిటిష్ పరిశ్రమలకు నివేదికను సమర్పిస్తారు, 1957 లో ఒకసారి 1959లో మరొకసారి లోగడ భారతదేశానికి వచ్చారు సర్ నార్మన్. జనవరి 11న కలకత్తా వెళ్తారు. జనవరి 12న దుర్గాపూర్ జనవరి 16నమద్రాస్: జనవరి19లోంబాయ్ జనవరి 23న ఢిల్లీకి తిరిగి వెళ్తారు ఫిబ్రవరి 5న లండన్‌కు బయలుదేరి వెళ్తారు

వాణిజ్య మండలుల సమావేశంలో పాల్గొంటారు పారిశ్రామిక వేత్తలతోనూ వ్యాపారస్థులతోనూ మంతనాలు జరుపుతారు.

ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ ఆర్థిక మంత్రి శ్రీముర్రార్జీ దేశాయ్, అంతర్జాతీయ వాణిజ్యశాఖ మంత్రి శ్రీ మనూభాయ్‌షా వాణిజ్యం. పరిశ్రమల మంత్రి శ్రీ కె. సి. రెడ్డి. ఆర్థిక దేశ రక్షణ సమన్వయశాఖ మంత్రి శ్రీ టి టి. కృష్ణమాచారి, రక్షణ మంత్రి శ్రీ చవాన్, రక్షణ ఉత్పత్తి శాఖ మంత్రి శ్రీ రఘురామయ్య ప్రభృతులతో సంప్రతింపులు జరుపుతారు సర్ నార్మన్.

డాక్టర్ మూల్పూరి రంగయ్య కాలధర్మం

ఏలూరు, జనవరి 8 (స్వ. వి)

పశ్చిమ గోదావరి జిల్లాలో ప్రముఖ కాంగ్రెస్ మాజీలను ఎట్టి పరిస్థితులలోనూ విడవకుండ స్వార్థమనేది కొరనియకుండా, దేశ సేవచేసిన గాంధి మహాత్ముని నిజమైన అనుచరుడు శ్రీ డాక్టర్ మూల్పూరి రంగయ్య కాలధర్మం చేశారు. ఆయన వయస్సు 65 సంవత్సరాలు కొంత కాలం అస్వస్థతగా వుంటూ బదవతేదీ సాయంత్రం ఏలూరు హెడ్డుక్వార్టర్సు అస్పత్రిలో మరణించారు. వీరు రెండు పర్యాయములు పశ్చిమ గోదావరి జిల్లా నుండి రాష్ట్ర అసెంబ్లీ సభ్యులుగా ఎన్నుకోబడ్డారు.

వీరికి 7,8 సంవత్సరములు జిల్లాబోర్డు అధ్యక్షులుగా ఎన్నుకోబడి జిల్లా కౌంతయో సేవచేసి అసమానమైన కీర్తిగడించారు. ఆయన బహునిరాడంబరుడు.

ఆయన ఔదార్యమును సహాయ సంపత్తిని చవిచూచి ఆయన్ని మరువని వారెందరోగలరు. డాక్టరు వృత్తిలో ఉంటూ ధనాపేక్షతోకాక మానవసేవా దృష్టితో రోగులకు సేవచేసి వారు.

మహబూబాబాద్ తాలూకా ప్రజల రెండున్నర లక్షల విరాళం

(ఆంధ్రభూమి ప్రతినిధి)
వరంగల్, జనవరి 8

జాతీయరక్షణనిధికిమహబూబాబాదు తాలూకా ప్రజలు ఇంతవరకు రెండు లక్షల యాభై వేల రూపాయలకు పైగా విరాళ మిచ్చారని మహబూబాబాద్ తాలూకా కాంగ్రెసు సంఘం కార్యదర్శి, శాసన సభ్యుడూ అయిన శ్రీ జి. మల్లికార్జునరావు తెలియజేశారు. మరో 50 వేల రూపాయిలు విరాళంగా ఇచ్చేందుకు ఈ తాలూకా ప్రజలు ఉత్సాహం కన పరుస్తున్నారని ఆయన అన్నారు. ఈ జిల్లాలోని అన్ని తాలూకాలలో కెల్ల ఇక్కడే పెద్ద మొత్తం ధనం వసూలైనది. ఈ సేకరణ సందర్భంలో సహకరించిన వారందరికి ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. అత్యవసర పరిస్థితిఅంతమయ్యే వరకూ ప్రజలు విరాళా లివ్వటం కొనసాగించాలని శ్రీమల్లికార్జునరావు విజ్ఞప్తి చేశారు.

రక్షణనిధి సహాయార్థం నాట్య ప్రదర్శనలు

రాష్ట్రంలో ప్రసిద్ధ నర్తకి కుమారి కమల పర్యటన

హైదరాబాదు జనవరి 8.

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రజా రక్షణ సంఘం (వైజ్ఞానిక కార్యక్రమాలు) ఆహ్వానాన్ని పురస్కరించుకొని ప్రసిద్ధ నర్తకి (భారతనాట్యం) కుమారి కమల జాతీయరక్షణనిధి సహాయార్థం రాష్ట్రంలోమూడు నాట్యప్రదర్శనలివ్వడానికి అంగీకరించింది.

అందచందాలతో పాటు కళా కౌశలంలో సిద్ధహస్తురాలయినకుమారికమల ఆంధ్రప్రదేశ్‌కు దీర్ఘకాలం తరువాత వస్తున్నది కాల్యాంలోనే నాట్యకళలో ప్రావీణ్యత సంపాదించి కళారంగంలో "బేబి కమల"గా ఈమె ప్రసిద్ధిగాంచింది కుమారి కమల ఇటీవలె యూరోపులో పర్యటించి వచ్చింది. జనవరి 16.వ తేదీన నిజామాబాదులో కుమారికమల మొదటినాట్య ప్రదర్శన జరుగుతుంది ఆ ప్రదర్శనకు ఆంధ్రప్రదేశ్ గవర్నర్ జనరల్ ఎస్. ఎం. శ్రీనివాసన్ ప్రధాన అతిథిగా వుంటారు. జనవరి. 18.వ తేదీన మహబూబునగరంలోనూ జనవరి. 22 వ తేదిన గుంటూరుజిల్లాలోనుఈమెనాట్య ప్రదర్శనలు జరుగుతాయి

నగరంలో రెండు ఆత్మహత్యలు

(ఆంధ్రభూమి విశిష్టవిధి)
హైదరాబాదు, జనవరి 8,

ఈవారంలో నగరంలో రెండు ఆత్మహత్యలు జరిగినట్లు వార్తలు అందినవి.

తప్పి పోయినట్లుగా భావిస్తున్న గాంధియ్య అనే 30 సంవత్సరాల వ్యక్తి శనివారం గతఆదివారం నాడు ఉదయం ఛత్రీనాకా వద్ద ఒక బావిలో తేలుతూ ఉండగా కనుగొన్నారు.

శవాన్ని పోలీసులు బయటకు తీయించి పరీక్ష నిమిత్తం ఆస్పత్రికి పంపారు.

18 సంవత్సరముల వివాహితయువతి రామ్‌కోట్ వద్ద గల తన యింటికి ఎదురుగాఉన్న బావిలో దూకి ఆత్మహత్య చేసుకొన్నట్లు వార్త అందింది.

కుటుంబకలహాల కారణంగా ఆమె ఆదివారంనాడు ఉదయం బావిలో దూకిందని తెలుస్తున్నది.

దేశంలో బ్రిటిష్ ఉక్కు పరిశ్రమ నిపుణుల పర్యటన

న్యూఢిల్లీ, జనవరి 8

ఇండియన్ ఇనిస్టిటిట్యూట్ ఆఫ్ మెటల్స్ అండ్ది నేషనల్ మెటలర్జికల్ లాబోరేటరీ ఆహ్వానంపై లండన్‌లోని ఐరన్ అండ్ స్టీల్ ఇన్‌స్టిట్యూట్ సభ్యులు కొంతమంది భారత దేశానికి వస్తారు. జంషెడ్‌పూర్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ మెటల్స్ అండ్ ది నేషనల్ మెటలర్జికల్ లాబోరేటరీలో ఫిబ్రవరి 4 నుంచి 8 వరకూ జరిగే సదస్సులో పాల్గొంటారు. 74 ప్రతినిధులు లండన్‌లోని ఐరన్ అండ్‌స్టీల్ ఇన్‌స్టిటిట్యూట్ అధ్యక్షుడు శ్రీ ఎ యు.సి ఫెనిస్ నాయకత్వాన వస్తారు. ఈ సంస్థ 1867లో ఏర్పడినది-సంస్థ ప్రత్యేక సమావేశం అవుతుంది. భారత దేశంలోజరిగే సమావేశంకు ఫ్రాన్స్, జర్మనీ స్పెయిన్, బెల్జియమ్, నెదర్లెండ్స్ నుంచికూడా ప్రతినిధులువస్తారు.

వీరి పర్యటన జనవరి 20న ఢిల్లీలో ప్రారంభమవుతుంది. కొంతమంది ఆగ్రా, భిలాయ్. రుర్కెలా, బరహన్‌పూర్‌కు వెళ్తారు. రెండవజట్టు ఆజ్మీర్, జయపూర్, కాశీకి వెళ్తారు, రెండు జట్లూ ఫిబ్రవరి 8న దుర్గాపూర్ వెళ్తాయి.

ఈ సంస్థ సభ్యులు విదేశాలలో సమావేశం కావడం ఇదే మొదటి సారికాదు అమెరికాలో ఇది వరకు రెండు సమావేశాలు జరిపారు. ప్రత్యేక సమావేశం విదేశాలలో జరపడం మాత్రం ఇదే మొదటిసారి. ప్రధాన కార్యాలయం లండన్‌లో 1947 నుంచీ ఈ సంస్థ తరపున ఒక మాస పత్రిక వెలువడుతున్నది.

పెకింగ్ మాస్కోల విభేదాల సమస్య

బెర్లిన్ కమ్యూనిస్టుసమావేశంలో చర్చించ వచ్చని అమెరికా రాజకీయ పరిశీలకుల భావన

వాషింగ్టన్, జనవరి 8

పెకింగ్, మాస్కోల మధ్య పెరుగుతున్న విభేదాల సమస్య బెర్లిన్‌లో జరుగనున్న కమ్యూనిస్టు సమావేశంలో ప్రధాన చర్చ నీయాంశంగా ఉండగలదనీ, తమతమ రష్యా ప్రధాని కృశ్చేవ్ హోదాను కాగలరనీ ఇక్కడ అమెరికా రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.

ఏలూరులో వలంటీర్ దళ నిర్మాణానికి కమిటీ నియామకం

(ఆంధ్రభూమి ప్రతినిధి)
ఏలూరు. జనవరి 8

గ్రామీణవాలంటీర్లదళాలుఏర్పాటు చేసేనిమిత్తం జిల్లాస్థాయిలో జిల్లా కలెక్టరు శ్రీ జి.ఆర్, నాయరు ఒక సబ్ కమిటీని ఏర్పాటు చేశారు. ఆ కమిటీకి జిల్లా కలెక్టరు అధ్యక్షులుగాను జిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ అల్లూరి శాపినీడు ఉపాధ్యక్షులుగాను జిల్లా పరిషత్తు కార్యదర్శి కార్యదర్శిగాను జిల్లా పౌర సంబంధాల అధికారులతో కల్పుకొని ఇంకా 14 గురు జిల్లా అధికార్లు సభ్యులుగా ఉన్నారు, ఈ కమిటీ గ్రామీణ వాలంటీరు దళాల కార్యాక్రమాలను సమీక్షిస్తూంటారు. ఈ కమిటీ మొదటి సారిగా 9వ జనవరిన జిల్లా పరిషత్తు కార్యాలయంలో సమావేశమౌతుంది.

రక్షణనిధి నాటక ప్రదర్శనం

(స్వకీయ విలేకరి)
కర్నూలు, జనవరి 8

కర్నూలు నటరాజ నృత్యకళా నికేతనం వారు దేశ రక్షణనిధి సహాయార్థం నిన్నసాయంత్రం టౌనుహాలులో స్వీకారం, అను పేరుతో నాటకమును కర్నూలు జిల్లా కలెక్టరు శ్రీగురుదాస్ అధ్యక్షతన ప్రదర్శించారు. నట శేఖర శ్రీ పి.జి. సత్యనారాయణ కలెక్టరుగారు పురప్రముఖులకూ స్వాగతం తెలిపారు. శ్రీ ఉమా శంకరు కుమారి జయలక్ష్మి సూర్యకుమారి, యన్. గిరిజ, అమారాధ, పి. పద్మావతి, శారద తదితరులు యిందులో నటించారు. భరతనాట్య ప్రదర్శనము కూడా జరిగింది. పేకాంకిక పాత్రలను శ్రీయుతులు అదివారాయణ, శ్రీ కోటేశ్వరరావు పి. లక్ష్మీనరసయ్య మొదలగు వారు ధరించారు.

నాటకము ద్వారా రూ. 261-లను కలెక్టరుగారికి సమర్పించారు. ఉత్తర్వులు జారీచేయాలని మంత్రిని ప్రార్థించుచున్నాము. సభాలంలో పరపరా చేసి నట్లైతే దేశంలోని అత్యవసర పరిస్థితి ప్రయోజనాల కొరకు అధిక ఆహారోత్పత్తికి తోడ్పడినట్లుకాగలదు. పరివారును నాటకము ఈ వరకే ముగిసింది కాబట్టి వానికి ఎరువును వేసే కాలందాటక పూర్వమే ఈ ఎరువులను సరఫరాచేయాల్సిఉన్నది"

శక్తివంతమైన విస్తరణ కార్యక్రమం

న్యూఢిల్లీ, జనవరి 8

వంటల పుష్కత్తిని పెంపొందించే వివిధ ఆత్మనపర కార్యక్రమాలను అమలు జరపడానికి ఉజ్జ్వలమైన విస్తరణ కార్యక్రమం కాలూకు ప్రతి పాదనలను కేంద్ర ఆహార వ్యవసాయ మంత్రిత్వశాఖ పరిశీలిస్తున్నట్లు తెలుస్తున్నది. వ్యవసాయం, పశుపోషణలు రెండింటికి ఆకార్యక్రమం వర్తిస్తుంది.

కేంద్ర వ్యవసాయ మంత్రి డాక్టరు రామ్‌సుభాగ్ సింగ్ వేడిక్కడ విస్తరణశాఖ సిబ్బంది సమావేశంలో మాట్లాడుతూ, ఆ ప్రతి పాదనలు కేంద్ర మంత్రిత్వశాఖలోని పథకాల రచయితలకూ, పరిశోధకుల వంక్షలోని శాస్త్రవేత్తలూ రైతుల మధ్య పటిష్టమైన అనుబంధంగా వుంటుందనీ, అది పటిష్టంగా లేకపోతే అన్ని ప్రాజెక్టులూ దెబ్బతింటాయనీ అన్నారు. విస్తరణ కృషి బాహ్య ఆడంబరంతో కూడి వున్నది కాదని, రైతులోకంలోకి చొచ్చుకువెళ్ళి వారికి కావలసిన పదుపాయాలు సమకూర్చడమని రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో శక్తివంతమైన చర్యలు తీసుకోవాలని ఆయన చెప్పారు.

జాతీయరక్షణ నిధికై వడ్ల బస్తా వేలం

హైదరాబాదు, జనవరి 8

హుసేన్ ఆలమ్‌కు చెందిన శ్రీ మహంత్ పిరా జాబాదాన్ జాతీయ రక్షణ నిధికి ఒక వడ్ల బస్తా సమర్పించారు ఆయనఇచ్చిన వడ్లబస్తాను లడ్డీకాపుల్ వద్ద వున్న పశ్చిమ హైదరాబాదు తాలూకా తహశీల్దారు కార్యాలయంలోయీ నెల 16వ తేదీన ఉదయం 11 గంటలకు బహిరంగ వేలంలో అమ్మవానికి పెడతారు. దీనిని కొనదలిచిన వారు వేలంలో పాటపాడవచ్చు.

వినియోగదార్ల సహకార సంఘం పథకం సవరింపు

కేంద్రానికి సూచించినట్లు మంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి వెల్లడి

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాదు. జనవరి 8

పట్టణ ప్రాంతాలలో వినియోగదార్ల సహకార సంఘాల స్థాపనకై ఆంధ్రప్రదేశ్ రూపొందించిన పథకాన్ని సవరించాల్సిందని కేంద్ర ప్రభుత్వానికి సూచించామని రాష్ట్ర ఆర్థిక మంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి అన్నారు.

స్థాపించనున్న ఈ సంఘాలలో రుణ సౌకర్యాలకు కూడా వీలు కల్పించేందుకై పథకంలో కొన్ని మార్పులు అవసరమయినాయని. లేకపోయినట్లైతే ధబ్బు చలామణితో కూడుకొన్న ప్రాంతాలను అవి నిర్వహించలేవని ఆర్థిక మంత్రి అన్నారు.

ఆంధ్రలో ప్రవేశపెట్టిన నాన్ గజిటెడ్ ఉద్యోగుల వినిమయ సహకార సంఘాలకు పైసౌకర్యం కల్గించడం జరిగిందని అన్నారు.

రాష్ట్ర మంతటా ఈ సంఘాలు అభివృద్ధి చెందుతున్న తీరు పట్ల ఆయన సంతృప్తిని వెలిబుచ్చుతూ యస్ జి.ఓ లుతమశక్తి సామర్థ్యాలను ధారబోసి హృదయపూర్వకంగా ఈ పథక విజయానికి తోడ్పడుతున్నారని అన్నారు.

రాష్ట్రంలో నెలకొల్పనున్న సహకార వ్యవసాయ క్షేత్రాలను గురించి ప్రస్తావిస్తూ, ఈ విషయానికి సంబంధించిన చర్యలను గైకొంటున్నామని కాని ఈవిషయంలో తొందరపాటుగాని, నిర్లక్ష్యంగా గాని వ్యవహరించ లేమని అన్నారు.

ఆగిపోయిన రెండు ప్రసార ఉపగ్రహాలు

మళ్ళీ పని చేయించిన అమెరికన్ శాస్త్రవేత్తల ప్రతిభ

వాషింగ్టన్, జనవరి 8

పని చేయటం, ఆగిపోయిన రెండు అమెరికన్ ప్రసార ఉప గ్రహాలు మళ్ళీ నేడు పనిచేయడం ప్రారంభించి, అట్లాంటిక్ మహా సముద్రాని కిద్దరి మంచి అద్దరి దేశాలకు టెలివిజన్ ప్రసారాలను రిలే చేసనవి.

వీటిలో ఒకటి "టెలిస్టార్" ఉపగ్రహం ఇది నవంబరు 28 నుంచి రేడియేషన్ శాకిడికి దెబ్బతిని పని చేయటం మానివేసింది. దానిని శాస్త్రవేత్తలు వంకేశాల ద్వారా మరమత్తు చేసి, మళ్ళీ అమెరికా, పశ్చిమ ఐరోపా దేశాలమధ్య టెలివిజన్ ప్రసారాలను అప్పటికప్పుడు ప్రత్యక్షంగా రిలే చేయించారు.

రెండవది "రిలే" ఉపగ్రహం ఇది డిసెంబరు 13 న అంతరిక్షంలోకి ప్రయోగించబడింది. కాని బ్యాటరీల బలహీనత కారణంగా మొదటి నుంచి పని చేయలేదు. ఇప్పుడు దీనినికూడా పరిచేయగా ఒక పరీక్ష ప్రసారాన్ని అమెరికాలో యాండవర్ (మేన్ రాష్ట్రం) కేంద్రం ఫ్రాన్స్‌లోని స్లిమూర్ బార్ట్ కేంద్రాల మధ్య రిలే చేయగల్గింది.

రిలే ఉపగ్రహం అంట్లాటిక్ తీరం నుంచి అవసరమైనప్రదేశం ప్రసారాలు అందించగల్గటం ఇదే తొలిసారి. కాగా టెల్ స్టార్ ఇదివరకే 47 ప్రసారాలు అందించింది ఇది 48 వ ప్రసారం

వాపా సంస్థ (అమెరికన్ నేషనల్ ఎరోనాటిక్స్ అండ్ స్పేస్ ఎడ్మినిస్ట్రేషన్) వీటిని గురించి చెబుతూ "రిలే" ఉపగ్రహం ఒక సమూహా టి. వి. ప్రసారాన్ని యాండర్ కేంద్రంనుండి స్వీకరించి 14 నిమిషాలపాటు త్రిప్పి పంపిందనీ ఇందులో "మూడు నిమిషాలపాటు. ఫ్రాన్సులోని కేంద్రం కూడా ఈ ప్రసారాన్ని స్పష్టంగా అందుకొన్నది అనే పరీక్ష జరిగినప్పుడు "రిలే" ఉపగ్రహాగం భ

చైనా, పాకిస్తాన్‌ల మైత్రి దృఢతరం కాగలదట

పెకింగ్ రావల్పిండి నూతన సఖ్యతకు 'డాన్' ఆశీస్సులు

కరాచీ, జనవరి 8 (పి.టి.ఐ.)

కమ్యూనిస్టు చైనాతో "ముస్లిం పాకిస్తాన్" మైత్రి నానాటికి దృఢతరం కాగలదని పాక్ పత్రిక డాన్ నేడు అత్యంత తీవ్ర ధోరణిలో సాగినవంపాదకీయంలో "అనవసర ప్రమేయం కల్పించుకొనే పశ్చిమరాజ్యాలవారికి" హెచ్చరిక చేసింది.

ఆపత్రిక యిలా ప్రకటించింది:-

"క్యూబా ఉదంతంతో పెక్కుమందికి కళ్ళు నెత్తికివచ్చి ఉండవచ్చు. కాని ఆసియాలో అనవసరంగా జోక్యం కల్పించుకోవడానికి సిద్ధపడే పశ్చిమ రాజ్యాలవారికి-తమ్యూనిస్టు చైనాతో ముస్లిం పాకిస్థాన్ మైత్రి ఆనాటికానాడు దృఢతరం కాగలదనీ, తద్వారా అంతర్జాతీయ సామస్యానికి అత్యంతదే ప్రధానం కాని, సిద్ధాంతాలు కాదనిరుజువు అవుతుందనీ- సుస్పష్టంగా తెలియచెప్పవలసి ఉన్నది."

"జాతి ప్రస్తుత వైఖరి" అనేశీర్షికతో వెలువడిన ఆ సంపాదకీయంలో యింకా యిలా తెలిపారు.

"వాషింగ్టను ఎంతగా నిర్బంధించినా పాకిస్థానులోనే ఎంతగా ప్రచారం జరిగినా వివిధ రకాల ఆర్థిక ఒత్తిడులు జరిగినా ఈ పథంనుంచి జాతి ఎన్నటికీ మరలబోదు"

"చైనా పాకిస్థాను సంబంధాల అభివృద్ధి పట్ల సంశయాలు కల దుర్బలమనస్కులుండవచ్చు వాటినిధ్వంసం చేయడానికై ప్రేరితులైన వారైనా ఉండవచ్చు కానీ ప్రజాభిమతవాహినిని ఏదీ మరల జాలదు"

పశ్చిమ రాజ్యాలు పుష్కలంగా నీటిలో చింతో కూటాలు మృత ప్రాయమైనవే నాని ఆ పత్రిక వ్యాఖ్యానించింది.

"ఆంధ్రుల చరిత్ర" సంస్కృతికి మల్లంపల్లి సేవ"

పురాతత్వశాఖ డైరెక్టర్ జోహార్లు

హైదరాబాద్, జనవరి 8 (పి.టి.ఐ.)

విశాఖ పట్నంలో నిన్న మృతిచెందిన సుప్రసిద్ధ చారిత్రక పరిశోధకుడు శ్రీ మల్లంపల్లి సోమశేఖర శర్మ అమూల్య సేవలకు నేడిక్కడ పురాతత్వశాఖ డైరెక్టరు కార్యాలయంలో జరిగిన సానుభూతి సభావేశంలో జోహార్లు అర్పించారు.

సభకు పురాతత్వశాఖ డైరెక్టర్ శ్రీ మహమ్మద్ అబ్దుల్ వహీద్ ఖాన్ అధ్యక్షత వహించారు. "స్వర్గీయ సోమశేఖర శర్మ గొప్ప చారిత్రక వేత్త, ప్రముఖ పరిశోధకుడు ఆంధ్రుల చరిత్ర సంస్కృతికి ఆయన ఎనలేని సేవ చేశారు. ఆయన పేరు చిరకాలం శాశ్వతంగా ఉంటుం"నని అధ్యక్షుడు శ్రద్ధాంజలి ఘటించారు.

సభ్యులు నిల్చుని రెండు నిముషాల పాటు మౌనం పాటించారు. చారిత్రక పరిశోధనలో శ్రీ శర్మగారి కృషిని ప్రశంసిస్తూ సంతాప తీర్మానం ఆమోదించారు.

కేంద్ర రక్షణ మంత్రిచే సేనల సందర్శన

సిరిగురి, జనవరి 8

భారత సైనిక ప్రధాని జనరల్ జె. యన్. చౌదరి, తూర్పు మండల దళవాయి లెఫ్టినెంటు జనరల్ యల్. పి. సేన్, దళ సేనాని లెఫ్టినెంటు జనరల్ హర్‌బక్ష్ సింగ్‌లు వెంటరాగా కేంద్ర రక్షణ మంత్రి శ్రీ వై. బి. చవన్ నిన్న యీ ప్రాంతంలోని సేనలను చూచారు.

సైనికోద్యోగుల సమావేశంలో శ్రీ చవన్ మాట్లాడుతూ భారత ప్రభుత్వం యొక్క రాష్ట్రాలయొక్క, ప్రజల యొక్క శుభాకాంక్షలను తెలియజేయడానికి కొత్త సంవత్సరం మొదటి వారంలో తామక్కడికి వచ్చామన్నారు. భారత సైన్యం అత్యున్నత సంప్రదాయాలు కలిగివున్నదనీ యిప్పుడు కూడ అట్టి సంప్రదాయాలను పరిరక్షించగలదనీ, భారతదేశం ఆశంక దేశభక్తులకూ, వీరులకూ పేరుగాంచినదనీ, చైనా దురాక్రమణ ప్రజలలో సమైక్యతను తెచ్చి పెట్టినదనీ ఆయన చెప్పారు. రక్షణ మంత్రి జవానుల మధ్య తిరుగుతూ వారి యోగక్షేమాలను విచారించారు. సాయంత్రం సైనిక ఆస్పత్రిని దర్శించి అక్కడి రోగులను చూచారు.

కుటుంబ నియంత్రణ కార్యకర్తలకు శిక్షణ శిబిరం

న్యూఢిల్లీలో ప్రారంభం

న్యూఢిల్లీ, జనవరి 8

కుటుంబ నియంత్రణ, కుటుంబ సంక్షేమ కార్యకర్తల కొరకు ఈనెలలో న్యూఢిల్లీలో ఒక శిక్షణశిబిరం ఏర్పాటు చేయబడింది. ఈ శిబిరం పదకొండు రోజుల పాటు జరుగుతుంది. దేశంలో వేర్వేరు భాగాలకు చెందినట్టి సుమారు 68 మంది కుటుంబ నియంత్రణ కార్యకర్తలు ఈ శిబిరంలో శిక్షణ పొందుతున్నారు. వీరిలో 16 మంది స్త్రీలు వున్నారు. తమతమ రాష్ట్రాలలో ఆ కార్యక్రమాన్ని అమలు పరచవలసిన పద్ధతులను గురించి వారికి శిక్షణ యిస్తారు.

భారత సేవక్ సమాజ్ ఈశిబిరాన్ని నిర్వహిస్తున్నది. ఈ సంస్థ కుటుంబ నియంత్రణ కార్యక్రమానికి కేంద్ర బాధ్యత్వం యిస్తున్న గ్రాంట్ల సహాయంతో ఈ శిబిరం నడపబడుతున్నది ఈ సంవత్సరం జనవరి, ఫిబ్రవరి నెలలలో వేర్వేరు రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలలో ఏర్పాటు చేయబడే 200 శిబిరాలలో యిది మొదటిది ఢిల్లీ శిబిరంలో శిక్షణ పొందిన కార్యకర్తలు తమ రాష్ట్రాలలో యిట్టి శిబిరాలను నిర్వహిస్తారు గ్రామ ప్రాంతాలలో ఈ కుటుంబ నియంత్రణ కార్యక్రమాన్ని అమలు పరచటానికి కార్యకర్తలకు శిక్షణ యివ్వటానికిగాను ఏర్పాటు చేస్తారు. ఈ కుటుంబ నియంత్రణ భావం ప్రజా సమ్మతాన్ని పొందేట్లు చేసే పద్ధతులను నేర్పటమే ఈ శిబిరాల ముఖ్యోద్దేశం. కుటుంబ నియంత్రణ భావాన్ని ప్రచారం చేయటానికి యింతవరకు అనుసరించబడిన పద్ధతులలో ఈ శిక్షణ శిబిరంయేర్పాటు ప్రజాసమ్మతమైందిగా రుజువైంది గ్రామస్థులు ఈ కుటుంబ నియంత్రణ తమ జీవిత విధానంలో ఒక భాగం గైకొనేందుకుగాను గ్రామ నాయకులు లకు దీని లాభాలు అర్థమై, వారు వాటిని పనిలోకి తెచ్చేట్లు చేయడమే వీరి ఆదర్శమై వుంది.

ఇంతవరకు దేశంలో 4,351 కేంద్రాలలో ఈ కుటుంబ నియంత్రణ సౌకర్యాలు వున్నాయి, ఈ కేంద్రాలలో 8, 402 గ్రామ ప్రాంతాలలోను, 946 పట్టణ ప్రాంతాలలోనూ వున్నాయి. 1962 డిసెంబరులో ఏడు గ్రామీణ కేంద్రాలు తెరువ బడినాయి.

పంజాబ్ మంత్రివర్గ సభ్యులకు శాఖల పునర్విభజన

చండిగఢ్, జనవరి 8 (పి. టి. ఐ.)

పంజాబ్ మంత్రివర్గ పునర్నిర్మాణానంతరం ముఖ్యమంత్రి సభ్యులకు నేడు వివిధ మంత్రిత్వ శాఖలను తిరిగి కేటాయించారు.

31 మంది సభ్యులలో కూడినమంత్రి వర్గ సభ్యుల సంఖ్యను 9 మందికి తగ్గించడంవల్ల శాఖల పునర్విభజన ఆవశ్యకత ఏర్పడింది. మంత్రి వర్గంనుంచి తాను తొలగించిన వారి శాఖలను ముఖ్యమంత్రి శ్రీ కైరాన్ తానే స్వీకరించారు.

ఈ నెల 7 వ తేదీన రాష్ట్రసమాచారశాఖ రక్షణ సన్నాహాలకై నిర్మించిన డాక్యుమెంటరీ చిత్రం "సత్యమేజయం" దిల్వాద్ థియేటర్ లో ఈ తొలిప్రదర్శన సందర్భంలో ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి వీక్షించినప్పటి దృశ్యం.

కసై రాష్ట్రంలో సంఘర్షణల పునః ప్రజ్వలనం

400 మంది కాంగోలీలు హతులైనట్టు వార్త

లియోపాల్డ్ విల్, జనవరి 8 (ఎ. పి.)

కాంగో ఫెడరల్ వ్యవస్థలో కటాంగాను పునర్విలీనం చేసేందుకు నిమిత్తం ఒక వైపున కృషి సాగుతుండగా ఇటు కసై రాష్ట్రంలో తీవ్ర సంఘర్షణలు చెలరేగినట్టు నేడిక్కడికి వార్తలు వస్తున్నాయి.

ఈ పోరాటాలలో ఇప్పటికే 400 మంది కాంగోలీయులు, ఇద్దరు బెల్జియన్లు హతులైనట్టు అధికారిక వర్గాల వారు పేర్కొంటున్నారు.

కటాంగాలోని కార్యకలాపాల నిమిత్తం కసైలోని నిమితి సేనలను కొంతకాలం క్రితం ఉపసంహరించుకోవడం జరిగింది.

రాష్ట్రంలో తృతీయ పరిశ్రమల పథకాలు

పూర్తిగ అమలు చేయగలమనే విశ్వాసం తనకు లేదని ఆర్థిక మంత్రి వివరణ

(ఆంధ్రభూమి విశేషవిధి)

హైదరాబాదు, జనవరి 8

కేంద్రం తన ఆర్థిక సహాయం తగ్గించినందున, 305 కోట్ల రూపాయల పెట్టుబడి వ్యయంగల రాష్ట్రతృతీయ పరిశ్రమలను పూర్తిగా అమలు పరచగలమన్న నమ్మకం తమకు లేదని ఆర్థిక మంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి అన్నారు.

ఆయన నేడు పత్రికా విలేకరులతో మాట్లాడుతూ, మూడవ పరిశ్రమల మొదటి సంవత్సరానికిలనగా 1963-64 కు కేంద్రంనుంచి 40 కోట్లకు మారుగా వస్తుతం 33 కోట్ల రూపాయల ఆర్థిక సహాయం మాత్రమే లభించ గలదని. దీని ఫలితంగా ఆ సంవత్సరంలో ప్రణాళిక పెట్టుబడి వ్యయం మొత్తం 55 కోట్లకు మించి ఉండదని అన్నారు.

పరిశ్రమలను కట్టుదిట్టం చేసిన దృష్ట్యా మొత్తం 61 కోట్ల రూపాయలను ఖర్చు పెట్టాలని మొదటరాష్ట్ర ప్రభుత్వం భావించిందని అన్నారు.

అయితే పరిశ్రమలలో చేర్చిన ముఖ్యమైన పథకాలను, ప్రాజెక్టులను అమలు పరచడానికి శాయశక్తులా అన్ని ప్రయత్నాలను చేయడం జరుగుతుందని ఆయన పునరుద్ఘాటించారు. విద్యుచ్ఛక్తి సరఫరా విస్తరణకు అయ్యే ఖర్చును భరించే నిమిత్తం, రాష్ట్ర విద్యుచ్ఛక్తి సంస్థ వచ్చే సంవత్సరం 4 కోట్ల రూపాయల రుణాన్ని సేకరిస్తుందని, పరిశ్రమలలో విద్యుచ్ఛక్తి ఉత్పత్తికి మాత్రమే కేటాయింపులు జరిగాయని, విద్యుచ్ఛక్తి విస్తరణ ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలకు చేయడంలో గల ఖర్చును భరించడం కష్ట సాధ్యమని బోర్డు అభిప్రాయ పడ్డదని, శ్రీ బ్రహ్మానందరెడ్డి అన్నారు.

ఇటీవల బోర్డు చేసిన విద్యుచ్ఛక్తి టారిఫ్ సవరింపులవల్ల కొంతకాలానికి రావచ్చునని. వ్యవసాయ పనులు. ఇండస్ట్రీలకానికి స్వల్పంగా ఉపయోగించేవిధమయ చార్జీలు సౌకర్యంగా ఉండేవిధంగా ఈ టారిఫ్ సవరించడం జరిగిందని. ఎక్కువగా విద్యుచ్ఛక్తి నిజవయోగించే వారికి మాత్రమే హెచ్చురేటు వర్తిస్తాయని ఆర్థిక మంత్రి అన్నారు.

వ్యవసాయ, తేలికపారిశ్రామిక రంగాలలో ఉత్పత్తులను అధికం చేయడానికి బోర్డు చేసే దృష్టితోనే యికముందు నుంచి విద్యుచ్ఛక్తి సరఫరా విస్తరణ జరుగుతుందని అన్నారు.

తమ పరిశ్రమలలో వినియోగించే నిమిత్తం స్వంతంగా జనరేటర్లను సేకరించేందుకై యిప్పటి వరకు, పారిశ్రామిక వేత్తలు ముందుకు రాలేదని ఎవరైనా అట్టి ప్రతిపాదనలతో ముందుకు వచ్చే పక్షంలో ప్రభుత్వం వాటిని స్వీకరిస్తుందని ఆయన అన్నారు.

న్యూఢిల్లీ, జనవరి 8 (పి.టి.ఐ.)

మరమగ్గాల పరిశ్రమకు సంబంధించిన సమస్యలను దర్యాప్తు చేయడానికై శ్రీ అశోక్ మెహతా అధ్యక్షతన భారత ప్రభుత్వం ఒక సంఘాన్ని నియమించింది.

దిరాంగ్‌లో చైనావారి దోపిడి

న్యూఢిల్లీ, జనవరి 8

తొండిలా సీలాల మధ్య ఉన్న దిరాంగ్ గ్రామాన్ని చైనావారు దోపిడి చేశారని స్పష్టమవుతోందని హిందూస్థాన్ పత్రిక ప్రత్యేక విలేఖరి వ్రాస్తున్నారు.

నీఫా పరిపాలన శాఖ సూపరింటెండెంటు కార్యాలయాలు, రెసిడెంటు మేజిస్ట్రేటు కార్యాలయాలలో చొరబడి చైనావారు ఒక్కవస్తువు లేకుండా ఎత్తుకొని పొయ్యారు. తాము మోసుకొని పోలేని వాటిని నాశనం చేశారు. అవిరికి మానవ కారుణ్యం దృష్ట్యా అయినా స్థానిక ఆసుపత్రిని కూడా వారు విడిచి పెట్టలేదు. ఈ ఆసుపత్రిని కూడా దోచుకున్నారు.

ఇక ఈ దారిలో దారిపొడుగునా చెలిపోనున్న స్తంభాలు పడగొట్టి చాలా ఖరీదైన రాగి తీగలు కత్తిరించుకు పొయ్యారు. దిరాంగ్‌లో నూరు సంవత్సరాలనాటి కోటలో చైనావారు మకాం పెట్టారు. గ్రామస్థులను వెంట చెరుకు, మోసుకొని రావడానికి నీళ్లు లోడి పొయ్యడానికి కేవలం కూలీలుగా ఉపయోగించుకొన్నారు.

తమకు రోజు కూలీకింద వెండి నాణం ఇచ్చారని కొంతమంది గ్రామస్థులు చెప్పారు కాని అని ఏమైనాయో ఒక్కటీ చెప్పి చూపించలేక పొయ్యారు వారి దగ్గరమిగిలిన కొన్ని లోహపు పెట్టెలుమాత్రమే. వాటిపై మావోసేతుంగ్ ఫొటోలు ముద్రించబడి ఉన్నాయి.

పశుగణం యావత్తూ మటుమాయం

దిరాంగ్ గ్రామంలోనూ, ఆ పరిసరాల గ్రామాలలోనూ గల పశుగణం యావత్తూ మటుమాయమైంది, చైనా సైనికులు వీటిని స్వాధీనం చేశారు. వాటి సంఖ్య 500 అవులను చంపివేశారు. ఇక వారు చంపుకొని తిన్న పందుల సంఖ్య లెక్కకు మించిఉంది. కొన్ని నందల కంచర గాడిదలతోటుకు పొయ్యారు.

దిరాంగ్ లో ఒక్క చిన్న పిండి మిల్లు ఉంది. చైనావారు దిరాంగ్ గ్రామస్థులను బలవంతపెట్టి కొన్నపంట అంతా మిల్లుకు తెప్పించారు. కొన్న పిండి కొన్నారు. కొన్నల నుంచి తయారు చేసిన మద్యం ద్రవ్యాలను కొద్ది త్రాగేశారు.

వీటి అన్నింటికి విభిన్నంగా చైనావారు గ్రామస్థుల నందరినీ పిలిచి ఒక సభ ఏర్పాటుచేసి ఆ సమావేశంలో చిన్నచిన్న తేయాకు పొట్లాలు, ఉప్పుల పంచిపెట్టారు. మేం ఇక్కడ స్థిరపడ్డాక ఇంకా మంచిమంచి తిను బండారాలని వస్తాయి. అప్పటిదాకా మమ్మల్ని మీరు పోషించాలి అని కల్లబొల్లి మాటలు చెప్పారు. ఈ గ్రామానికి ఉత్తరంగా 8 మైళ్ళ దూరంలోగల "నవ్కర్" శిబిరం కూడా చైనా వారి కన్నుపడింది. వారు అక్కడకు రాకముందు ఈ ప్రాంతాన్నుపిల్చింది తప్పనిసరియై ఆ శిబిరం విడిచి వెళ్ళిపోయారు అక్కడ పదిలి వెళ్ళిన సామగ్రిని శత్రువులు పూర్తిగా పాడు చేశారు.

భారీ యంత్రాలను పెద్ద పెద్ద బాయిలరులను వాహనాలను తరలించుకు పోవడానికి వీలులేక చైనా సైనికులు వాటిలో నిడి భాగాలను పూర్తిగా ఊడదీసి దొంగలించుకొని పొయ్యారు.

లడఖ్‌లో భారత సైనికులలో కొత్త చైతన్యం

చైనా దురాక్రమణదారులు ఇటీవల దాడులలో ప్రారంభంలోఒకలిగిన అపజయాలు యిబ్బందులు కలిగిన బాధ ఇప్పుడు మన సైనికుల హృదయంలోంచి పూర్తిగా మాయమై పోయిందనీ. లడఖ్‌లో మన సరిహద్దు స్థావరాలన్నింటిలోనూ ఒక కొత్త ఆశాభావం కన్పిస్తున్నదనీ యుద్ధరంగ ప్రాంతాలన్ని పర్యటించి ఇటీవలే తిరిగి వచ్చిన ఒక భారతీయ సైనిక పరిశీలకుడు వ్రాస్తున్నాడు.

ఇక్కడ సైనికులకు అప్పటి పరిస్థితులలో చేయగలిగినదంతా చేశామని విశ్వాసం కలిగింది. వారు పూర్వం ఎప్పటికంటే కూడా ఎక్కువగా చైనా సవాలును ఎదుర్కొనడానికి దృఢ నిశ్చయులై ఉన్నారు. పూర్వంకంటే మంచి ఆయుధాలు చేతికి రావడం మూలంగా వారికి మరింత విశ్వాసం కలిగింది. తమ శక్తి సామర్థ్యాలు ఎప్పుడు పరీక్షిస్తారా అని వారు ఎదురు చూస్తున్నారు. అంతిమ విజయం మనదేనన్న దృఢవిశ్వాసం కలిగింది. పరిస్థితి ఎలామారినా ఎదుర్కొడానికి గాను పరిశీలకులు జాగరూకులై సర్వసన్నద్ధులై ఉన్నారు.

ఇక్కడ సైనికులు నివాసాశ్రయానికి అవల పర్వతాలలో వాతావరణం ప్రశాంతంగా ఉంది. కొద్ది రోజుల క్రిందట కన్పించిన మాడావిడి ఏమీలేదు. కాని తర్వాత ఏమవుతుందో ఎవ్వరూ చెప్పలేరు.

పగలూ రాత్రికూడా నీరు గడ్డకట్టే ఉష్ణోగ్రత ఉంటోంది. ఇటువంటి వాతావరణంలో కూడా జవాన్లు కమాండర్లు తమ తమ విధ్యుక్త కర్మాలను చెరవేరుస్తున్నారు.

బెంగాల్ ఉత్తర ప్రాంతాలలో (శ్రీ) చవాన్ పర్యటన

కలకత్తా, జనవరి 8 (పి.టి.ఐ.)

బెంగాల్ రాష్ట్రంలోని ఉత్తర ప్రాంతాలను సందర్శించిన అనంతరం కేంద్ర రక్షణ మంత్రి శ్రీ వై. బి. చవాన్ నేడిక్కడికి వచ్చారు. ఆయన వెంట ఉన్న త సైనికాధికారులు కూడా ఉన్నారు.

వచ్చిన బెంగాల్ మంత్రి శ్రీ శిలాకుమార్ మజుందార్ శ్రీ చవాన్‌కు స్వాగతం చెప్పారు. కలకత్తాసమీపంలో ఆయుధ కర్మాగారాన్ని శ్రీ చవాన్ సందర్శించారు.

యావద్భారత దేశం నేడు సాయుధ దళాలకు అండగా నిలచిందని రక్షణ మంత్రి ఉత్తరబెంగాల్ లోని సైనికులు, అధికారులు ఉన్నచోటలోడున్నారు. నేడు దేశంలో "భారత సైనికులు జిందాబాద్" "భారత సైనిక వీరులు అమరులు" అనే నూతన నినాదాలు వినవస్తున్నాయని, ప్రజలు దేశస్వాతంత్ర్యానికి ఏర్పడిన ముప్పును గుర్తించారని ఆయన అన్నారు.

అఖిల భారత స్థాయిలో ఆయుర్వేదం కోర్సు

రూపొందించడానికి కమిటీ ఏర్పాటు

అహమదాబాదు, జనవరి 8 పి.టి.ఐ

నాలుగేళ్ళకు పైబడి కోర్సు పాఠ్య పణ్ణికను అఖిల భారత స్థాయిలో రూపొందించడానికిగాను కేంద్ర ప్రభుత్వ శుద్ధ ఆయుర్వేద విద్యాసంఘాన్ని నియమించింది.

గుజరాత్ ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ మోహన్లాల్ పాన్ యీ సంఘం అధ్యక్షుడు.

చైనా దురాక్రమణ ప్రతిఘటనలో శాంతిసేన ఉపయోగం

అనవసరమని కాంగ్రెస్ కార్యదర్శి కె. కె. షా ప్రకటన

గౌహతి, జనవరి 8 (పి.టి.ఐ)

చైనా దురాక్రమణ ప్రతిఘటనలో శాంతిసేనలను ఉపయోగించ గలరనే వార్తలను ఎ.ఐ.సి.సి. కార్యదర్శి శ్రీ కె.కె.షా నేడు ఖండించారు.

శ్రీ షా ఎగువ అస్సాంలో అయిదు రోజుల పర్యటన ముగించుకొని, విమానంలో ఢిల్లీకి బయలుదేరేముందు విలేకరులతో మాట్లాడుతూ ప్రాదేశిక సమైక్యత రక్షణకుగాను భారతదేశ సైనిక శక్తిని సర్వవిధాల అభివృద్ధి పరచుకోవలసి ఉన్నదని చెప్పారు.

వచ్చిన ఒక భారతీయ సైనిక పరిశీలకుడు వ్రాస్తున్నాడు.

ఇక్కడ సైనికులకు అప్పటి పరిస్థితులలో చేయగలిగినదంతా చేశామని విశ్వాసం కలిగింది. వారు పూర్వం ఎప్పటికంటే కూడా ఎక్కువగా చైనా సవాలును ఎదుర్కొనడానికి దృఢ నిశ్చయులై ఉన్నారు. పూర్వంకంటే మంచి ఆయుధాలు చేతికి రావడం మూలంగా వారికి మరింత విశ్వాసం కలిగింది. తమ శక్తి సామర్థ్యాలు ఎప్పుడు పరీక్షిస్తారా అని వారు ఎదురు చూస్తున్నారు. అంతిమ విజయం మనదేనన్న దృఢవిశ్వాసం కలిగింది. పరిస్థితి ఎలామారినా ఎదుర్కొడానికి గాను పరిశీలకులు జాగరూకులై సర్వసన్నద్ధులై ఉన్నారు.

ఇక్కడ సైనికులు నివాసాశ్రయానికి అవల పర్వతాలలో వాతావరణం ప్రశాంతంగా ఉంది. కొద్ది రోజుల క్రిందట కన్పించిన హడావిడి ఏమీలేదు. కాని తర్వాత ఏమవుతుందో ఎవ్వరూ చెప్పలేరు.

పగలూ రాత్రికూడా నీరు గడ్డకట్టే ఉష్ణోగ్రత ఉంటోంది. ఇటువంటి వాతావరణంలో కూడా జవాన్లు కమాండర్లు తమ తమ విధ్యుక్త కర్మాలను చెరవేరుస్తున్నారు.

కాలేజి విద్యార్థులకు నిర్బంధ సైనిక శిక్షణ

వచ్చేసంవత్సరం నుండి అమలుజరుగుతుందని యన్.సి.సి. డైరెక్టర్ జనరల్ వెల్లడి

నాగపూర్, జనవరి 8 (పి.టి ఐ.)

యూనివర్సిటీలు, కాలేజీలలోని దృఢగాత్రులైన యువకులందరికీ వచ్చే విద్యా సంవత్సరం నుండి సైనికశిక్షణ గరపడానికి నిర్బంధవిధానం అమలుపరచడం జరుగుతుందని యన్. సి. సి. డైరెక్టర్ జనరల్ మేజర్ జనరల్ వీరేంద్రసింగ్ నేడు వెల్లడించారు.

మేజర్ జనరల్ సింగ్ కాలేజి ప్రిన్సిపాలుల సమావేశంలో మాట్లాడుతూ కొత్త కార్యక్రమం క్రింద ఎనిమిది లక్షల మంది యువకులకు శిక్షణ యివ్వాలని సంకల్పించినట్టు పేర్కొన్నారు.

నిర్బంధ పద్ధతులను అనుసరించని పక్షంలో యీ పథకం విజయవంతం కాదని, యన్. సి. సి. దళాన్ని ఐచ్ఛిక సంస్థ నుండి నిర్బంధ సంస్థగా మార్చు చేయాలని ఆయన చెప్పారు.

గత రెండు మూడేళ్ళలో యన్. సి. సి. కొంత అభివృద్ధి సాధించింది కాని అవసరాలకు తగినట్టు యీ ఉద్యమం అభివృద్ధి చెందడం లేదని ఆయన పేర్కొన్నారు.

యన్. సి. సి. సాధన సంపత్తి కొరతను నివారించడానికై సుమారు కోటి రూపాయలు ఖర్చుకాగల 2 లక్షల 50 వేల రైఫిళ్ళను కొద్ది రోజులలో ఆర్డరు యిస్తారని మేజర్ జనరల్ తెలిపారు.

యూనిఫారమ్‌లకు బట్ట సరఫరా జరుగుతున్నదనీ, యన్. సి. సి. నిర్మాళ్ళ డైరెక్టరు పదవులలో బ్రిగేడియర్లను నియమించుటకు ప్రభుత్వం నిశ్చయించిందని ఆయన చెప్పారు.

విదేశ మారకం లభించటంలో ఆలస్యం నివారణ

ప్లానింగ్ కమీషన్ సభ్యులతో అమెరికన్ అంతర్జాతీయ అభివృద్ధి సంస్థ అధికారి చర్చలు

న్యూఢిల్లీ, జనవరి 8 పి. టి. ఐ.

అమెరికన్ అంతర్జాతీయ అభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ డేవిడ్ ఇ. బేల్ నేడిక్కడ 75 నిమిషాలపాటు ప్రణాళికా సంఘసభ్యులతో చర్చలు జరిపారు.

ఒక పథకాన్ని సిద్ధపరచడం దాని అభివృద్ధి సంస్థనుండి విదేశమారక ద్రవ్యం లభించడం మధ్య కలుగుతున్న ఆలస్యాన్ని తగ్గించడానికి అవలంబించవలసిన పద్ధతులపై చర్చ జరిగింది.

విదేశమారకం లభించడంపై ఏర్పడుతున్న ఆలస్యం నానాకారణంగా ప్రణాళికలో నిర్ణయించిన సమయానికి పథకాలు పూర్తి కానిచో లేదనిప్రణాళిక సంఘ సభ్యులు శ్రీ తర్లోక్ సింగ్ చెప్పినట్టు తెలుస్తున్నది.

(ప్రస్తుత అత్యవసర పరిస్థితిపూర్వమే తీవ్రంగా ఉన్న ఇండియా విదేశ మారకం పరిస్థితి యిప్పుడు మరింత తీవ్రమయ్యిందని జెల్ చెప్పారు.

పారిశ్రామిక వ్యవసాయక రంగాలలో చేస్తున్న వర్తుబాట్ల గురించి ప్రణాళికాసంఘ సభ్యులు శ్రీ టి. టి. నిర్మల్ శ్రీ శ్రీమన్నారాయణులు వివరించారు.

కేరళలో మద్యనిషేధం రద్దుకు నిర్ణయం?

త్రివేండ్రం, జనవరి 8 (యు.యన్.ఐ.)

కేరళలో మద్య నిషేధాన్ని రద్దు పరచే విషయమై రాష్ట్ర ప్రభుత్వం ఒక నిర్ణయానికి వచ్చిందని కార్మికశాఖ మంత్రి శ్రీ కె. టి. అచ్యుతన్ నేడు అసెంబ్లీలోచెప్పారు. అయితేవివరాలను తెలియ చేయడానికి ఆయన నిరాకరించారు.

(శ్రీ) బి. కె. నెహ్రూ బ్రస్సెల్స్ నుండి మాస్కో పయనం

బ్రస్సెల్స్ జనవరి

వాషింగ్టన్‌లో భారత రాయబారి శ్రీ బి. కె. నెహ్రూ నేడు బ్రస్సెల్స్ నుండి విమానంలోమాస్కోకు వెళ్ళారు ఆయన ఒక రోజు మాస్కోలో ఉండి. ఢిల్లీకి బయలుదేరి వెళతారు.

టెలిగ్రాఫ్ ఆఫీసులకు సెలవు

న్యూఢిల్లీ, జనవరి 8

భారతదేశంలోని టెలిగ్రాఫ్ ఆఫీసులకు 1963లో తక్రింది తేదీలలో సెలవు యింటాయి:-

రిపబ్లిక్ దినోత్సవం- జనవరి 26: ఇర్-ఉల్-ఫితర్-ఫిబ్రవరి 21: హోలీ-మార్చి 11. గుడ్‌ఫ్రైడే- ఏప్రిల్ 12, మొహరం - జూన్ 4. జన్మాష్టమి - ఆగస్టు 12, స్వాతంత్ర్య దినోత్సవం - ఆగస్టు 15, దసరా- సెప్టెంబరు 29, మహాత్మాగాంధి జన్మదినోత్సవం- అక్టోబరు 2 దీపావళి- అక్టోబరు 18. గురునానక్ జన్మదినోత్సవం- నవంబరు 1, క్రిస్టమస్-డిసెంబరు 25.

అఫ్రికా రాజ్యాల శిఖరాగ్ర సభ

మే 21 న అడ్డిస్ అబాబాలో జరిపాలని నిర్ణయం

కైరో, జనవరి 8 (డి పి.ఎ)

వచ్చే మే నెల 23 వ తేదీనుంచి అడ్డిస్ అబాబాలో ఆఫ్రికన్ రాజ్యాల శిఖరాగ్ర సమావేశం జరపాలని స్వతంత్ర ఆఫ్రికన్ దేశాలు ఏకగ్రీవంగా అంగీకరించినట్టు "మెరూర్స్ రాయబారి నేడిక్కడ చెల్లడించారు.

శిఖరాగ్ర సమావేశంలో పాల్గొనే దేశాల విదేశాంగమంత్రుల సమావేశం జరపాలనికూడా అంగీకారం కుదిరినట్టు ఆరాయబారి తెలిపారని కైరో దినపత్రిక అల్ గమ్‌హూరియా" నేడు ప్రకటించింది.

రోమ్, జనవరి 8.

ఇటలీ ప్రధానిప్రొఫెసర్ ఫాన్‌ఫాని ఈ వసంతంలో ఇండియా పాకిస్థాన్, ఇరాక్ లలో పర్యటన జరుపగలరనిశంసిస్తున్నారు.

అమ్మకమునకు

సికింద్రాబాదు, శిక్కురోడ్డు వద్ద అన్ని విధముల సౌకర్యములతో శాంక్షన్ పొందిన ఇండ్లు, స్థలములు అమ్మకమునకు ఉన్నవి. హాం లాన్ శిక్కురోడ్డు సికింద్రాబాద్.

(R-947)

సుఖాంత చలన చిత్రము

గొంతు నొప్పి త్వరలో నివారింప బడినది...

ఆతని గొంతు నొప్పిగానుండి గుండెల్లో బరగానుండెను ఆతనేమి చెయ్యాలి? గొంతు మరియు గుండె బిళ్లలైన పెప్స్ సీసాలోనం ఆతను మందుల వ్యాపారి వద్దకు వెళ్లెను. ఆతను ఈ రుచియైన పెప్స్ బిళ్లలను చప్పరించి నొప్పి నివారించాడు. నివారణ అద్భుతం.

అందరి శమనకర ఆవిరులు క్రిములను దంపి త్వరలో నొప్పిని పోగొట్టెను. గొంతు మరియు గుండె బిళ్లలైన పెప్స్ ఆతని గొంతు నొప్పిని అతివేగంగా నివారించినవి.

పెప్స్

గొంతు మరియు గుండె బిళ్లలు దగ్గును, రొమ్ము పడిశెమును, గొంతు నొప్పులను, జలుబులను.

సి. ఐ. ఫుల్‌ఫోర్డ్ (ఇండియా) ప్రైవేట్ లి.,

మాలీ మలబార్ బాదా అపీటు 84, పైనియస్ నాయక్ విధి బొంబాయి 3.

పొరగాని స్థితిలోఉన్న ఆయుధాల అప్పగింత

చైనా వక్రనీతికి నిదర్శనం

న్యూఢిల్లీ, జనవరి 8 (యు. ఎన్. ఐ.)

దరాంగ్ జాంగ్, వాలాంగ్‌ల పద్దమన సివిలియన్ అధికారులకు చైనీయులు తిరిగి అప్పగించిన, టాంకులు, శకటాలు మొదలుగాగల సైనిక సామగ్రిలలో అధికభాగంబాగా తిగాపనికిరాని తుక్కుస్థితిలో ఉన్నాయని కేంద్రభారత విదేశ వ్యవహారాలశాఖ అధికార ప్రతినిధి నేడిక్కడ ధృవీకరించారు.

చైనీయులు తిరిగిమనకు అప్పగించిన వివిధ పరికరాలలోను ప్రధానమైన భాగాలుమాత్రంలేవని ఆయన పేర్కొన్నారు.

ఈలావనికిరానిస్థితిలో మనసామగ్రిలనుమనకుఅప్పగింత చేసిన సందర్భాన్ని చైనా పరిభుత్వంప్రచారానికి వినియోగించుకోవడంకోసం కల్పించింది. అందుకోసం వారి సంఘటనను ఫిల్ముతీసారు.

వారుసర్వసన్నాహాలతో జరిపి ఏదో మహోత్సవంగా జరిపి దానినంతటినీ వారు ఫిల్ము తీసుకొన్నారు.

ఈ సామగ్రిలనుఅప్పగింతపెట్టుకొనే నిమిత్తం గత నెల 19 న భారత సివిలియన్ సిబ్బంది బృందాలు దరాంగ్ జంగ్ వాలాంగ్‌లకు వ

వ్యాపార సరళి

కొత్తూరు సీతయ్య గుప్త

ఫోన్ : 4255

100 కి లోగా గ్రామీణ మార్కెట్

మంగళవారం 8-1-1963

సన్నబియ్యం కొ:	48-00	55-00
సన్నబియ్యం పా:	59-00	75-00
దుంపల బి:	44-00	46-00
అక్కుల్లు కొ:	47-50	48-00
అక్కుల్లు పా:	53-00	56-00
19 కిం బి:	48-00	52-00
24 కిం బి:	64-00	65-00
యం. టి. టి.	62-00	68-09
పునుకు బి.	49-00	
పునుకు పా:	58-00	59-00
తెల్ల జోళాలు	62-00	—
టి. 12 బి:	57-00	58-00
తెల్ల జొన్నలు	55-00	60-00
పప్పు " 2 రకం	28-00	38-00
పప్పు "	33-00	35-00
పసుపు	151-00	171-00
పెద్ద కందులు	46-00	50-00
చిన్న కందులు	40-00	41-00
పెసలు	45-00	49-00
మినుములు	62-00	65-00
సెనగలు	50-00	52-00
ఉలవలు	29-00	30-00
వెల్లుల్లి	45-00	58-00
మిర్చి	190-00	290-00
చింతపండు	85-00	118-00
ఉల్లి గడ్డ	25-00	44-00
గోధుమలు చి:	60-00	75-00
మరబత్తి గోధుమలు		
శనగలు	63-00	67-00
నువ్వులు	95-00	114-00
యిలాకి పలుకు	67-00	68-00
పెద్ద యిలాకి	85-00	87-00
అముదాలు	59-00	61-00
పత్తి గింజలు	37-00	
మూన	15-37	16-12
పెద్ద కందిపప్పు	70-00	72-00
చిన్న కందిపప్పు	64-00	66-00
మినుప పప్పు	88-00	90-00
పెసర పప్పు	63-00	67-00
సెనగ పప్పు	51-00	60-00
పిరిసెనగ పప్పు	71-00	72-00
అంకపప్పు	45 00	51-00
ధనియాలు	40-00	50-00
ఇలాకి		—

దెల్పిడి భూమయ్య, నారాయణ

కొండ బంగారం వగల వర్తకులు

పిడంబర్ బజార్

ఫోన్. 5260

తోలు బంగారం	107-50
కిసాన్ మార్కు విళ్లలు	107-75
కొండ కిలో	211-00
10 గ్రాములు	2-18
వెండి	85-00

బొంబాయి మార్కెట్

బొంబాయి, జనవరి 8

బులియన్ కొండ రెడి	213-80
వాయిదా	213-30
బంగారం రెడి	108-00
వాయిదా	—
వెండి	81-50

నూనె గింజలు రెడి

వేరుసెనగ పెద్దది	39-00
నిజాం	39-50
కోరమాండల్ రెడి	41-25

నూనె గింజలు [వాయిదా]

అవిశె పెద్దది)	37-75
" చిన్నది	38-50
ఆముదాలు (మద్రాసు) పెద్దది	31-75
	31-12
వేరుసెనగ నూనె	16-50
కొబ్బరి నూనె	30-75
అవిశె "	16-35
ఆముదం (మొదటి రకం	14-50
" (రెండవ రకం)	14-00
పుదీన	121-00
పాదరసం	2450-00
కర్పూరం	17-50
లవంగాలు	815-00
మిరియాలు	148-00
రాగిముక్క	540-00
సీసం	168-00

వీరేశలింగం పంతులు జీవితంపై చిత్రం

1964 బడ్జెట్‌లో డబ్బు కేటాయింపు

(ఆంధ్రభూమి విలేఖరి)

రాజమండ్రి, జనవరి 8

భారత ప్రభుత్వ సమాచార శాఖా మాత్యులు శ్రీ బెజవాడ గోపాలరెడ్డి నిన్న ఇక్కడ, స్వర్గీయకవి పూర్వ శాసులు శ్రీ పాదీ కృష్ణమూర్తి శాస్త్రి ఇంటికి వెళ్ళి వారి కుటుంబంవారిని పరామర్శించారు.

తర్వాత కైలాసపాని కందుకూరి వీరేశలింగం పంతులు ఆనందోద్యాన వనానివెళ్ళి వీరేశలింగం పంతులు సమాధులపై పూలమాల లుంచి అంజలి ఘటించారు.

వీరేశలింగం పంతులు జీవితము డాక్యుమెంటరీ ఫిల్ముగా తీయించడానికిగాను 1964వ సంవత్సరం బడ్జెట్‌లో డబ్బు కేటాయించినట్టు చెప్పారు.

పాక్ మొండితనం హానికరం

అమెరికా ప్రభుత్వ వర్గాల వ్యాఖ్య

వాషింగ్‌టన్. జనవరి 8 (ఎ. పి.)

అమెరికా. భారత దేశాలపై పాకిస్తాన్ అదే పనిగా చేస్తున్న ఒత్తిడి కాశ్మీర్ సమస్యా పరిష్కారానికై చేస్తున్న ప్రయత్నాలకు సహాయపడకపోగా మరింత విషమించడానికి దోహదం చేస్తుందని అమెరికా ప్రభుత్వవర్గాలు నిన్న ఇక్కడ వ్యాఖ్యానించాయి

పాకిస్తాన్ అధ్యక్షుడు అయూబ్ ఖాన్‌తో నిన్న కరాచీలో జరిపిన టెలివిజన్ ఇంటర్వ్యూ అనంతరం, పైవిమర్శ వెలువడింది

సీటో, సెంటో కూటమిలలో పాకిస్తాన్ భవిష్యత్తులో వహించ వున్న పాత్ర అనిశ్చితంగా ఉండగలదని అయుబ్ ఖాన్ తమ ఇంటర్వ్యూలో పేర్కొన్నారు.

పశ్చిమ రాజ్యాలకు హెచ్చరిక అన్న శీర్షికతో నిన్న దేశమ తటా ప్రసారం చేసిన ఆ ఇంటర్వ్యూలో, బ్రిటన్ అమెరికాలు భారతదేశానికి చేస్తున్న సైనిక సహాయం ఫలితంగా, పాకిస్తాన్ రక్షణ సమస్యలు ఎక్కువై పోయాయని, దానివల్ల రక్షణావసరాలను ఇంకా చోటు నుంచి సమకూర్చుకోవడం పాకిస్తాన్ కుకష్టసాధ్యం కాగలదని అయూబ్ ఖాన్ అన్నారు

పాక్ అధ్యక్షుని ప్రకటనపై అమెరికా విదేశాంగశాఖ ఎట్టివ్యాఖ్యా చేయలేదు కాని పరిస్థితినంతా జాగ్రత్తగా పరిశీలిస్తున్న విదేశాంగ శాఖాధికారులు పాకిస్తాన్ పరిస్థితికి సంబంధించినంత వరకు పశ్చిమ రాజ్యాలకు అధ్యక్షుడు అయుబ్ ఖాన్ మునుపటికన్నా తీవ్రమైన హెచ్చరిక పంపేసారని ప్రకటించారు భారత దేశానికి సైనిక సహాయం చేసే ముందు హక్కు లేనప్పటికీ, మిత్ర దేశంగా ఉన్న తమను బ్రిటన్ అమెరికాలు సంప్రదించలేదన్న కారణం పై పాక్ అధ్యక్షుడు ఈ విధంగా వొత్తిడి చేస్తున్నాడని ఇక్కడి ప్రభుత్వవర్గాలు అభిప్రాయ పడుతున్నారు

కమ్యూనిస్టు చైనావల్ల భారతదేశానికి ఎంతప్రమాదమున్నదో, పాకిస్తాన్‌కు కూడా అంతే మొప్పం ఉన్నదని, తాము అభిప్రాయ పడుతున్నట్లు అమెరికా తిరిగి స్పష్టం చేసింది

కమ్యూనిస్టు చైనా లక్ష్యాలు సరిహద్దుల వరకే పరిమితమయి ఉన్నాయని. టిబెట్ మన స్థావరంగా పెట్టుకొని భారత ఉపఖండంపై సైనిక చర్యలను జరుపాలన్న ఉద్దేశ్యం చైనాకు లేదని అయూబ్ ఖాన్ అభిప్రాయ పడ్డారని వీరు అన్నారు.

చైనా, పాకిస్తాన్ల మధ్య జరిగే ఒప్పందాన్ని అమెరికా పెద్దగా పట్టించుకోదన్న విషయం, అయూబ్ ఖాన్‌కు పూర్తిగా తెలుసునని, పాకిస్తాన్, అమెరికాను యింకా ఘట్టిగా వత్తిడి చేయగలదని, అమెరికా పరిస్థితిని పాకిస్తాన్ తప్పుగాఅంచనా వేయదన్న ఆశాభావం తమకు గలదని వీరు అన్నారు.

కమ్యూనిస్టు చైనాతోపాకిస్తాన్ చేసుకొన్న ఒప్పందం పూర్తిగా శాశ్వాతిక మైందని కాశ్మీర్ సమస్యపై ఒక ఒప్పందానికి వచ్చిన అనంతరం తిరిగి దీనిపై సంభాషణలు కొనసాగగలవని, పాకిస్తాన్ అధికారులు చెబుతున్నారు.

కమ్యూనిస్టు చైనాతో చేసుకున్న వాణిజ్య ఒప్పందాన్ని పొత్తుగా పరిగణించడానికి వీలులేదని కమ్యూనిస్టుల పొత్తుతో నిమిత్తం లేకుండా బ్రిటన్, యింకా యితర మిత్రరాజ్యాలుకూడా వారితో వర్తకసంధులుచేసుకున్నాయని పాక్ అధికారులు అన్నారు.

పాకిస్తాన్ అధ్యక్షుడు వ్యక్తపరచిన అభిప్రాయాలపట్ల సంతృప్తిని చెందడానికి మారుగా అమెరికా ఆందోళన చెందుతున్నదని కూడా పాక్ అధికారులు భావిస్తున్నారు.

భద్రాచలంలో వైకుంఠఏకాదశి ఉత్సవం సమాప్తి

(ఆంధ్రభూమి విలేఖరి)

భద్రాచలం, జనవరి 8

వైకుంఠ ఏకాదశి పండుగ యీ రోజుతో లాంఛన ప్రాయంగాముగిసింది

అనేకప్రాంతాలలో కలరావ్యాపించి యున్నందువలన ఆరోగ్య శాఖవారు ఏర్పాట్లు యాత్రికులకుచేశారు సుమారు 14 000 మంది యాత్రికులకు కలరా టీకాలు వేశారు హైదరాబాదులోని ఆరోగ్యశాఖ డెప్యూటీ డైరెక్టరు శ్రీ రామోదరదాస్ ఖమ్మం జిల్లా ఆరోగ్య శాఖాధికారితో కలసి, యాత్రికులకు స్వయంగా సౌకర్యాలు కల్పించారు.

ఖమ్మం జిల్లా పోలీసు అధికారి శ్రీ మహేంద్రరెడ్డి స్వయంగా పోలీసు బందోబస్తు ఏర్పాట్లు అనేక చోట్ల యాత్రికులకు అనుకూలంగా జరిపారు

ఖమ్మం జిల్లా కలెక్టరు శ్రీ అసదుల్లా సయీద్ స్థానికంగా యుండి యాత్రికులకు అనేక విధాలైన సౌకర్యాలు కల్పించారు. దేవాలయ అధికారులు ఆయనకు ఎంతో తోడ్పడ్డారు.

ముక్కోటి పండుగ వారంలో సాంఘిక, వైజ్ఞానిక, చరిత్రాత్మకమైన నాటికలు భజనలు, పంత సభలు పురాణములు, పర్వాట్లు చేశారు. శేషాచలేన్ అండ్ పార్టీ వారు తమ పన్నాయివాయిద్యాన్ని వినిపించారు.

ప్రస్తుతం అక్కడ కూడా కలరా వ్యాపించియున్నందువల్ల యీ సంవత్సరం యాత్రికులు చాలా కొద్ది మంది వచ్చినట్లు తెలుస్తున్నది.

కాసు వెంగళరెడ్డికి సన్మానం

గుంటూరు, జనవరి 8 (స్వ. వి.)

గుంటూరు జిల్లాపరిషత్తు చైర్మన్‌గా శ్రీ కాసు వెంగళరెడ్డి యం. పి. ఎన్నికయినందున వారి గౌరవార్థం గుంటూరుకు పదిమైలు దూరంలో ఉన్న మోతడక గ్రామంలో మేడూరి నాగేశ్వరరావు అధ్యక్షత క్రింద సభ జరిగింది. చుట్టు ప్రక్కల గ్రామాలవారు ఎందరో సభకు వచ్చారు. సభ శ్రీ రామా హైస్కూలులో జరిగింది. ఆ స్కూలు కమిటీ ప్రెసిడెంటు బండమూడి సుబ్బయ్య ఆహ్వానించబడిన అతిథులకు స్వాగతం చెప్పారు.

ప్రధాన అతిథికి స్వాగత పత్రాన్ని సమర్పించారు. మోతడక గ్రామములోని ఆస్పత్రి పరిస్థితులను సక్రమ మార్గాన నడపింప వలసినదిగా ఆస్వాగత పత్రంలో అభ్యర్థించారు.

కేంద్ర ప్రభుత్వము అమరావతిని గొప్ప యాత్రా స్థానముగా అభివృద్ధి చేయదలచుకున్నదుగాబట్టి గుంటూరు అమరావతి రోడ్డునకు గట్టి మరమ్మతులు చేయించవలెనని జి. వి. పున్నయ్య శాస్త్రి కోరారు.

పిరాశాలిచ్చియు, సైనికసహాయము చేయుచు ప్రభుత్వమునకు అందరూ. ఈ గడుసమయంలో తోడ్పడవలసిన దిగా శ్రీ జి రామస్వామిరెడ్డి ఉపన్యసించారు.

ఆరువాతచే బ్రోలు హనుమయ్య ఉపన్యసిస్తూ మెట్ట శాలూరా గ్రామాలన్నియు రోడ్లు వేయుట ద్వారా పరస్పరము కలుపబడ వలెననియు అగ్రామాలకు ఇతరములైన సహకార్యాలు గూడా కలిగించ వలెననియూ అర్థించారు ఇంతేకాకుండా కమ్యూనిస్టుల కార్యక్రమాల పట్ల జాగ్రత్తగా ఒక కన్నువేసి యుంచవలెననియు దేశానికి కలిగిన యీక్లిష్ట సమయంలో ఎవరికి తగినట్టు వారు సహాయం చేయవలెనని కోరారు.

ప్రధాన అతిథి యైన వెంగళరెడ్డి తమకు గావించు ఈ గౌరవానికి కృతజ్ఞత తెల్పుచూ మెట్టశాలూరాలనీ పల్లపు శాలూరాలని భేదము లేకుండా జిల్లా మొత్తపు అభివృద్ధికై తమకు చేత నయినంత వరకూ పనిచేసానని, ప్రజలు గూడా తమతో సహకరింప వలెననియు ఉద్ఘాటించారు. జనసామాన్యంకూడా ముఖ్యంగా ధనవంతులు జాతీయ రక్షణ నిధికివిరాళా లివ్వవలసినదిగా కోరారు. ఎట్టిత్యాగమైనను దేశానికై చేయదగిన సమయమిదే అనియు స్వాతంత్ర్య రక్షణ అందరిమీద ఉన్నదనియూ చెప్పారు, రైతులు ఉత్పత్తి అభివృద్ధికై పాటుపడవలసినదిగా, ముందు ముందు గడ్డు సమయాలలో అవసరమయ్యే యెడల పన్నులు పెంచవలసి వస్తే వాటిని చెల్లించటానికి వెనుకడుగు వేయరాదనియూ హెచ్చరించారు.

మీటింగుకు ముందుగా అతిథులకూ వలహారము లీయబడినవి.

"షోంబేతో చర్చలు జరపడానికి థాంట్ ఇప్పటికీ విముఖులే"

అధికార ప్రతినిధి వివరణ

ఐక్యరాజ్యసమితి జనవరి 8 (ఎ ఎఫ్.పి)

షోంబేతో సంప్రదింపులు జరపటానికి ఐక్యరాజ్య సమితి ప్రధాన కార్యదర్శి ఉథాంట్ ఇప్పటికీ విముఖంగానే వున్నట్లు సమితి ప్రతినిధి ఒక అధికార ప్రకటనలో తెలియజేశారు.

షోంబే. ఆయన సహచరులు తమ బాధ్యతలను విస్మరించారనీ, దానివల్ల ఏర్పడే పరిణితులను ఉథాంట్ జాగ్రత్తగా పరిశీలిస్తున్నారని ఆ ప్రతినిధి అన్నారు

షోంబేగానీ, మరెవ్వరుగాని కటాంగాలో భూధర్మ విధానాన్ని కొనసాగించకుండా ఐక్యరాజ్యసమితి సకల ప్రయత్నాలు చేయగలదని ఆ ప్రకటన పేర్కొన్నది.

అట్టి విధానాన్ని అమలు పరచే ధోరణితో ఎలిజబెత్‌విల్‌కు తిరిగి వచ్చే కటాంగా అధికారి నెవ్వరినీ సమితి అనుమతించదని ఆ ప్రకటన తెలియజేసింది.

నల్లగొండలో వీరసిపాయి నాటక ప్రదర్శన

నల్లగొండ, జనవరి 8

జాతీయ రక్షణ నన్నాహాలకు సంబంధించిన ఇతివృత్తంగల "వీరసిపాయి" అను నాటకాన్ని మిర్యాలగూడ జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రదర్శించారు. సమాచారశాఖామంత్రి శ్రీ పి.వి నరసింహారావు ఈనాటకాన్ని తిలకించారు. ఈ సందర్భంలో ప్రజలు రు 500, 65 గ్రామముల బంగారం జాతీయ రక్షణనిధికి విరాళమిచ్చారు.

గోదావరి జిల్లాలో 8 లక్షల సేకరణ

(ఆంధ్రభూమి విలేఖరి)

ఏలూరు, జనవరి 8

పశ్చిమ గోదావరిజిల్లా మొత్తంమీద సమాలైన 8,39,579 రూపాయలు 8,207 గ్రాములకు బంగారం 4వ తేదీ వరకు జిల్లా కలెక్టరుకు అందినవి.

పంచాయతీ రాజ్య వుద్యోగస్థులు, ఇతర జిల్లా అధికారులు తాలూకా స్థాయిలో వుద్యోగులుశాయశక్తులా పని చేస్తున్నారు. యింకా చేయ తలచుకున్నారని కలెక్టరుగారన్నారు.

చిటగాంగ్ ద్వారా వాణిజ్య రవాణా సౌకర్యాలు

కల్పించాలని పాకిస్తాన్‌కు నేపాల్ అభ్యర్థన

కరాచీ. జనవరి 8

విదేశాలతో తన వాణిజ్యాన్ని కొనసాగించుకోవడంలో భారతదేశంపై ఆధారపడడాన్ని తగ్గించుకోవడానికి చిటగాంగ్ సౌకర్యాన్ని ఉపయోగించుకోవడానికి అవకాశం కల్పించవలసిందిగా నేపాల్ ప్రభుత్వం పాకిస్తాన్‌ను కోరినట్టు ఇక్కడ పాకిస్తాన్ ప్రెస్ అసోసియేషన్ వార్తాసంస్థ ప్రకటించింది.

పూర్వం ఆప్టనిస్తాన్‌కు పాకిస్తాన్ కలుగజేసిన సౌకర్యాలవంటివే నేపాల్ కోరుతున్న ఈ సౌకర్యాలు కూడా.

పాకిస్తాన్ వాణిజ్య శాఖ మంత్రి వహీదుజ్జమాన్ ఈ విషయాన్నిగూర్చి నేపాల్ ప్రభుత్వంతో చర్చించడానికి రేపే నేపాల్‌కు వెళ్ళుతున్నారు.

పాక్ మంత్రి నేపాల్ పర్యటన సందర్భంలో ఉభయ దేశాల మధ్య వాణిజ్యరవాణా ఒప్పందం పై వంతాలు జరిగేఅవకాశముందని వార్తాసంస్థ ప్రకటన తెలుపుతున్నది.

పాకిస్తాన్, నేపాల్ మధ్య ప్రప్రథమ వాణిజ్య ఒప్పందం గత అక్టోబరులో జరిగింది.

పెద్దవూర సమితిలో 30 వేల వసూలు

నల్లగొండ, జనవరి 8 (ఎ.ఎస్.ఎస్)

జాతీయ రక్షణనిధికి పెద్దవూరు సమితి ఇంతవరకు రు 30 వేలు విరాళ మిచ్చిందని పెద్దవూరు ప్రజల రక్షణ సంఘం అధ్యక్షుడు శ్రీ కె. వారాయణ రెడ్డి తెలిపారు వేర్వేరు గ్రామాలు ఇచ్చిన విరాళాలు; వీరువల్లి రు 2,5000 గుంటపల్లి రు1,016 కర్నెకలు 205. పెల్లికల్లు 1650 పెద్దవూరు జిల్లాపరిషత్తు పాఠశాల రు 80.

అజ్జారం గ్రామానికి చెందిన వ్యవసాయదారుడు శ్రీ యం. లజ్జారెడ్డి రు 750విలువగల పాకెట్ సైజు ట్రాన్సిస్టరును విరాళ మిచ్చారు.

మరో 10 లక్షల సేకరణకు అల్లూరి బాపినీడు సంకల్పం

ఏలూరు, జనవరి 8

జిల్లాపరిషత్తు అధ్యక్షులు శ్రీఅల్లూరి బాపినీడు మావిలేఖరితో మాట్లాడుతూ ముఖ్యమంత్రి సంజీవరెడ్డి ఈ జిల్లాలో రెండవతూరి 23, 24 జనవరి తారీఖులలో పర్యటించెదనియు, ఈలోపుగా ఇదివరకు వసూలుచేసి దేశరక్షణ నిధికి యిచ్చినదిగాక అధమం పదిలక్షల రూపాయలైనా వసూలుచేసి యివ్వగలమని నుడివారు, వారి పర్యటన కార్యక్రమాల్లో అత్తిలి, తణుకు, నాడేపల్లిగూడెం నిడదవోలు కొవ్వూరు గ్రామాలు కూడ చేర్చబడ్డాయన్నారు.

ప్రధానోపాధ్యాయుడు శ్రీ ఖాసిమ్‌ఖాన్ మరణం

వరంగల్, జనవరి 8 (స్వ.వి.)

జేనిక్ ట్రైనింగ్ పాఠశాల హెడ్ మాస్టర్ శ్రీ యమ్. ఖాసిమ్‌ఖాన్ గురువారం నాడు మరణించారు. వరంగల్‌లోని గవర్నమెంట్ ట్రేనింగ్ కళాశాల విద్యార్థులు, అధ్యాపక బృందం ప్రిన్సిపాల్, పబ్లిక్ ఇన్స్ట్రక్షన్ డిప్యూటీ డైరక్టరు అంత్యక్రియల సందర్భంలో హాజరైనారు.

న్యూఢిల్లీ, జనవరి 8

లెబనాన్ ప్రధాన మంత్రి శ్రీ రషీద్ కరామే, భారత ప్రభుత్వ ఆహ్వానంమీద ఈ దేశాన్ని అధికారికంగా దర్శిస్తారు. వీరు మన దేశంలో జనవరి15 మండి24వ తేదీ వరకు వుంటారు.

సందర్శించండి!

అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శనం, హైదరాబాద్

1963 జనవరి 1 నుంచి ఫిబ్రవరి 10వ తేదీ వరకు

1963 జనవరి 15, 16 వ తేదీలలో

పశు ప్రదర్శనము

ప్రీస్పెక్టస్ కోసం ప్రదర్శన ఆవరణలో ఉన్న పశుగణాంక శాల స్టాలులో సంప్రదించండి

జాతీయ రక్షణనిధికి రు 25,000 విరాళం ఇవ్వడానికై మాతోసహకరించండి

(Ex-63-17)

వచ్చే ఆర్థిక సంవత్సరంలో పన్నుల వ్యవస్థను రూపొందించే విధానం

మూడు అంశాలను దృష్టిలో ఉంచుకోగలమని మంత్రి వివరణ

హైదరాబాదు. జనవరి 8 (పి. టి. ఐ)

వచ్చే ఆర్థిక సంవత్సరంలో పన్నుల వ్యవస్థను రూపొందించే టప్పుడు మూడు అంశాలను దృష్టిలో ఉంచుకొనటం జరుగు తుందని రాష్ట్ర ఆర్థిక మంత్రి శ్రీ కాసు బ్రహ్మానంద రెడ్డి నేడు అన్నారు. అమూడు అంశాలు ఇవి: అదనపు రెవెన్యూ వనరుల సేకరణ, అవసరమైన చోట సౌకర్యాల కల్పన, అమ్మకం పన్ను క్రమబద్ధీకరణ.

పత్రికా విలేకరులతో మాట్లాడుతున్న శ్రీ బ్రహ్మానందరెడ్డి అమ్మకం పన్ను వ్యవస్థను క్రమబద్ధంచేయడానికి సంబంధించి లోకబాధన్ కమిటీ ఫిబ్రవరినెల మొదటివారంలో సమర్పించనున్న నివేదిక కోసం ఎదురుచూస్తున్నమని అన్నారు.

శ్రీలోకబాధన్ కమిటీ రాయలసీమ నెల్లూరు, తెలంగాణా ప్రాంతాలలో తమ పర్యటన పూర్తి చేసినదని, కోస్తా జిల్లాలలో ఇంకా పర్యటన జరపవలసి ఉన్నదని ఆయన అన్నారు.

వచ్చే సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికా పథకాలపై రాష్ట్రం 50 కోట్లు ఖర్చుచేయనున్నదని అన్నారు ప్రణాళిక పూర్తయేసరికి 54 కోట్ల నుంచి 55 కోట్లవరకు కూడా ఖర్చు చేయవచ్చునని అన్నారు. దీనిలో కేంద్రసహాయం 28 కోట్ల రూపాయల వరకు ఉంటుంది.

రక్షణ అవసరాలకు లఘు పరిశ్రమలనుండి సామగ్రి కొనుగోలు

భారత ప్రభుత్వ నిశ్చయం

బొంబాయి, జనవరి 8. (పి.టి.ఐ)

రక్షణావసరాలకు కావలసిన స్టోరు సామానులను, ఇండస్ట్రీస్ డైరక్టరేటు, లఘుపరిశ్రమల సర్వీసు ఇన్‌స్టిట్యూట్, జాతీయలఘుపరిశ్రమలకార్పొరేషన్లలో రిజిస్టరుఅయిన చిన్నపరిశ్రమలయూనిట్ల నుండి కొనుగోలు చేయడానికి భారత ప్రభుత్వం నిశ్చయించింది.

ఇంత వరకూ పై రెండిన సంస్థలలో రిజిస్టరు కాని చిన్న కంపెనీలు, ఈ నెల 19వ తేదీలోగా తమ కంపెనీలను పై సంస్థలలో రిజిస్టరు చేయాలనీ, ఆయా కంపెనీలకు రాష్ట్రప్రభుత్వాలుసలహాలు యిచ్చాయి.

నెదర్లాండ్స్ నేషనల్ బ్యాంకు వడ్డీ రేటు 1½ శాతం తగ్గింపు

హేగ్, జనవరి 8 (ఎ.యఫ్.పి)

నెదర్లాండ్స్ నేషనల్ బ్యాంకు, వడ్డీ రేటును 1 1/2 శాతం తగ్గించింది.

ఇకనుండి నెదర్లాండ్స్ బ్యాంకు వడ్డీ రేటు 3 1/2 శాతం ఉంటుంది.

అలహాబాద్ నుంచి ప్రధాని ప్రయాణం

అలహాబాదు, జనవరి, 8

ప్రధాని నెహ్రూ తమ స్వస్థలాన్ని రెండు దినాలు దర్శించిన పిమ్మట నేటి ఉదయం 9-15 గంటలకు ఒక డకోటా విమానంలో ఢిల్లీకి బయలుదేరారు.

ప్రధాన మంత్రికి, శ్రీమతి ఇందిరా గాంధీకి విమానాశ్రయంలో చాలా మంది ప్రజలు విడ్కోలు ఇచ్చారు.

ఆకాశవాణి

గురువారం 10-1-1963

హైదరాబాద్-ఎ

405.4 మీ (740 కిలోసై)

ఉ: 6-30 సుప్రభాత్ 6-35 కార్యక్రమ వివరణ 6-40 ఆంగ్లమున వార్తలు 6-45 భక్తిరంజని 6-55 సూక్తి ముక్తావళి 7-00 తెలుగులో వార్తలు 7-15 సంగీత శిక్షణ 7-30 సంగీత పరిచయ కార్యక్రమము 7-45 చేతనాగీత్ 8-00 ఆంగ్లమున వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 విజయవాడవలె 9-05 ప్రసార సమాప్తి.

మ: 12-30 కార్మికుల కార్యక్రమం 1-00 స్త్రీలకు (ఉర్దూ) 1-30 లలిత్ సంగీత్ 1-45 విరామ సంగీతం 1-50 తెలుగులో వార్తలు 2-00 హైదరాబాద్ బి వలె 2-10 ఉర్దూలో వార్తలు 2-30 హైదరాబాద్ బి వలె 2-30 ప్రసార సమాప్తి.

సా: 6-00 పౌనిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-20 గ్రామస్థుల కార్యక్రమము 7-00 తెలుగులో వార్తలు 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 ప్రవచనం (హైదరాబాద్‌నుండి కిలే) 7-45 రాగం, తానం, పల్లవి (మదరాస్‌నుండి కిలే) 8-40లలిత సంగీతం 9-00 ఆంగ్లమున వార్తలు 9-30 ఫిల్మ్ సంగీతం 9-45 అఖిల భారత రూపక కార్యక్రమము 10-00 ప్రకటింపబడును. 10-15 నవరచన మహేంద్రబాబు జాతస్వప్న శాస్త్రి 10-35 వాతావరణ మూచన ప్రసార సమాప్తి.

హైదరాబాద్-బి

99.42 మీ (8855 కిలోసై)

ఉ: 1-30 హైదరాబాద్ ఎ వలె 7-45 ప్రసార సమాప్తి.

49.02 మీ (4990 కిలోసై)

9-00 హైదరాబాదు ఎ వలె 9-05 ప్రసార సమాప్తి.

42 02 మీ (7140 కిలోసై)

మ: 12-30 హైదరాబాద్ ఎ వలె 1-00 శాస్త్రీయ సంగీతం, 1-30 హైదరాబాద్ ఎ వలె 2-00 వాతావరణ సూచన, శాస్త్రీయ సంగీతము 2-13 ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా: 6-00 హైదరాబాద్ ఎ వలె 6-20 గ్రామస్థుల కార్యక్రమము 7-00 తెలుగులో వార్తలు 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 మన కర్తవ్యము 7-45 హైదరాబాదు ఎ వలె 9-30 జ్యోత్స్నాపాత్రే: ఖయాల్ 9-45 హైదరాబాదు ఎ వలె 10-35 వాతావరణ సూచన ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ: 6-30 సుప్రోదయం 6-35 ప్రసారతరంగిణి 6-45 భక్తిరంజని 7-00 తెలుగులో వార్తలు 7-15 నేటి విశేషం 7-20 సంగీత శిక్షణ 7-30 పాఠాల సావిత్రీదేవి 9-00 ఆంగ్లమున వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 మహమ్మద్ ఖాసింసాహెబ్: క్లారినెట్ 9-05 ప్రసార సమాప్తి.

మ: 12-30 కార్మికుల కార్యక్రమం 1-00 మహమ్మద్ ఖాసిం సాహెబ్: క్లారినెట్ 1-30 మడిమాల 1-50 తెలుగులో వార్తలు 2-00 వాతావరణ సూచన, శాస్త్రీయ సమాప్తి.

సా: 6-00 పౌనిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-20 గ్రామస్థుల కార్యక్రమము 7-00 తెలుగులో వార్తలు 7-15 గ్రామసులకార్యక్రమం 7-30 ప్రవచనం (హైదరాబాద్‌నుండి కిలే) 7-45 రాగం, తానం, పల్లవి (మదరాస్‌నుండి కిలే) 8-40లలిత సంగీతం 9-00 ఆంగ్లమున వార్తలు 9-30 ఫిల్మ్ సంగీతం 9-45 అఖిల భారత రూపక కార్యక్రమము 10-00 ప్రకటింపబడును. 10-15 నవరచన మహేంద్రబాబు జాతస్వప్న శాస్త్రి 10-35 వాతావరణ మూచన ప్రసార సమాప్తి.

చైనా దురాక్రమణపై రాష్ట్ర చర్మకారుల సమావేశం ఖండన

గుంటూరు, జనవరి 8 (స్వ.వి)

ఆంధ్రప్రదేశ్ చర్మకార సంఘము వారు కార్య నిర్వాహక వర్గం శ్రీ బండారు వందనం అధ్యక్షత క్రింద అత్యవసర సమావేశము జరిపి చైనా వారి కుటిలమైన దురాక్రమణను గాఢంగా విమర్శించారు.

దేశంలో అత్యవసర పరిస్థితులు ఏర్పడ్డవి గనుక సభ్యులందరూ సంపూర్ణంగా ప్రభుత్వమునకు సహాయ రక్షణనిధికి ఔదార్యంతో చందాలు నిచ్చుచు తమ పౌర బాధ్యతలను నిర్వర్తింపవలసినదిగా తీర్మానించారు. ఈ సభ నగారం పాలెములోని పెద్ద మార్కెటు డిపోదగ్గర సమావేశపరచబడింది. సభ్యులందరూ హాజరయినారు.

స్వార్థత్యాగము, నిష్కళంకత గలిగిన సభ్యులతో రాష్ట్ర చర్మకార సలహాసంఘమును ఏర్పాటు చేసినందుకు ముఖ్యమంత్రికి, ఆర్థికమంత్రికి. పరిశ్రమలమంత్రికి, మతాచార్య శాఖా మంత్రిణి కృతజ్ఞతా పూర్వక అభినందనలను తెలియ పరచారు.

పరిశ్రమల మంత్రియైన శ్రీ యం.వి. లక్ష్మీనరసయ్యను ప్రెసిడెంటుగాను, శ్రీ రామారావు గారు వైస్ ప్రెసిడెంటుగాను చేసి చర్మకారుల బోర్డు ఏర్పరచినందుకు ప్రభుత్వమును అభినందించారు. చర్మ పరిశ్రమపై ఆధారపడి జీవించుతున్న కార్మికులసంక్షేమానికై ఒక కోటి రూపాయలు ప్రత్యేకించినందుకు గూడ ప్రభుత్వాన్ని అభినందించారు.

ఇదివరలో విజయవాడ, వరంగల్లులో అడ్‌హాక్ లెదరు బోర్డు క్రింద పని చేస్తున్న ఆపెక్సు లెదరు సొసైటీలు రద్దు అగుటకై చర్య తీసికొనినందులకు గూడ ప్రభుత్వము పట్ల తమ సంతృప్తిని వెల్లడించారు.

రాష్ట్ర సమాచారం

రాష్ట్ర పరిశ్రమల శాఖ

పరిశ్రమల సర్వీసు ఇన్‌స్టిట్యూట్

పరిశ్రమల సర్వీసు ఇన్‌స్టిట్యూట్ ఆధ్వర్యంలో ఈ క్రింది కోర్సులు నిర్వహింపబడుతాయి.

1. ఆటోమొబైల్ మెకానిక్ కోర్సు
2. ఎలక్ట్రికల్ మెకానిక్ కోర్సు
3. ఎలక్ట్రికల్ వైండింగ్ కోర్సు
4. ఎలక్ట్రికల్ ఫిట్టింగ్ కోర్సు
5. ఎలక్ట్రికల్ ఇన్‌స్ట్రుమెంట్ మెకానిక్ కోర్సు
6. ఎలక్ట్రికల్ ఇన్‌స్టాలేషన్ కోర్సు
7. ఎలక్ట్రికల్ ఫిట్టింగ్ కోర్సు
8. ఎలక్ట్రికల్ ఇన్‌స్ట్రుమెంట్ మెకానిక్ కోర్సు
9. ఎలక్ట్రికల్ ఇన్‌స్టాలేషన్ కోర్సు
10. ఎలక్ట్రికల్ ఫిట్టింగ్ కోర్సు
11. ఎలక్ట్రికల్ ఇన్‌స్ట్రుమెంట్ మెకానిక్ కోర్సు
12. ఎలక్ట్రికల్ ఇన్‌స్టాలేషన్ కోర్సు
13. ఎలక్ట్రికల్ ఫిట్టింగ్ కోర్సు
14. ఎలక్ట్రికల్ ఇన్‌స్ట్రుమె